VISALAANDHRA, VIJAYAWADA-4 Phone 396

Regd No. H. 2

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34.00
ఆరు మాసాలు	15:50	17:00
మూడు మాసాలు	7.75	8:50
ఒక మాసం	2:65	2:90

విశాలాంధ్ర

702012

విద్యావనంలో
మెట్రిక్ తరగతులు
విద్యావనము పామర్రు (P. O.) కృష్ణాజిల్లా
ఈ సంవత్సరం పరీక్షా ఫలితాలు 80%
మెట్రిక్ సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్, ఎలిమెంటరీ (మాంటిసోరి, కిండర్‌గార్డెన్ పద్ధతులలో) క్లాసులకు విద్యార్థివృద్ధికి అనుకూలమైనవాతావరణంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడును. తక్కువ ఖర్చుతో ఎక్కువ సదుపాయములు కలుగజేయు హాస్టలు ఏర్పాట్లు కలవు. ఇట్లు,
వెంటనే ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి. ప్రిన్సిపాల్.

సంపుటి 15 సంచిక 57] విజయవాడ • 30-5-1965 ఆదివారం [8 పేజీలు 13 పై.

కౌలుదారీబిల్లు బుట్టదాఖలుచేయడానికి రాష్ట్రప్రభుత్వనిర్ణయం?

భూస్వామ్య వర్గాల ప్రతినిధులు తిమ్మారెడ్డి తదితరుల, ఒత్తిడికి ప్రభుత్వం లొంగుబాటు

భూస్వాముల దయాధర్మాలకుకౌలుదారులను వదిలివేస్తున్న దుస్థితి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, మే 29

భూస్వామ్యవర్గాల ఒత్తిడికి లొంగిపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలుదారీ బిల్లును బుట్టదాఖలు చేయడానికి నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అమలులో వున్న కౌలుదారీ శాసనాలను సమన్వయపరుస్తూ ఒక బిల్లును 1962 కు పూర్వం శాసనసభలో ప్రతిపాదించి, సెలక్టు కమిటీని నియమించడం జరిగింది. ఆ బిల్లును శాసనసభ ఆమోదించక మునుపే పాత శాసనసభ రద్దుకావడంతో అదే బిల్లును తిరిగి కొత్త శాసనసభలో ప్రతిపాదించవలసి వచ్చింది.

శ్రీ పి. తిమ్మారెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నికైన తరువాత కౌలుదారీ బిల్లును బుట్టదాఖలు చేయాలని కాంగ్రెసు శాసనసభా పార్టీపై ఒత్తిడి తేవడం మొదలు పెట్టారు.

ఈ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బుట్టదాఖలు చేయదల్చినట్టే, కౌలుదారులకు ఎలాంటి రక్షణలు కల్పించరాదనే భూస్వామ్య వర్గం ఒత్తిడికి రాష్ట్రప్రభుత్వం లొంగిపోయినట్టు మరోకసారి రుజువు అయింది.

విలువలేని రాళ్ళు తిరుపతి దేవునికి దానంచేసినసాధువు

తిరుపతి, మే 28

తిరుపతి వెంకటేశ్వరస్వామికి దక్షిణాదికి చెందిన ఒక సాధువు కానుకలుగా ఇచ్చిన రత్నాలు ఖరీదుఅయినవి కావని మద్రాసు రత్నాల వ్యాపారంలో నిపుణులు పాండురంగం సెట్టి, పన్నూశెట్టి, కన్యాలాల్ సేఠ్ మొదలగు వారు తెలియచేశారు.

ఈ రెండు రత్నాలకు వాణిజ్య విలువలు లేవనీ వారు తెలియచేశారు.

రాష్ట్రంలో ఎరువుల కొరత

హైదరాబాద్, మే 29

రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా వున్నదని, రైతులు ఎరువులు దొరక్క నానా ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

[illegible] ఎరువులు కేటాయించబడగా 30 వేల టన్నుల ఎరువులు మాత్రమే ఇంతవరకు రాష్ట్రానికి చేరాయని మంత్రి వివరించారు.

ఈ దుస్థితిని అటు కేంద్రప్రభుత్వదృష్టికి, కాంగ్రెస్ అధిష్ఠానవర్గ దృష్టికి తీసుకొనిపోవలసినదిగా ముఖ్యమంత్రిని కోరానని శ్రీ బలరామరెడ్డి చెప్పారు. ఢిల్లీలో జరుగనున్న కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు.

త్వరలో షోంబే పారిస్ పర్యటన

ప్యారిస్, మే 29

కాంగో ప్రధాని మోయిస్ షోంబే కొద్దిరోజులలో పారిస్‌కు రావచ్చునని కాంగో రాయబారవర్గాలవారు నిన్న తెలియచేశారు. ఆయన జరిపే పారిస్ పర్యటనలో ప్రధాని పాంపిడోను విదేశాంగమంత్రి మూర్విల్లీని ఫ్రెంచి అధ్యక్షుడుగా డీగోల్‌ను కలుసుకుని సంభాషిస్తున్నారని తెలుస్తున్నది.

ధోరీ గని ప్రమాదంపై న్యాయ విచారణకు శ్రీ బెనర్జీ డిమాండు

భద్రతా నిబంధనలపట్ల గని యజమానుల నిర్లక్ష్యానికి పార్లమెంటు సభ్యుని నిరసన

న్యూఢిల్లీ, మే 29

ధోరీ గనులతో నిన్న ఘోరప్రమాద ఘటనకు దారితీసిన కారణాలేమిటో కనుగొనేందుకు సుప్రీం కోర్టు లేక హైకోర్టు జడ్జీలతో న్యాయ విచారణ జరిపించాలని శ్రీ యస్. యం. బెనర్జీ నేడు డిమాండు చేశారు.

మామూలు విచారణ అవసరమైన ఫలితాలను రాబట్టజాలదని ఆయన పేర్కొన్నారు.

భద్రతా నిబంధనలపట్ల ఏమాత్రం గౌరవాన్ని గని యజమానులు పాటించకపోవటం ఆశ్చర్యం కల్గిస్తున్నదని శ్రీ యస్. యం. బెనర్జీ అన్నారు.

ఈ ప్రమాదంలో దాదాపు 280 మంది కార్మికులు మరణించి వుంటారని అధికార ప్రకటన తెల్పుతున్నది.

గని ప్రేలుడు ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని చూస్తే ఆ ప్రదేశంలో భూకంపం వచ్చిందేమో అనే అనుమానం ఎవరికైనా కలుగుతుందంటూ ఒక పత్రికా విలేకరి తెల్పారు.

పెద్దమోతతో ప్రేలుడుతోపాటు ఆ ప్రదేశమంతా వెల్తురుతో నిండిపోయిందని అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ డి.యస్. సాహీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

పెద్ద ప్రేలుడుతోపాటు వరుసగా మూడు ప్రేలుళ్ళు వినవచ్చాయని, గనిలోని ఒక పెద్ద భాగం పైకెగిరిపోయిందని, పరిసర ప్రాంతమంతా భీభత్సకరంగా తయారయిందని ఆయన అన్నారు.

గనిలో హఠాత్తుగా వాయువు ప్రవేశించటవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానించబడుతున్నదని ఒక అధికారి చెప్పారు. అయితే ఈ విషయమై పూర్తి విచారణకు ఏర్పాట్లు చేయబడ్డాయని. గనిలో వాయువు ఎలా ఏర్పడిందో తెలుసుకోవటం జరుగుతుందని ఆ అధికారి తెల్పారు.

ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి రు. 200 లు చొప్పున ఇస్తామని బొగ్గుగనుల కార్మిక సంక్షేమ సంస్థ ప్రకటించింది. ఆ రీతే మొత్తాలను మరణించినవారి కుటుంబాలకు ఇవ్వటానికి ఆ గని మేనేజిమెంటు కూడా అంగీకరించింది.

ఈ గని రాంపూర్ లిమిటెడ్ కంపెనీయాజమాన్యాన ఉన్నది.

ఆ ప్రాంతంలోని కార్మికులు భయోత్పాతంతో తమ కుటుంబాలతో ఆ ప్రదేశాన్నుండి ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు.

కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయా, కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ దత్ రేపు సాయంత్రం ఈ ప్రాంతానికి చేరవచ్చునని తెలుస్తున్నది.

ధోరీగనిలో నేటి ఉదయం జరిగిన ఈ ప్రేలుడు ప్రమాదం వలన పెక్కు హృదయ విదారక ఘటనలు జరిగాయి. గనికి మూడు మైళ్ళ దూరంలో ఇంటిముందు పడుకొని నిద్రిస్తున్న ఒక కార్మికునిపై ప్రేలుడువల్ల ఒక రాయి ఎగిరిపోయి పడిన కారణంగా అతడు అక్కడికక్కడే మరణించినట్లు ఒక వార్త అందింది.

ప్రేలుడువల్ల ఏర్పడిన బొగ్గు ధూళిని దూరమునుండిచూసిన ఒక వ్యక్తి, ఆ భీభత్సకర దృశ్యాన్నివర్ణిస్తూ పోటోలలోనూ, సినిమాలోనూ చూసిన అణుబాంబు ప్రేలుడువల్ల ఏర్పడినటువంటి దృశ్యాలు జ్ఞప్తికి వచ్చాయని అన్నారు.

భారతదేశంలో ఇంతవరకెన్నడూ ఇలాంటి గని ప్రమాదం జరగలేదని అది

(మిగత 7 వ పేజీలో)

విదేశీ సైనిక స్థావరాలను వెంటనే ఉపసంహరించాలి

నిరాయుధీకరణ కమిషన్‌లో రష్యా తీర్మానం

న్యూయార్క్, మే 28

విదేశాలలోని సైనిక స్థావరాలను, సైన్యాలను వెంటనే ఉపసంహరించాలని ఐ. రా. స నిరాయుధీకరణ కమిషన్ ముందు సోవియట్ యూనియన్ గతరాత్రి రెండు తీర్మానాలనువుంచింది.

అణు, హైడ్రొజన్ ఆయుధాల నిషేధ విషయమై చర్చించడానికి వచ్చే సంవత్సర ప్రారంభంలో మహాసభను ఏర్పరచాలని మరో తీర్మానంలో రష్యాకోరింది. అణ్వాయుధాలను ఉపయోగించబోమని హామీయిస్తూ ప్రకటించవలసిందిగా అణ్వాయుధ రాజ్యాలను కోరాలని ఆ తీర్మానంలో రష్యా సూచించింది.

చిట్టగాంగ్ వద్ద సమ్మెచేస్తున్న రైల్వేకార్మికులపై కాల్పులు

ఒకని దుర్మరణం; పలువురికి గాయాలు

ఢాకా, మే 28

చిట్టగాంగ్ స్టేషన్ దగ్గర సమ్మెచేస్తున్న రైల్వే కార్మికులపై పోలీసులుకాల్పులు జరిపిన ఫలితంగా ఒకరు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 6 గురికి తీవ్రమయిన గాయాలు తగిలాయి.

రైల్వే ఆస్తులకు నష్టంకల్గించడానికి ప్రయత్నించిన 500 మంది గల కార్మికుల గుంపుమీద పోలీసులు కాల్పులు జరిపారని. ఫలితంగా ఒకరు మరణించటం, పలువురు గాయపడటం జరిగిందని ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

ఈ కాల్పులతో ఇక్కడ పరిస్థితి మరింత ఉద్రిక్తరూపం ధరించింది. ఈ రోజు చిట్టగాంగ్ స్టేషన్‌నుంచి అతికష్టమీద ఒక్కరైలును అధికార్లు కదల్చగలిగారు.

కొన్నింటినైనా సూపర్‌వైజరీ సిబ్బందితో నడపాలని ప్రయత్నించారు. అవి ఢాకా చేరేసరికి అనేక గంటలు ఆలస్యమయ్యింది.

సమ్మె విఫలమయ్యిందని, రైళ్లు మామూలుగా తిరుగుతున్నాయని తూర్పు పాకిస్తాన్ రైల్వే బోర్డు నేడొక ప్రకటన చేసింది.

పాక్‌కు ఇనుము, ఉక్కు ఎగుమతి బహిష్కరణ

బొంబాయి, మే 28

ఇనుము, ఉక్కు వంటి పదార్థాల పాకిస్తాన్‌కు ఎగుమతి కాకుండా భారత ప్రభుత్వం వెంటనే తగుచర్యలు గైకొనాలని డిమాండ్‌చేస్తూ రవాణా కార్మిక సంఘాల ప్రతినిధులు తీర్మానించారు.

అఖిల భారత పోర్టు అండ్ డాక్ వర్కర్సు ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కులకర్ణి అధ్యక్షతన నిన్న ఇక్కడ రవాణా కార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు.

పాకిస్తాన్‌కు ఇనుము, ఉక్కుల ఎగుమతిని భారత ప్రభుత్వం నిషేధించని పక్షంలో ఈ సరుకుల ఎగుమతుల పనిని రవాణాకార్మికులు బహిష్కరిస్తారని కార్మికసంఘాల ప్రతినిధులు చెప్పారు.

చేపలు, ఆవనూనె, బియ్యం తదితర వినిమయ సరుకులను పాకిస్తాన్ భారత దేశానికి ఎగుమతి చేయకుండా నిలిపివేయటాని ప్రస్తావిస్తూ అలాంటి వినిమయ సరుకులను భారత దేశంకూడా ఎగుమతి చేయకుండా పాకిస్తాన్‌లోని శ్రామిక ప్రజల జీవనాన్ని దుర్భరం చేయటం వాంఛితం కాదని కార్మిక సంఘాల ప్రతినిధులు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

సూడాన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి సైనికాధికార్ల కుట్ర

సకాలంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు వార్త

ఖార్టూమ్, మే 28

సూడాన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కొంతమంది రాజకీయవాదుల ప్రోత్సాహంతో మాజీ సైనికాధికారులు కొందరు చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. ప్రభుత్వం సకాలంలో తగుచర్యలు తీసుకోవటంతో వారిఎత్తు పారలేదు.

రేడియో కేంద్రాన్ని, మిగతా కీలక స్థావరాలను ముందు వశంచేసుకొని ప్రభుత్వాన్ని స్తంభింపచేయాలని ప్రయత్నించారు.

తిరుగుబాటువల్ల ఎటువంటి విష పరిణామాలు వచ్చినా సిద్ధంగా వుండాలనే వీరు నిర్ణయించుకున్నారట.

ఈ కుట్రసంగతి ముందుగానే పసిగట్టిన ప్రభుత్వం తగు కట్టుదిట్టాలు చేసింది.

ఎవరినయినా ఇంతవరకు అరెస్టు చేసిందీ లేనిదీ తెలియటంలేదు.

"దేశ ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యలను సహించటం జరగదు" అని మాత్రం ప్రభుత్వం నేడు హెచ్చరించింది.

మితవాద పక్షానికి చెందిన 'అల్ నిల్' పత్రిక ఈ వార్తను మొదట ప్రచురించింది.

బీహార్ కాంగ్రెస్ ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 28

బీహార్ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ యం. పి. సిన్హా, యస్. మిశ్రా ఈ రోజు కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌ను కలుసుకొని బీహార్ కాంగ్రెస్ సంస్థ ఎన్నికల విషయాలను చర్చించారు. బీహార్ ఎన్నికలకు సంబంధించి ఉభయ కాంగ్రెస్ వర్గాలకు ఆమోదయోగ్యమైన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుని నియమించాలని వీరుభయులు ఆయనను కోరారు.

జూన్ 1 న జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించడానికి కామరాజ్ ఈ రోజు మద్రాసునుండి ఇక్కడకు వచ్చారు. భాషా సమస్యపై కామరాజ్ రేపు ప్రధానమంత్రితో సంభాషించవచ్చు.

చైనా విధానాలకు ఆఫ్రికారాజ్యాలనిరసన

ఆల్జీర్స్‌లో జరిగే మహాసభలో పాల్గొనబోమని పది దేశాల హెచ్చరిక

కైరో, మే 28

ఆఫ్రికాలో చైనా అనుసరించుతున్న విధానానికి నిరసనగా ఆల్జీర్స్‌లో జరిగే ఆసియా - ఆఫ్రికా రాజ్యాల మహాసభను బహిష్కరిస్తామని, ఆఫ్రికాలోని 10 దేశాలకు పైగా హెచ్చరించాయి.

ఈ దేశాలు కూడా మహాసభలో పాల్గొనేటట్లు చూశటానికి తగు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ 10 దేశాల తరఫున ముగ్గురు సభ్యులున్న ప్రతినిధివర్గం ఒకటి ఈజిప్టు అధ్యక్షుడు నాజర్‌ను కలుసుకొని తమ దేశాల వైఖరిని వివరించింది.

మహాసభను బహిష్కరించవలదని, వివాదాస్పద అంశాలను, కేవలం రెండు దేశాల మధ్యగల సమస్యలను మహాసభలో చర్చకు రాకుండా ప్రయత్నించుదామని నాజర్ వారికి సలహాయిచ్చారు.

చిన్న ఆఫ్రికా రాజ్యాలంటే చైనాకు ఏ మాత్రం గౌరవంలేదని, తమ అంతర్గత వ్యవహారాలలో ప్రత్యక్షంగా చైనా జోక్యం చేసుకుంటున్నదని వారన్నారు.

తమ అంతర్గత వ్యవహారాలలో చైనా జోక్యాన్ని నివారించడానికి తీసుకోదగిన చర్యలను గురించి పశ్చిమ ఆఫ్రికా దేశాలు పరస్పరం ఇటీవలనే సంప్రదింపులు జరిపాయి. కొన్నికారణాలవల్ల ఆ దేశాలే ఇప్పుడు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

మహాసభకు సన్నాహాలు

ఆల్జీరియా మహాసభ సన్నాహాలను చురుగ్గా పూర్తిచేస్తోంది.

సోవియట్ ప్రాతినిధ్యంగురించి అనేక దేశాలు తర్జన భర్జనలు పడుతున్నాయి.

ఈ మహాసభలో సోవియట్‌కు ప్రాతినిధ్యం ఇస్తే, ఐరాసలో ఆసియా-ఆఫ్రికా దేశాల బ్లాక్‌లో [illegible] వినవస్తోంది.

మహాసభ దగ్గరపడుతున్నకొద్దీ ఆఫ్రికాలో చైనా దౌత్య ప్రచారం చురుగ్గా సాగుతోంది. చైనా ఉపప్రధాని చెంగ్ పెంగ్ పే ఉత్తరఆఫ్రికా దేశాలలో పర్యటిస్తున్నారు.

చైనా ప్రధానికూడా జూన్ ప్రారంభంలో ఆఫ్రికా పర్యటన జరుపుతారు.

సెనిగాల్ అధ్యక్షుని ప్రకటన

ఫ్రెంచిభాష మాట్లాడే ఆఫ్రికా దేశాలలో ఎక్కువభాగం ఆల్జీర్స్‌లో జరిగే ఆసియా-ఆఫ్రికా సమ్మేళన మహాసభలో పాల్గొనవని సెనిగాల్ అధ్యక్షుడు లియోపార్డ్ సెంఘార్ అన్నారు.

ఆయన నేడొక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ వాటిలో కొద్దిదేశాలు మాత్రం పాల్గొనవచ్చునని అన్నారు.

లాటిన్ అమెరికాలో జాన్సన్ కు చుక్కెదురు

అమెరికన్ రాజ్యాల విదేశాంగ మంత్రుల సభలో పాల్గొనడానికి అత్యధిక దేశాల నిరాకరణ

మాంటెవీడో, మే 28

డొమినికన్ సమస్యపై వాషింగ్టన్‌లో ఏర్పాటు చేసిన అమెరికన్ విదేశాంగ మంత్రుల సభలో పాల్గొనడానికి అమెరికన్ రాజ్యాలలోని అత్యధిక దేశాలు నిరాకరించినట్టు తెలుస్తున్నది.

డొమినికన్ పరిస్థితిని పరిశీలించడానికి వాషింగటన్‌లో జరుగుతున్న విదేశాంగ మంత్రుల సమావేశానికి ఉరుగ్వే విదేశాంగ మంత్రి సైడర్ జడ్జియో హాజరుకావడంలేదని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించారు.

ఆ సమావేశంలో పాల్గొనడానికి లాటిన్ అమెరికన్ దేశాలలో అత్యధిక రాజ్యాలు సమ్మతిస్తేనే, ఉరుగ్వే పాల్గొంటుందని, ఇంతవరకు దక్షిణ అమెరికన్ దేశాలలో అత్యధిక రాజ్యాలు అందుకు సమ్మతించలేదని ఆ ప్రకటనలో వివరించారు.

ముందుకొనివచ్చే డొమినికన్‌రిపబ్లిక్ వంటి ఘటనవంటివాటిని త్వరితంగా ఎదుర్కోవడానికి వీలైన "కొత్త అంతర్జాతీయ యంత్రాంగాన్ని" రూపొందించాలని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు సూచించారు.

అయితే ఆయన తన సూచనను వివరించలేదు.

డొమినికన్ సంక్షోభానికి మూలం దారిద్ర్యమేనని, వివిధ దేశాల మధ్యగల విపరీతమైన ఆర్థికవ్యత్యాసాలను తొలగించడానికి అమెరికా ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు.

మానసిక వేదనకు గురి అయిన మహిళా డిటెన్యూ

అహమ్మదాబాద్, మే 29

డిటెన్యూ అయిన శ్రీమతి నళినీదినకర్ మెహతాను ఒంటరిగా వుంచినందువల్ల మానసిక వేదనకు గురిఅయ్యిందని దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని అహమ్మదాబాద్ జిల్లా పోటీ కమ్యూనిస్టుశాఖ గుజరాత్‌రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించింది. హోంమంత్రి నందాకు, గుజరాత్ హోం మంత్రికి మెమొరాండాన్ని సమర్పించారు.

అమెరికన్ విమానాల పరారీ

ఉత్తరవియత్నామ్‌లో విమాన విధ్వంసక శతఘ్నుల ధాటికి తట్టుకోలేకపోతున్నట్టు అమెరికన్ల ఒప్పుదల

సైగాన్, మే 28

ఉత్తర వియత్నామ్‌పై బాంబులు వేయడానికి వెళ్ళిన అమెరికన్ విమానాలు మొట్టమొదటి సారిగా విమాన విధ్వంసక శతఘ్నుల ప్రతిఘటనకు తట్టుకోలేక, తోకముడిచి, తిరోగమించవలసి వచ్చిందని నేడిక్కడ అమెరికన్ సైనికాధికారులు ప్రకటించారు.

గత 24 గంటలలోను ఉత్తర వియత్నామ్‌లోని విమాన విధ్వంసక శతఘ్నులు శత్రు విమానాలను చేరనీయని విధంగా కాల్పులు సాగిస్తున్నవి.

ఉత్తర వియత్నాం విమాన విధ్వంసక శతఘ్నుల ధాటికి తమ విమానాలు తట్టుకోలేక, తిరోగమించినవని అంగీకరిస్తూ అమెరికన్ సైనికాధికారులు ప్రకటన చేయడం ఇదే మొదటిసారి.

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను విస్తరింప చేయాలంటే, ముందు అక్కడి రాడార్ యంత్రాలను, విమాన విధ్వంసక శతఘ్నులను సమూలనాశనం చేయవలసివుంటుందని, అంతవరకు విమాన దాడులను విస్తరింప చేయడం సాధ్యంకాదని అమెరికన్ సైనికాధికారులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

17 వ అక్షాంశ రేఖకు, హానోయికి మధ్య రాడార్ యంత్రాలు విమాన విధ్వంసక శతఘ్నులు కేంద్రీకరించబడివున్నాయని వాటిపై దాడులు చేయడానికి తాము చూస్తూన్నామని వారు అన్నారు.

హానోయికి దక్షిణంగా 200 కిలోమీటర్ల దూరంలోవున్న వంతెనపై బాంబులు వేయడానికివెళ్లిన అమెరికన్‌యుద్ధ విమానాలుతోకముడిచి తిరోగమించాయి. ఒక ప్రాంతంలో నిన్న ఒక అమెరికన్ విమానం కూల్చివేయబడింది.

సైగాన్‌లో రాజకీయ అవ్యవస్థ

ఇది ఇలా వుండగా సైగాన్‌లో రాజకీయ అవ్యవస్థ తొలగిపోయే సూచన లేవీ కానరావటంలేదు.

దక్షిణ వియత్నామ్ అధ్యక్షుడు సూ, ప్రధాని క్వాట్‌కు మధ్య ఉత్పన్నమయిన తీవ్రమైన అభిప్రాయ భేదాల దృష్ట్యా, అమెరికా రాయబారి జనరల్ మాక్స్వెల్ టేలర్ తన వాషింగ్టన్ ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నారు.

అమెరికా నష్టాలు

1961 నుంచి ఇప్పటి వరకు, నాలుగేళ్ళ కాలంలో వియత్నాం యుద్ధంలో అమెరికాగాని, దక్షిణ వియత్నామ్ గాని మొత్తం 2100 విమానాలను, 55 వేల సైనికులను, 1000 నావలను, 2800 సైనిక వాహనాలను కోల్పో

(మిగత 7 వ పేజీలో)

దినేష్‌సింగ్ హానోయ్ పర్యటన

మే, 29

జపాన్, ఫిలిప్పయిన్స్, కాంబోడియా, థాయిలాండ్, లావోస్, మొదలయిన ఆగ్నేయాసియా దేశాలలో పర్యటించేందుకు బయలుదేరిన విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి శ్రీ దినేష్ సింగ్ హానోయ్ సైగాన్‌లను కూడా దర్శించవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తోంది.

ప్రస్తుతం టోకియోలో వున్న దినేష్‌సింగ్ తనతో ప్రధాని శాస్త్రి వద్దనుండి జపాన్ ప్రధాని సాటోకు సందేశాన్ని తీసుకు వచ్చారు.

జపాన్‌లో పర్యటించవలసిందిగా ఆహ్వానించినందుకు శ్రీ శాస్త్రి తన సందేశంలో కృతజ్ఞత తెలిపారు. వీలున్నప్పుడు ఢిల్లీ రావలసిందిగా శాస్త్రి సాటోను ఆహ్వానించారు.

ఆసియా వ్యవహారాలలో ఇటీవల కొంత కాలంగా జపాన్ శ్రద్ధ వహించుతున్నందుకు శాస్త్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అల్జీర్స్‌లో జరుగనున్న ఆసియా - ఆఫ్రికా మహాసభలో జపాన్ ప్రముఖపాత్ర వహించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

అల్జీర్స్ మహాసభలో రాజకీయ వ్యవహారాలతోపాటు, ఆర్థిక సమస్యలకు కూడా సమాన ప్రాముఖ్యతను ఇవ్వాలని సూచించారు.

కేన్స్ చిత్రోత్సవంలో బహుమతులు

కేన్స్, మే 28

కేన్స్ చలన చిత్రోత్సవంలో రిచర్డ్‌లాస్టర్ దర్శకత్వం వహించిన "ది నాక్" అనే చిత్రానికి బహుమతి లభించింది. జ్యూరీ ప్రత్యేక బహుమతి జపాన్ చిత్రం "కవయాదాన్" అనే చిత్రానికి లభించింది. ఈ చిత్రానికి మసాకి కొబాయాషి దర్శకత్వం వహించారు.

బ్రిటన్‌కు చెందిన ఇద్దరికి ఉత్తమ నటుడు, ఉత్తమనటి బహుమతులు లభించాయి.

అవినీతి ఆరోపణలపై పలువురు ఆహారశాఖ ఉద్యోగుల సస్పెన్షన్

వీరిలో ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లు కూడా గలరని శ్రీ బలరామిరెడ్డి వెల్లడి

['విశాలాంధ్ర' విలేకరి]

హైదరాబాద్, మే 29

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరిజిల్లాలలో, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లతో సహా, ఆహారం, సివిల్ సప్లయిశాఖకు చెందిన పలువురి ఉద్యోగుల మీద వచ్చిన ఆరోపణల దృష్ట్యా వారందరినీ సస్పెండు చేశామని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడిక్కడ పత్రికల వారికి తెలిపారు.

నిర్ణయించిన నాణ్యతకంటె, ఎంతో నాసిరకంగా వరుగుతున్నదని గోదాముల్లో బియ్యాన్ని పరిశీలించిన ఇన్స్పెక్టర్లు చేసిన ఫిర్యాదు ఆధారంగా వీరిని సస్పెండుచేయటం జరిగిందన్నారు. ఈ అధికార్లపై విచారణ జరుగుతున్నదని తెలిపారు.

బియ్యం నాణ్యత విషయంలో గల నిబంధనలను సవరించడానికి ఆంధ్ర ప్రభుత్వ విజ్ఞప్తి దృష్ట్యా కేంద్రం అంగీకరించిన దన్నారు.

బియ్యంలో రెండుశాతంవరకు రాళ్ళుపైగా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం వీలున్నదని, ఈ అవకాశం ఇక లేకుండా చేయడానికి ఆంధ్ర ప్రభుత్వ సూచనల ప్రకారం ఇందుకు సంబంధించిన నిబంధనలను సవరించడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు.

రొడీషియాలో అత్యవసర పరిస్థితి

శాలిస్‌బరీ, మే 28

రొడీషియాకు చెందిన రెండు రిమోటీ ప్రాంతంలో యీ రోజు అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీనివల్ల ఆఫ్రికా జాతీయ నాయకుడు జోషువాయెంకోమోను యితర ప్రపంచంతో సంబంధాలు లేకుండా పోయాయి. శాంతి భద్రతలకు భంగంకలిగించేవారికి వ్యతిరేకంగాయీఅత్యవసరపరిస్థితి ఏర్పాటుచెయ్యడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన ప్రకారం యీ అత్యవసర పరిస్థితి మూడు నెలలపాటు కొనసాగుతుందని తెలియజేయబడింది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 29

నేడు విజయవాడలో 114 ఫారన్‌హీటు డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత ఉన్నది.

మన రాజకీయాలు

తటస్థ వైదేశిక విధానాన్ని దృఢతరం చేసేందుకై ప్రజాతంత్రశక్తులఐక్యకృషి

ఊరందరిదీ ఒక దారైతే. ఉలిపి కట్టెదొకదారి అని ఒక సామెత ఉంది.

ప్రధాని శాస్త్రి సోవియట్ పర్యటన విషయమైందని స్వతంత్రపార్టీ నాయకుడు దయాభాయిపటేల్ చేసిన వ్యాఖ్య అలాగే ఉంది.

ఈ పర్యటన నిర్దిష్టమైన కొన్ని ఫలితాలను కలిగించింది.

ఇంతవరకూ చేసిన సాయానికి రెండింతల సాయాన్ని నాలుగో ప్రణాళికా కాలంలో చేయటానికి సోవియట్ నాయకులు అంగీకరించారు. 1970 నాటికి భారత సోవియట్ వ్యాపారం రెండింతలు చేయాలని కూడా ఒప్పందం కుదిరింది

సోవియట్ సహాయంతో మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణం పని కొనసాగుతున్నది. సైనిక టాంకుల తయారీ ఫ్యాక్టరీ కూడా ఏర్పడుతున్నది.

సబ్‌మెరీన్లను ఇవ్వడానికి సోవియట్ ఇదివరకే సంసిద్ధత వెలిబుచ్చింది.

దయాభాయిపటేల్ వంటి సోవియట్ వ్యతిరేకులు కాంగ్రెసు నాయకత్వంలో కూడా బలంగా వుండి అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ ఉండబట్టి గాని, లేకపోతే ఈపాటికి సోవియట్ సబ్‌మెరీన్లు మనకు లభించే ఉండేవి.

శాస్త్రి సోవియట్ పర్యటన ఫలితంగా ఈ అంశం తిరిగి కదిలింది.

తాము సబ్‌మెరీన్లు ఇవ్వక, సోవియట్ నుండి తెచ్చుకోనివ్వక ఆటంకాలు కల్పిస్తున్న బ్రిటిషు ప్రభుత్వంతో ఈ వ్యవహారం తేల్చుకోవాలని భారత ప్రభుత్వం యోచిస్తున్నట్లు వార్తలు తెలియజేస్తున్నాయి.

ఒకవైపున అమెరికా ఆయుధాలతో పాకిస్తాన్ మనపై దాడిచేస్తున్నా, అమెరికా నోరు మెదపటంలేదు.

మరొకప్రక్క, మనరక్షణశక్తి పెంపుకు కవసరమైన సబ్‌మెరీన్లను సైతం ఇవ్వటానికి సోవియట్ సిద్ధపడుతున్నది.

కనుకనే తటస్థ విధానం అంటే వ్యతిరేకత ఉన్నప్పటికీ, కష్టకాలంలో సోవియట్ మనలను ఆదుకుంటున్న వాస్తవాన్ని గుర్తించి, దండేకర్ లాంటి స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యులు సోవియట్ సహాయాన్ని తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. జనసంఘానికి చెందిన వాజ్‌పేయ శాస్త్రి సోవియట్ పర్యటనకు హర్షం వెలిబుచ్చారు.

దేశరక్షణ. దేశక్షేమంపట్ల ఏ కొద్దిపాటి అభిమానమున్నప్పటికీ, అట్టివారు రాజకీయ సిద్ధాంత విభేదాలను సైతం ప్రస్తుతానికి విస్మరించి, సోవియటు సహాయాన్ని అభినందిస్తున్నారు. [illegible] శాస్త్రి సోవియటు పర్యటన ఫలితాలను గుర్తిస్తున్నారు.

దేశక్షేమం అంటే ఏమాత్రం శ్రద్ధలేక, భారత సోవియట్ సత్సంబంధాలు, బలపడితే, అమెరికాకూటమిలోకి దేశాన్ని నెట్టాలనే తమ కుట్రలు పనిచేయవనే దుగ్ధమాత్రమే ప్రధానమైన దయాభాయిపటేల్. రాజాజీలాంటివారు మాత్రమే శ్రీ శాస్త్రి సోవియట్ పర్యటనను విమర్శిస్తున్నారు.

స్వతంత్ర పార్టీ నాయకులు ఇట్టి వైఖరి అవలంబించడంలో కొంత అర్థముంది. ఏమంటే వారికి స్వతంత్ర విదేశాంగ విధానమంటేనే గిట్టదు. అది వారు బహిరంగంగానే చెబుతున్నారు.

కాని మరికొందరున్నారు.

భారత ప్రభుత్వం క్రియాశీలమైన తటస్థ విదేశాంగ విధానం అవలంబించటం తమ కిష్టమేనని, అయితే ప్రభుత్వం అలాచేయక, తటస్థ విదేశాంగ విధానాన్ని నీరసపరుస్తున్నందుకే తమ విమర్శ అని వారంటూ ఉంటారు.

రాజకీయాలంటే, జ్యోతిష్యం కాదు

అదే నిజమైతే, తటస్థవిదేశాంగ విధానాన్ని ప్రభుత్వం నీరసపరుస్తున్నప్పుడు అందిస్తూనే ఆ విధానాలపై అభిమానమున్నవారైనా, అదర్యను హర్షించి ఆ ధోరణి మరింత దృఢతరమయ్యేటట్లు కృషి చేయాలసిన బాధ్యత వారిపై వుంది కదా.

వారలా చేస్తున్నారా? లేదు?

పోటీపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఇటీవల విజయవాడలో ఒక సభలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

“అంతకు పూర్వపువైఖరి మార్చుకుని ప్రధానిశాస్త్రి. సోవియట్ నాయకులతో కలిసి, ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులను ఖండించారు. మంచిదే. కాని ఈ వైఖరి ఎంతకాలం నిలుస్తుందో?” అని శంకయు వెలిబుచ్చారు.

నిజమే, భారత ప్రభుత్వం అనేక ఊగిసలాటలను ప్రదర్శిస్తున్నది. కనుక ప్రస్తుతం తీసుకున్న వైఖరినుండి తిరిగి వెనక్కుపోదనే జోస్యం ఎవరూ చెప్పలేరు.

కాని ‘రాజకీయాలం’టే జాతక చక్రాలు గుణిస్తూ కూర్చోవటంకాదు. ఒక అవకాశం లభించినపుడు, ఒకవాంఛనీయమైన పరిణామం జరిగినపుడు, ఆ పరిణామాన్ని దృఢతరం చేయటానికి, బలపరచటానికి, తిరిగి ఊగిసలాటలు రాకుండా చేయటానికి చేయగలిగిందంతా చేయటమే తటస్థవిదేశాంగ విధానం శ్రేయస్సును కాంక్షించేవారి బాధ్యత.

కాంగ్రెసు వెలుపల, లోపల ఉన్న అభ్యుదయ వాదులందరూ శాస్త్రి సోవియట్ పర్యటన ఫలితాలను హర్షిస్తున్నారు. కామరాజ్, ఇందిరాగాంధీ, లాంటి కాంగ్రెసు నాయకులు ఇదివరకెన్నడూ చేయనంత తీవ్రంగా అమెరికాను విమర్శిస్తున్నారు.

సోవియట్ ఇచ్చిన ఈ ఊపుతో, భారతదేశం, తిరిగి క్రియాశీలమైన తటస్థ విదేశాంగ విధాన పునరుద్ధరణకు కృషిచేయగల గొప్ప అవకాశం ఏర్పడుతున్నది. జూన్ ఆఖరులో అల్జీర్సులో జరిగే ఆఫ్రికా ఆసియా మహాసభకు ఈ సదర్భంలో ప్రత్యేక ప్రాధాన్యమున్నది.

కనుకనే దేశంలోని ప్రజాతంత్రశక్తులు. అభ్యుదయవాదులు. ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని వైదేశిక విధానంలో ప్రారంభించిన వాంఛనీయమైన మార్పులను దృఢతరం చేయటానికి కృషి చేయాలని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

ఈ మార్పు నిలుస్తుందా. నిలవదా అని మీన మేషాలు లెక్కించేవారిని ఒకే ప్రశ్న అడగవలసి ఉంది.

ఈ మార్పును దృఢతరం చేయడానికి మీరు వహిస్తున్న పాత్ర ఏమిటి? అసలు మీకే పాత్ర లేదా? ఉంటే ఆ అడుగును ఏటు వైపు వేస్తున్నారు?

భారత - సోవియట్ మైత్రిపట్ల చైనా నాయకుల అక్కసు

శాస్త్రి సోవియట్ పర్యటన అమెరికన్లకు ఆగ్రహ కారణమైంది. అది సహజమే.

తటస్థ విదేశాంగ విధాన పరిధినుండి భారతదేశాన్ని మళ్ళించాలనే లక్ష్యం దెబ్బతిన్నది గనుక వారికి కడుపుమంట ఉండటం సహజమే

కాని చైనా నాయకుల వైఖరి అదరణలో అదే విధంగా ఉంది.

భారత సోవియట్ సంయుక్త ప్రకటనపై నవచైనా వార్తాసంస్థ చేసిన మొదటివ్యాఖ్యలో ఇలా ఉంది.

“చైనాను ఎదుర్కొనేందుకు సోవియట్ నాయకులు భారత దేశంతో చేతులు కలిపారు. వియత్నాం సమస్యపైన, అణ్వస్త్రవ్యాప్తిపైన మాస్కో- తెరవెనుకగల గాథ లేమిటో తెలుసుకోగలందులకే అమెరికా ఏజంటుగా ప్రధాని శాస్త్రి వ్యవహరించారు.”

ఇవి నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యలోని వాక్యాలు.

మరి నాలుగు రోజులు గడిచిన పిమ్మట చైనాపార్టీ అధికారపత్రిక పీపుల్స్‌డైలీ మరొక అడుగు ముందుకు పోయి ఇలా వ్రాసింది:

“శ్రీ శాస్త్రి వాషింగ్టన్ పాలకుల ప్రీతిపాత్రుడు, అపురూపమైన చైనా వ్యతిరేక యోధుడు. చైనాను వ్యతిరేకించేందుకు భారతీయ అభివృద్ధి నిరోధకులతో చేతులుకలపడం కృశ్చేవ్ రివిజనిజంలో ఒక ముఖ్యాంశం. నెహ్రూ కాలములో కలిసి నేటి సోవియట్ నాయకులు తిరిగి అదే పని చేస్తున్నారు... భారతీయ అభివృద్ధి నిరోధకులు వట్టి కీలుబొమ్మల్లాంటివారు. నిర్దిష్ట ప్రజలను రాజకీయంగా తీర్చిదిద్దే ప్రయత్నం వృథా. డాలర్లుగాని, రూబుళ్ళుగాని వారిని కాపాడలేవు.”

ఈ వ్యాఖ్యలోని దూషణ పదజాలాన్ని వదిలివేద్దాం. చైనా నాయకులకు చేతనైన విద్య అది. అది వారి ప్రత్యేకత.

అయూబ్‌ఖాన్‌తో కలిసి చైనా నాయకులు కొగత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను గూర్చి మాట మాత్రం కూడా ప్రస్తావన లేని విషయం చైనా నాయకులు దాచిపెట్ట దలచినా, ప్రపంచ ప్రజలు మరచిపోలేదు.

అట్టి చైనా నాయకులు, భారత సోవియట్ ప్రకటనపై విమర్శ చేయటం విడ్డూరం.

ఈ వ్యాఖ్యలు వెనుకనున్న రాజకీయ అవగాహనను మాత్రం గమనించక తప్పదు.

1962 నవంబరు తర్వాత, నాటి భారత ప్రధాని నెహ్రూపైన, భారత ప్రభుత్వ విధానంపైన చైనా ఎంతటి తీవ్రమైన దాడి చేసిందో, నేడూ అట్టిదాడినే చేస్తున్నది.

మన సరిహద్దులపై తమ దాడితో, భారత ప్రభుత్వం అమెరికన్ కౌగిలిలోకి చేరిపోతుందని అనాడు చైనా నాయకులు ఆశించారు. అలా జరగలేదు. పైపెచ్చు, సోవియట్ తదితర సోషలిస్టు రాజ్యాలన్నీ చైనా వైఖరినే అనాడు విమర్శించాయి.

ఆ ఉక్రోషమే, చైనా నాయకుల నాటి తీవ్ర దూషణలకు కారణం.

మన సరిహద్దులపై పాకిస్తాన్ దాడితో భారతదేశం అమెరికా కౌగిలిలోకి పోతుందని చైనావారు తిరిగి ఊహించింటారు.

ఈనాడూ వారి అంచనాలు తల్లక్రిందులైనాయి. భారత ప్రభుత్వం అమెరికా కౌగిలి లోకిపోకపోగా, అగ్ర రాజ్యకౌగిలి నుండి ఇంకొంచెం దూరమైంది. సోవియట్‌తో సత్సంబంధాలు మరింత దృఢతరమైనాయి.

తమరాజకీయఅంచనాలు తల్లక్రిందులయ్యాయనే ఉక్రోషమే చైనా నాయకుల నేటి తీవ్ర దూషణలకు కారణమనటంలో సందేహం లేదు.

కాకపోతే, భారతదేశానికి ఆర్థిక సహాయం, చేస్తున్నందుకు, రక్షణ సామాగ్రిని ఇస్తున్నందుకు, సోవియట్‌ను పేరు పేరునా విమర్శించ వలసిన అవసరం చైనాకేమొచ్చింది.

తల్లక్రిందులౌతున్న రాజకీయఅంచనాలు

ప్రధానిశాస్త్రి “అమెరికా పాలకుల ప్రీతి పాత్రుడని” విమర్శించేచైనా నాయకులు. తమ నేస్తమైన అయూబ్‌ఖాన్‌ను ఏమి విశేషణం తగిలిస్తారో? అతడు అమెరికా వ్యతిరేకయోధుడా? అసలు అమెరికా ఆయుధాలతోనే గదా అయూబ్ భారత్‌పై దాడిచేస్తున్నది.

అమెరికా ఆయుధాలతో భారత్‌పైదాడిచేసిన వ్యక్తి తమకు స్నేహితుడా? ఆపాటికి గుర్తి కూడా అమెరికాకు లొంగక సోవియట్‌పట్ల మరింత సన్నిహితమౌతున్న భారతప్రధాని ‘అమెరికాకు ప్రీతిపాత్రుడా?’

చైనా నాయకుల తర్కానికి అవధులేవీ!

ఇది కేవలం తర్కం మాత్రమేకాదు ఒక ఉద్దేశపూర్వకమైన అంతర్జాతీయ విధానం.

ఘనాలో ఇటీవల జరిగిన ఆసియా ఆఫ్రికా సౌహార్ద మహాసభలో చైనా ప్రతినిధివర్గం ప్రవర్తనలోనూ ఇదేధోరణి వ్యక్తమైంది.

సోవియట్, తదితర తూర్పు యూరప్ సోషలిస్టు రాజ్యాలు.అవలు సోషలిస్టు రాజ్యాలే కావని, చైనా ప్రతినిధివర్గం ఆ సభలో ఆరోపించింది. అణుయుద్ధ ప్రమాదాన్ని గురించి ప్రస్తావిస్తేనే ప్రపంచ ప్రజల తయువదతాకనీ, ఆ మేరకు జాతీయ విమోచనోద్యమం బలహీనపడుతుందని వాదించింది. మహాసభ అవసంమాు ఎన్నికల సందర్భంలో, భారతదేశానికి పోటీగా ప్రతిసందర్భంలోనూ, పాకిస్తాన్‌ను బలపరిచింది.

చైనా ప్రతినిధివర్గం పన్నాగాలు ఎక్కువ భాగం, ఆ మహాసభలో ఓడిపోయాయి

అతివాద పదజాలందాటున, అంతర్జాతీయ ప్రజాసంస్థలలో చీలికలు పెట్టటమే చైనావారి విధానమని, మరింతగా ఆఫ్రికా రాజ్యాలు గుర్తిస్తున్నందునే, ఈ పరిణామం జరిగింది.

జూన్ నెలాఖరున అల్జీర్సులో జరిగే ఆసియా ఆఫ్రికా రాజ్యాధినేతల సభలోనూ తిరిగి చైనావారు ఇదే ధోరణిని ప్రదర్శించవచ్చు.

శాంతి శక్తులదే ప్రపంచ గమనంలో నిర్ణాయకపాత్ర

చైనావారు అవలంబించే ఈ [illegible] కార్యక్రమాన్ని తట్టుకుంటూనే, మరి తీవ్రగా సామ్రాజ్య వ్యతిరేక వైఖరిని భారత ప్రతినిధివర్గం అవలంబించటం ఒక్కటే. ఆసియా ఆఫ్రికా రాజ్యాల సౌహార్ధతను పొందటానికి మార్గం.

చైనా ఈపాటికి రెండు అణు బాంబులు పేల్చినమాట నిజమే. మరికొన్ని అణు పరీక్షలూ జరపవచ్చు.

కాని ఈ అణు పరీక్షలకు అనవసర ప్రాధాన్యం ఇవ్వరాదు: అందుకు ప్రతిగా భారతదేశం కూడా అణుబాంబు తయారీలో పోటీపడాలని, లేక అన్యాగ్ర రాజ్యాల రక్షణ కావాలనే వాదనలు పరోక్షంగానైనా భారత ప్రభుత్వదామ్యలు చేయరాదు.

ఆధునికయుగంలో ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించేది అణుశక్తిగల రాజ్యాలుకాదు సోషలిస్టు శక్తులు, శాంతి శక్తులూ – ఇవే ప్రపంచ గమనంలో నిర్ణాయకపాత్ర వహిస్తున్నాయి.

చైనా అణుపరీక్షలపై సోవియట్ ప్రధాని కొసిగిన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు దృఢమైన ఈ ఆత్మ విశ్వాసానికి తార్కాణం.

చైనా పేల్చిన అణుబాంబుల వివరాలు తమకు తెలియవనీ. అణురాయుధాల ద్వారా ప్రపంచాన్ని భయపెట్టాలనిచైనా ప్రయత్నిస్తున్నదని తాను అనుకోవటంలేదని. కొత్తగా ఏ ఒక్క దేశమూ, అణ్వస్త్ర పోటీలో పాల్గొనరాదనేదే సోవియట్ దృఢమైన వైఖరి అని కొసిగిన్ స్పష్టంచేశారు. ఏది ఏమైనా, భారతదేశం అణుబాంబు తయారీకి పూనుకోరదనే వైఖరిపట్ల కొసిగిన్ తన హర్షం వెలిబుచ్చారు.

భారత ప్రభుత్వ తటస్థ వైదేశిక విధానం నేడొక అగ్నిపరీక్షకు గురౌతున్నది.

ఈ విధానం గాడినుండి భారతదేశాన్ని తప్పించటానికి, పాకిస్తాన్ సాయంతో అమెరికా తీవ్రప్రయత్నం చేస్తున్నారు. దేశంలో అభివృద్ధి నిరోధకుల యత్నంకూడా అదే.

అంతర్జాతీయ రాజకీయాలలో తానునుసరిస్తున్న అవకాశవాద ధోరణితో చైనాకూడా. ఈ దుష్ట యత్నానికి పరోక్షంగా తోడ్పడుతున్నది.

మరొకవైపున భారతదేశాన్ని తటస్థ విధాన పరిధిలో దృఢతరం చేయటానికి సోవియట్ సర్వశక్తులూ ఒడ్డుతున్నది. భారతదేశం ఎదుర్కొనే ప్రతి గడ్డు సమస్యపైనా తమ సానుభూతి ఉన్నదని సోవియట్ నాయకులు చేసిన ప్రకటన, అన్ని రంగాలలోనూ వారు చేస్తున్న సహాయం ఇందుకు తార్కాణం.

దేశంలోని ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ శక్తులూ, కాంగ్రెసు వెలుపల, లోపల ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తటస్థ విధానాన్ని మరింత దృఢతరం చేసే విధంగా ప్రజా ఉద్యమాలను, ప్రజా చైతన్యాన్ని పెంపుచేయటం నేటి కర్తవ్యం.

తటస్థ విధానం ప్రభుత్వానికి మాత్రం సంబంధించినదికాదు. అది ప్రధాని శాస్త్రి స్వంత వ్యవహారంకాదు. యావద్భారత దేశం ఆమోదించిన జాతీయ విధానాలలో అవిభాగం. ఈ జాతీయవిధాన సంరక్షణకు, పెంపుదలకు కృషిచేయటం నేటి కర్తవ్యం.

అలాగాక ‘ఉమ్మి తేటకిపోయేముక్కు’ అని “ఈ వైఖరి నిలుస్తుందో నిలవదో” అని పైకి సంశయాన్ని నటిస్తూ, చేతులు ముడుచుకు కూర్చోవటం అంతరంగంలో ఈ విధానాల ధ్వంసం చేయాలని చూస్తున్న అభివృద్ధినిరోధకులకు తోడ్పడమే అవుతుంది.

కార్మికుల క్షేమంపట్ల యజమానుల నిర్లక్ష్యం

బీహారుకు చెందిన హజారీబాగ్ జిల్లాలో, ధోరీ బొగ్గుగనిలో ఘోరమైన ప్రమాదం జరిగి సుమారు 300 మంది కార్మికులు మరణించారు

ప్రమాదానికి గురైన కార్మికులకు, వారి కుటుంబాలకుభారత జాతి యావత్తు తన సానుభూతి వ్యక్తం చేస్తుంది.

ఈ ప్రమాదానికి కారణమేమో వివరంగా తెలియదు. కానీ ఒక విషయం వెల్లడైంది.

ఇది ప్రయివేటు యజమానుల ఆధ్వర్యాన నడిచే కాలరీ. కార్మికుల రక్షణకవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవటంలో యజమానుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని పార్లమెంటు సభ్యుడు యస్. యం. బెనర్జీ వెల్లడిచేశారు.

బీహారులో ప్రయివేటు పెట్టుబడిదారుల యాజమాన్యాన చాలా బొగ్గు గనులున్నాయి.

బొగ్గు గనులను ఆధునికం చేయటానికి తమకుఋణం కావాలని వీరు కోరగా, భారత ప్రభుత్వం హామీ ఉండి ప్రపంచ బ్యాంకు నుండి. 16 కోట్ల 87 లక్షల ఋణాన్ని సంపాదించింది. ఇందులో 29 లక్షల రూపాయల విలువైన యంత్రాలు కూడా ఉన్నాయి.

ఈ యంత్రాలు భారతదేశానికి దిగుమతి అయాయి. కాని వాటినివినియోగించటానికి ప్రైవేటు బొగ్గుగనుల యజమానులు నిరాకరిస్తున్నారు. ఫలితంగా ఆ యంత్రాలన్నీ వృధాగా మూలబడి ఉన్నాయి

గనుల త్రవ్వకాన్ని ఆధునికం చేస్తే బొగ్గు ఉత్పత్తి ఖర్చులు తగుతాయి. అలా తగ్గించటం ఈ యజమానులకు ఇష్టంలేదు. పాత పద్ధతులలో తవ్వకం సాగిస్తూ. ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని లెక్కలు చూపుతూ. బొగ్గు ధరను నిరంతరం పెంచుకుంటూ పోదామనే స్వార్థబుద్ధే ఇందుకు కారణం.

గనులలో తరచు జరిగే ప్రమాదాలకు యజమానుల ఈ స్వార్థమే మూలకారణం.

కీలకమైన పరిశ్రమలు. ప్రైవేటు యజమానుల పెత్తనంలో ఉన్నందున జరుగుతున్న అరిష్టాలలో ఇదొకటి.

బ్యాంకుల లాభాలు

దేశంలోని ప్రయివేటు బ్యాంకులు 1964 వ సంవత్సరంలో ఇదివరకెన్నడూ సంపాదించనంత లాభాలు సంపాదించాయి.

రిజర్వుబ్యాంకు వారు ప్రచురించిన నివేదిక ననుసరించి దేశంలోని ప్రధానమైన 30 బ్యాంకుల ఆదాయం 1963 కంటే, 1964 లో 28 కోట్లు పెరిగింది. వ్యయమాత్రం అంత పెరగలేదు ఫలితంగా 1963 లో కంటె, యీబ్యాంకులు 14 కోట్ల నికర లాభం సంపాదించాయి.

బ్యాంకులలో ప్రయివేటు వ్యక్తులు దాచుకునే డిపాజిట్లు బాగా పెరిగాయి.

బ్యాంకింగ్ పరిశ్రమనంతా తమ చేతుల్లో పెట్టుకున్న గుత్త పెట్టుబడిదారులు, ధాన్యం వ్యాపారులకిచ్చే ఋణాలే. ధరలు పెరుగుదలకు మూలకారణం. ఈఋణాలపై రిజర్వుబ్యాంకు ఇటీవలం కొన్ని నిషేధాలు విధించింది. బ్యాంకు రేటును కొంత పెంచింది.

బడా వ్యాపారులకు బ్యాంకు లిచ్చే అప్పులు చెప్పుకోదగ్గట్లుగా తగ్గలేదు. ధరలు పెరుగుతూనే ఉన్నాయి.

1963 మార్చితో పోలిస్తే 1965 జనవరి కల్లా ఆహార ధాన్యాల ధరలు 35 శాతం పెరిగాయి.

ధరలు పెరగటంలేదని, గత సంవత్సరం సంక్షోభం ఈ ఏడు తిరిగిరాదని కేంద్రఆహార మంత్రి సుబ్రహ్మణ్యం పదేపదే ప్రకటనలైతే చేస్తున్నారు కాని వాస్తవ పరిస్థితికి. ఈ ప్రకటనలకూ ఏమీ పొంతన లేదు

మధ్యప్రదేశ్‌లో క్వింటాల్ గోధుమకు గరిష్టధర రు 59 లుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఆగరిష్టధరకమ్ముటకనిష్టపడని. గోధుమ పంట అంతా చిన్న ఉత్పత్తి దారుల నుండి పెద్ద వ్యాపారుల చేతులలోకి ఈపాటికే చేరిపోయింది. అధిక ధర చెల్లిస్తేగాని తాము సరుకు విడుదలచేసేదిలేదంటూ వారు బెదిరిస్తున్నారు.

బీహారులో ఆహార క్లిష్ట పరిస్థితి ఏర్పడగా వారానికొకసారి ఇచ్చే రేషనును 15 రోజులకొకసారి మార్చారు. కేంద్రం హుటాహుటిగా ధాన్యం రవాణా చేయకపోతే కరువుపరిస్థితి తప్పదని, రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వెలిబుచ్చుతున్నది

దేశీయ గుత్తపెట్టుబడిదారులు. ధాన్యం వ్యాపారులతోపాటు. విదేశీ గుత్తపెట్టుబడిదారులుకూడా. వీలైన ప్రతి రంగంలోనూ కృత్రిమ సంక్షోభాన్ని సృష్టిస్తున్నారు.

జోర్డాన్‌లో ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం

అమ్మాన్, మే 28

భారత ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్‌హుస్సేన్ జోర్డాన్‌లో మూడురోజులు అధికార పర్యటన జరిపేందుకుగాను నేడిక్కడకు వచ్చిన సందర్భంలో విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగత మివ్వబడింది.

భారత వైమానిక దళానికి చెందిన విమానంలో శ్రీ జాకీర్ హుస్సేన్ జిద్దా (సౌదీ అరేబియా) నుంచి నేడిక్కడకు వచ్చారు. జోర్డాన్ వైమానిక దళానికి చెందిన రెండు విమానాలు ఆయన ప్రయాణం చేస్తున్న విమానం వెంట వుండి ఆయనను అమ్మాన్‌కు తోడ్కొనివచ్చాయి ఆయన గౌరవార్థం విమానాశ్రయంలో 21 సార్లు తుపాకులు ప్రేల్చారు.

జోర్డాన్‌రాజు తరపున మంత్రివర్గం అధిపతి షరీఫ్ హుస్సేన్ బిన్ నసీర్ శ్రీ జకీర్ హుస్సేన్‌కు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

ఆయనరాక సందర్భంగా అమ్మాన్‌నగరాన్ని జోర్డాన్ భారత పతాకాలతో సుందరంగా అలంకరించారు. విమానాశ్రయం నుంచి ఆయనను సంగీత వాయిద్యాలతో కారులో బాస్మన్ భవనానికి తోడ్కొని వెళ్ళారు దారి పొడవునా అనేక వేలమంది జోర్డాన్ ప్రజలు నిలబడి శ్రీ జకీర్‌హుసేన్‌కు స్వాగతం చెప్పారు.

శ్రీ జకీర్‌హుస్సేన్ నేడిక్కడ జోర్డాన్‌రాజు హుస్సేన్‌ను పది నిమిషాలపాటు కలుసుకున్నారు. తరువాత ఆయన కీర్తిశేషులైన జోర్డాన్‌రాజు అబ్దుల్లా సమాధివద్దకు వెళ్లి ఒక పుష్పగుచ్ఛాన్ని సమాధిపై వుంచారు.

శ్రీ జకీర్‌హుస్సేన్ రేపు జెరూసలేమ్, బెత్లెహామ్ లను సందర్శిస్తారు.

అమ్మాన్‌కు ఉత్తరంగాగల రెండువేల సంవత్సరాలనాటి పురాతనమైన రోమన్ జెరాష్ నగర అవశేషాలను శ్రీ జకీర్‌హుస్సేన్ సందర్శిస్తారు.

సౌదీ అరేబియా రాజుకు ఉపరాష్ట్రపతి సందేశం

సౌదీ అరేబియాలో పర్యటన ముగించుకొని జిద్దానుండి అమ్మాన్‌కు వస్తున్న సమయంలో భారత ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్, సౌదీ అరేబియా రాజు ఫైజల్‌కు ఒక సందేశం పంపించారు. సౌదీ అరేబియాలో తన పర్యటన భారత. సౌదీ అరేబియాలమధ్య చిరకాలంగానుండి అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్న స్నేహాన్ని మరింత పటిష్టం చేసిందని. అరేబియా ప్రజలు అన్నిరంగాలలోనూ త్వరితంగా అభివృద్ధిగాంచాలని ఆశిస్తున్నానని, ఆయన సందేశంలో పేర్కొన్నారు

విదేశీ గుత్తకంపెనీల విద్రోహకరు వైఖరి

సోవియట్‌నుండి దిగుమతి అయ్యే ముడి నూనెను తాము సరఫరాచేసేదిలేదని, ఎస్సో, కాల్‌టెక్స్, బర్మాషెల్ కంపెనీలు నిరాకరించి నందుననే ఇటీవలదేశంలో పలుచోట్ల కిరొసిన్ డీసెల్ నూనె కొరత ఏర్పడ్డది. ఈ పంపిణీ అంతా ఇకనుండి ఇండియన్ ఆయిల్‌కంపెనీ ద్వారా జరుగుతుందని భారత ప్రభుత్వం ప్రకటించింది. కాని అంతటిలో వ్యవహారం పరిష్కారం కాలేదు.

ఇండియన్ ఆయిల్ కంపెనీకి ఏజంటుగా తమ కిష్టమైనవారిని ఈ విదేశీ కంపెనీలు పంపి, సరుకును చేజిక్కించుకొని, పంపిణీని ఆపివేస్తున్నాయి.

ఈ కంపెనీల చర్యలు విద్రోహకర చర్యలతో సమానం.

భారత ప్రభుత్వం ఇకముందు, ఒక్క సోవియట్ యూనియన్‌నుండి మాత్రమే ముడి నూనెను దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది ఇతర విదేశీ కంపెనీలవలె గాక, మన రూపాయి మారకాన్ని సోవియట్ తీసుకోటానికి అంగీకరించటమే ఇందుకు కారణం.

మే 23 తో అంతమైన వారంలో సోవియట్‌నుండి ఏడు టాంకర్లు - కిరోసిన్, డీసెల్ నూనెతో భారత దేశం చేరుకున్నాయి. ఈ టాంకర్లు మరింత పెద్ద సంఖ్యలో రాబోవు వారాలలో దిగుమతి కానున్నాయి.

విదేశీ నూనెకంపెనీలు సంక్షోభాన్ని కలిగించిన సమయంలో, సోవియట్ సాయంతో ఆ గండం గడపటం భారతప్రభుత్వానికి కొత్త కాదు. తాత్కాలికంగా అది మంచిదే. కాని అసలు విదేశీ నూనె కంపెనీలను మొత్తం జాతీయం చేస్తేకాని ఈ సమస్య పరిష్కారం కాదు.

ఆ చర్య తీసుకోవటంలో భారతప్రభుత్వం విఫలమౌతున్నది.

విదేశీ మారకం కొరత

విదేశీ మారకం కొరత తీవ్రంగా ఉంది. జూన్ ఆఖరు వరకు అదనంగా వ్యాపార సరుకుల దిగుమతులేవీ జరగరాదని భారత ప్రభుత్వం ఆజ్ఞ విధించింది ఇందుకు వ్యాపార వర్గాలకు ఆగ్రహం కలుగుతున్నది.

పాశ్చాత్యరాజ్యాల ఋణాలపై ఆధారపడినంతవరకు, మనకు విదేశీ మారకం కొరత తొలగదు. సరుకుల ఎగుమతి దిగుమతి ప్రాతిపదికపైననే ఈకొరత కొంతవరకు పరిష్కారం కాగలదు. మన సరుకులను దిగుమతి చేసుకొని, వాటి మన దేశానికి చేసే ఎగుమతులు అన్నను పద్ధతులు చేసుకోటానికి సోవియట్, తదితర సోషలిస్టు దేశాలు అంగీకరిస్తూ ఉండగా, పాశ్చాత్య రాజ్యాలు నిరాకరిస్తున్న విషయం అనుభవైకవేద్యమే.

వారం వారం ఆర్థికరంగంలో ఎదురౌతున్న ప్రతిసంఘటనను చూస్తే ఒకే విషయం స్పష్టమౌతున్నది. ఒకే అవశ్యకత బోధపడుతున్నది.

నూనె. తేయాకు వంటి పరిశ్రమలపై విదేశీ కంపెనీల యాజమాన్యాన్ని, బొగ్గు, ఉక్కు వంటి పరిశ్రమలపైన, బ్యాంకులపైన దేశీయ గుత్తపెట్టుబడిదారుల యాజమాన్యాన్ని రద్దు చేసి. ఆ పరిశ్రమలను జాతీయంచేయాలి. ధాన్యం టోకు వ్యాపారాన్ని జాతీయంచేయాలి సోవియట్‌తో వ్యాపార. ఆర్థిక సంబంధాలు మరింతగా పెంపుచేసుకోవాలి.

ఇవేవీసుదూర భవిష్యత్తులో తీసుకోదగిన చర్యలు కావు.

[illegible] ఆర్థిక రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం నుండి దేశం బైటపడాలంటే ప్రభుత్వం తక్షణం తీసుకోవలసిన చర్యలు.

ఈ కఠిన చర్యలు తీసుకుంటేనే ఆర్థిక వ్యవస్థపై గుత్తవర్గాలపట్టు కొంతవరకైనా తగ్గి ధరలను అదుపులో పెట్టటం సాధ్యమౌతుంది.

సరిహద్దులలో ఉద్రిక్తత

కచ్ వివాదం ఇకా కొనసాగుతూనే ఉంది. చర్చలు, మధ్యవర్తిత్వం పేరుతో, బ్రిటన్ కపట నాటకం కొనసాగిస్తూనేఉంది.

జూన్ 17 వ తేదీన లండన్‌లో జరిగే కామన్వెల్తు ప్రధానుల సభవరకూ ఈ వ్యవహారం యిలాగే గడిపి, అక్కడ. భారత ప్రధాని మెడలు వంచి. ఏదో ఒక [illegible] చేయాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నది.

భారతపై [illegible] ఏ మార్పులేనసి కచ్ ప్రాంతాన్ని పాకిస్తాన్ ముందు బలిపెట్టేస్తేనే యుద్ధవిరమణకు సమ్మతిస్తామని ప్రధాని శాస్త్రి ప్రకటనలు చేస్తున్నారు.

మరొక వైపునసంప్రదింపులలో అభివృద్ధి లేదా మందగమనంలో ఉన్నా కాలక్రమేణ ఏదోరూపంలో ఒప్పందం కుదరగలదనే ఆశాభావాన్ని ఢిల్లీవర్గాలవారు వ్యక్తంచేస్తున్నట్లు వార్తలు తెలియచేస్తున్నాయి.

మన సరిహద్దులపై పాకిస్తాన్ సైనిక సంచలనం, కాల్పులు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి.

ఇట్టి పరిస్థితులలో ప్రజాసీకం ఉత్సాహంతో దేశరక్షణ బాధ్యతలను నిర్వహించాలంటే ప్రభుత్వంపైన వివరించిన కఠిన గుత్తవ్యతిరేక చర్యలను చేపట్టాలి.

జూన్ 17 న లండన్‌లో కామన్వెల్తు మహాసభ పది రోజులపాటు జరుగుతుంది. ఆపిమ్మట జూన్ 29నుండి. అల్జీర్సులోఆసియా-ఆఫ్రికా రాజ్యాధినేతల సభ జరుగుతుంది.

ప్రధాని శాస్త్రి జూన్ మొదటి వారంలో కైరో మీదుగా కెనడా వెళ్ళి పిమ్మట లండన్ మహాసభకు, ఆ తర్వాత అల్జీర్స్ మహాసభకు హాజరవుతారని తెలుస్తున్నది.

కామన్వెల్తు సభలో బ్రిటిషు సామ్రాజ్యవాదుల కుటిలతంత్రాలకు భారత ప్రభుత్వం ఏమాత్రం లొంగుబాటు ప్రదర్శించినా. ఆమేరకు అల్జీర్స్ సభలో, భారతదేశ ప్రతిష్ఠ దెబ్బతినడం ఖాయం.

జూన్‌లో జరిగే ఈ సభలన్నిటిలోనూ, భారత ప్రభుత్వం ఉచితమైన సామ్రాజ్య వ్యతిరేక ధోరణిని ప్రదర్శించగలిగితేనే. ప్రధాని శాస్త్రి సోవియట్ పర్యటనద్వారా తటస్థ విధానానికి లభించిన ఊతం దృఢతరంకాగలదు

— బలరామమూర్తి

రష్యా - భారత రైల్వే కార్మిక సంఘాల స్నేహసహకారాలు

అభివృద్ధి పరుచుకునేందుకు అంగీకారం: రష్యాలో భారత ప్రతినిధివర్గ పర్యటన

మాస్కో, మే 28

ఉభయ సంస్థల మధ్య అన్ని రకాలైన బంధాలను అభివృద్ధి పరచుకోటానికి సోవియట్ భారత రైల్వే కార్మికుల యూనియన్లు అంగీకరించాయి

రెండు కార్మిక సంఘాలు తమ తమ కార్యకలాపాలను, సమస్యలను పరస్పరం అర్థం చేసుకొనేందుకు, ఇరుపక్షాల ప్రతినిధివర్గాల రాకపోకల ఏర్పాట్లుచేసుకునేందుకు అవసరమైన చర్యలను గురించి సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. ప్రపంచ శాంతికి, దేశదేశాల ప్రజల మధ్య స్నేహ సహకార సంబంధాల అభివృద్ధికి సోవియట్ రైల్వే కార్మికులు కావిస్తున్నకృషికి భారతీయ ప్రతినిధివర్గ సభ్యులు హర్షామోదాలను ప్రకటించారు. ప్రపంచశాంతికి, దురాక్రమణకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలను బలపరచే తీర్మానానికి తమ మద్దతును భారత ప్రతినిధివర్గం తెలియజేసింది.

ఆసియా-ఆఫ్రికా దేశాల ద్వితీయమహాసభ నిర్ణయాలను ఉభయదేశాల ట్రేడ్‌యూనియన్లు బలపరుస్తూ ప్రకటన గావించాయి. సామ్రాజ్యవాదానికి వలస తత్వానికి, నయావలస విధానానికి వ్యతిరేకంగా పోరాటం సలిపే శక్తులకు తమ సహకారాన్ని అందజేయటానికి రెండు దేశాల ట్రేడ్‌యూనియన్లు అంగీకరించాయి

అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నాంలోనూ, డొమినికన్ రిపబ్లిక్‌లోనూ దురాక్రమణ చర్యలను సాగించటాన్ని ఉభయదేశాల ట్రేడ్ యూనియన్లు ఆగ్రహావేశంతో ఖండించాయి. అంగోలా జాతీయ స్వతంత్రం కోసం పోరాటం సల్పుతున్న శ్రామిక ప్రజలపట్ల సోదర సంఘీభావాన్ని ఇరుదేశాల కార్మిక సంఘ ప్రతినిధులు వ్యక్తం చేశారు.

ఇండోచైనా ప్రాంతంనుండి అమెరికా సైనిక దళాలను, నిర్బంధంగా వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

భారత ట్రేడ్ యూనియన్ నాయకులు సోవియట్ యూనియన్‌లో నాలుగు వారాలపాటు గడిపారు. మాస్కో, లెనిన్‌గ్రాడ్, కీవ్ నగరాలలో సోవియట్ కార్మికుల పని పరిస్థితులను జీవన విధానాన్ని భారతీయ ప్రతినిధులు పరిశీలించారు.

మాస్కోలోని కార్మికులలో తమ ప్రతినిధివర్గం జరిపిన సమావేశం అత్యంత ఆసక్తిదాయకమైనదని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ మహేశ్వర్ అన్నారు.

అక్కడి కార్మికుల మధ్యనున్న స్నేహ సౌహార్ద్ర, సోదరభావం తమకు అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించాయని ఆయన చెప్పారు.

ఈ భారత ప్రతినిధివర్గం సోవియట్‌నుండి మే 24 న స్వదేశానికి బయలుదేరింది.

ప్రభుత్వోద్యోగుల వేతన సంఘ నివేదిక

కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి అందచేత

తిరువనంతపురం, మే 28

కేరళ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వేతనసంఘం తన తాత్కాలిక నివేదికను అందజేసింది రాష్ట్రంలోని అందరు ప్రభుత్వోద్యోగుల జీతాలను పెంచటానికి వీలుగా యీ సంఘం సిఫార్సు చేసింది.

రాష్ట్రంలో 6,445 మంది గజిటెడ్ ఉద్యోగులు, 1 65 742 మంది యన్. జి. వోలు వున్నారు 9,9912 మంది కంటిన్‌జెన్సీ ఉద్యోగులు, 6069మంది ఇతర ఉద్యోగులున్నారు. 80 వేలమంది ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు, 20 వేలమంది స్థానిక ఉద్యోగులకు కూడా యీ వేతనసంఘ సిఫార్సులనుబట్టి జీతం పెరుగుతుంది కేరళ రాష్ట్రంలోని జీతాలకు, ఇతర దక్షిణరాష్ట్రాల జీతాలకు వున్న వ్యత్యాసాలను యీ సంఘం తన సిఫార్సులలో తెలియజేసింది.

జీతాలు పెంపుదలే కాకుండా ధరలపెరుగుదలనుగూడా దృష్టిలో వుంచుకోవాలని యీ సంఘం తెలియజేసింది. రాష్ట్రంలో 82 రకాలుగా యన్. జి. వో లకు జీతాలను యిస్తున్నారు. ఈ జీతాలు 30 40-150-300వరకు వున్నాయి గజిటెడ్ ఆఫీసర్లకు సంబంధించి 20 రకాల జీతాలను యిస్తున్నారు. ఇవి 150-850 వరకు, 1200-1600 వరకు వుంటుంది. కేరళ ప్రభుత్వ వుద్యోగులు అన్ని రాష్ట్రాలకంటే తక్కువ జీతాలను తీసుకుంటున్నారని యీ సంఘం తెలియచేసింది.

ఈ నివేదికమీద రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని యింకా తెలియజేయలేదు. కేంద్ర ప్రభుత్వం యీ సిఫార్సుల అమలుకు సహాయం చేస్తుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు.

శ్రీనగర్‌లో జనరల్ చౌదరి

శ్రీనగర్, మే 28

ఇక్కడ పర్యటిస్తున్న భారత సైన్యాధిపతి జనరల్ యన్. చౌదరి యీరోజు కాశ్మీరు హోంమంత్రి శ్రీ డి. పి. దార్‌ను కలుసుకొన్నారు. నిన్నసాయంత్రం చౌదరి కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌ను కలుసుకొన్నారు.

ఐరాసతో భారత ప్రతినిధిగా శ్రీ పార్థసారధి

న్యూఢిల్లీ మే 28

ఐక్యరాజ్యసమితిలోప్రతినిధిగా పాకిస్తాన్‌లో వున్న భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారధిని పంపించబడవచ్చునని తెలిసింది. ఈయన స్థానే పాకిస్తాన్ హైకమిషనర్‌గా లండన్‌లోవున్న భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ కేవల్‌సింగ్ నియమింపబడవచ్చునని గూడా తెలిసింది.

పాకిస్తాన్ కవ్వింపు చర్యలు శాంతికి భంగకరం: భద్రతా సంఘానికి భారత్ లేఖ

న్యూయార్కు, మే 28

దురాక్రమణ చర్యలకు సిద్ధపడుతూ, భారత సరిహద్దుల్లో పాక్ సైన్యాలు సమీకరింపబడుతున్నాయని, ఇవి మిక్కిలిఆందోళనకరమైనదేగాక, శాంతికి భంగకరమైన చర్య అని భారతదేశం నేడు భద్రతా సంఘానికి తెలియజేసింది.

ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వతప్రతినిధి అయిన శ్రీ బి. యన్. చక్రవర్తి భద్రతాసంఘ తాత్కాలిక అధ్యక్షులైన శ్రీ రాధాకృష్ణరమణికి లేఖ వ్రాస్తూ పాక్ కవ్వింపుచర్యలను వివరించారు.

ఈ విషయంపై భద్రతాసంఘం ఎట్టి నిర్దిష్టమైన చర్యలనైనా తీసుకోవలసిందిగా భారత ప్రభుత్వం కోరలేదు. ఈలేఖ పాఠాన్ని సభ్యులందరికీ తెలియజేయాలనిమాత్రమే కోరారు.

ఈలేఖ నేటిఉదయం భద్రతాసంఘ అధ్యక్షునికి అందజేయబడింది. నేటి సాయంత్రం ఈ లేఖను బహిరంగంగా ప్రకటించటం జరిగింది.

ఈ విషయంలో భారత ప్రభుత్వం గతంలో చేసిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ పాకిస్తాన్ దురాక్రమణ చర్యలకు తలపడటమేగాక, భారత సరిహద్దులలోని తూర్పు పశ్చిమ రంగాలలో పెద్ద ఎత్తున సైన్యాలను సమీకరిస్తున్నదని. పశ్చిమ పాకిస్తాన్‌నుండి, తూర్పు పాకిస్తాన్‌కు సేనలను తరలిస్తున్నదని శ్రీ చక్రవర్తి తన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా తెలియజేశారు

సరిహద్దు ప్రాంతమంతటా పాకిస్తాన్ బంకర్లు నిర్మించటం, కందకాలు త్రవ్వటం వంటి యుద్ధసన్నాహాలను కొనసాగిస్తున్నది. భారతదేశానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ముజాహిద్ వంటి అనధికార సంస్థల సభ్యులకు సైనిక శిక్షణ ఇస్తూ వారిని సరిహద్దులకు తరలిస్తున్నది.

ఏ రంగంలో ఎంత సైన్యాన్ని పాకిస్తాన్ నిల్పిందో వివరాలు తెల్పుతూ “పాకిస్తాన్ తన సైన్యాన్నంతటినీ పోరాటానికి సిద్ధంచేసి మా సరిహద్దుల్లో నిల్పింది” అని తెలియజేశారు, శ్రీ చక్రవర్తి.

పాక్ విమానాలు పదేపదే భారత గగనసీమను అతిక్రమిస్తున్న ఉదంతాలను గూడా శ్రీ చక్రవర్తి తన లేఖలో ప్రస్తావించారు. భారత సరిహద్దుల్లో పలుప్రాంతాల్లో పాక్ సైనికులు నిబంధనల నుల్లంఘించి భారత భూభాగంలో ప్రవేశించి కాల్పులు జరపటాన్ని పేర్కొంటూ, పాకిస్తాన్ దురాక్రమణవాంఛతో ఈ చర్య లన్నింటినీ అమలు జరుపుతున్నదని శ్రీ చక్రవర్తి స్పష్టం చేశారు.

శాంతి సంప్రదింపులు కొనసాగుతున్న సమయంలోనే పాకిస్తాన్ కచ్ ప్రాంతానికి దక్షిణ భాగంలో టాంకులతోనూ, భారీ యుద్ధ సామాగ్రితోనూ, పెద్దఎత్తున దాడి జర్పిన ఉదంతాన్ని చక్రవర్తి తన లేఖలో పేర్కొన్నారు. ఈ దాడివల్ల శాంతి సంప్రదింపుల ముసుగులో నిర్లక్ష్యంగా సైనిక చర్యలకు సిద్ధపడటం పాక్ విధానమని స్పష్టమౌతున్నదని శ్రీ చక్రవర్తి వివరించారు.

ఆయన ఇంకా ఇలా తెలియజేశారు.

“పాకిస్తాన్ పదేపదే ఇటువంటి దురాక్రమణ చర్యలకు తలపడు తున్నందువల్లశాంతికి ప్రమాదం ఏర్పడుతున్నది. కనక ఈ పరిస్థితి భద్రతా సంఘసభ్యుల దృష్టికి తేవలసిందిగా ప్రభుత్వం నన్ను ఆదేశించింది.”

పండి
యుగో
ప్రజల శ్ర

భారత ప్రజలు తమ్ము
నెహ్రూ ప్రథమ వర్ధంతి
ర్భంలో వారితోపాటు యు
గూడా తమ శ్రద్ధాంజలి
యుగోస్లావియా దినపత్రిక
ప్రత్యేక వ్యాసం ప్రచురించిం
మహాత్మాగాంధీ నెహ్రూల
దినపత్రిక వ్రాస్తూ యుగోస్లావి
నెహ్రూ చిరస్మరణీయుడని వ్రా

ప్రపంచంలో పలు ప్రాంతా నెహ్రూ వర్థంతిసభ

న్యూఢిల్లీ

నెహ్రూ ప్రథమ వర్థంతి సందర్భంగా ప్రపంచ దేశాల పలు ప్రధాన నగరాల్లో స్మారకసభలు జరిపి నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించారని ఇక్కడకు వార్తలందాయి

అల్జీర్స్‌లో

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా అల్జీర్స్ రాజధానీ నగరంలోని భారత రాయబార కార్యాలయంలో నెహ్రూ స్మారక సభ ఏర్పాటు చేశారు ఈ సభకు దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఇంకా మరికొందరు ప్రముఖులు, అధికారులు, అనధికారులు హాజరయ్యారు

అన్నిరకాల వలసవాదానికి వ్యతిరేకంగా నెహ్రూ సల్పిన పోరాటాన్ని సభలో ప్రసంగించిన వక్తలు ప్రశంసించారు. స్వాతంత్ర్య ఆదర్శాలకు నెహ్రూ అంకితమయ్యారని వారు అన్నారు.

అలీన విధానానికి సహకరించిన ఆదర్శాని నెహ్రూ ఎనలేని కృషి సల్పారని వారు [illegible] అర్పించారు.

మలేషియాలో

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా మలేషియాలోని తమిళ పత్రికలు చిన్నప్రత్యేక సంచికలను ప్రచురించాయి.

బొంబాయిలో

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా బొంబాయి జర్నలిస్టుల యూనియన్ వారు నిన్న ఒక సభ ఏర్పాటు చేశారు ఆ సభలో మాజీ రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ “నెహ్రూ భారతీయ పత్రికలు” అను అంశంపై ప్రసంగించారు.

నెహ్రూ గొప్పరచయితని, అతని రచనలు సూటిగా పాఠకుల హృదయాలకు హత్తుకుంటాయని. ఆయన మాట్లాడే విధంగానే వ్రాసేవారని శ్రీ మీనన్ అన్నారు

వరంగల్ జిల్లాలో నెహ్రూ స్మారకనిధి

వరంగల్, మే 28

వరంగల్ జిల్లాలో నెహ్రూ స్మారకనిధికి 4 లక్షల 65 వేల రూపాయలను వసూలు చేయాలని నిర్ణయించారు

జవహర్‌లాల్ నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లాపరిషత్ కార్యాలయంలో నిన్న ఏర్పాటుచేసిన సభలో జిల్లాకలెక్టరు శ్రీ హాలిమ్ నెహ్రూ స్మారకనిధి వసూళ్ళకు ప్రారంభోత్సవం జరిపారు. అక్కడి కక్కడే రెండువేల రూపాయలు వసూలయింది. కలెక్టర్ కార్యాలయం సిబ్బందినుంచి వసూలు చేసిన సొమ్ము కూడా ఇందులో కలిసివుంది.

స్వర్గీయ నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించటానికి నిన్న సాయంత్రంకూడా ఇక్కడ ఒక బహిరంగసభ ఏర్పాటుచేయబడింది. అసభలో తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ధర్మారెడ్డి, పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ ఏ. బుచ్చయ్యగార్లు ఉపన్యసించారు.

్యూనిస్ట్, వర్కర్స్ పార్టీల ప్రపంచమహాసభ

ర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో విభేదాల నధిగమించేందుకు కృషి

ుదటి మెట్టుగా ద్విపక్ష, బహుపక్ష సమాలోచనల ప్రాముఖ్యం

అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలోని విభేదాలను అధిగమించ[illegible]ా, వుద్యమ సమైక్యతను దృఢపరచడమూ ఈనాడు యావత్ప్ర[illegible]ంలో కమ్యూనిస్టు-కార్మిక పార్టీలను చాలా ఆందోళన పరుస్తున్న [illegible].

ఇటీవలి కాలంలో సామ్రాజ్యవాదుల, [illegible]ంగా అమెరికన సామ్రాజ్యవాదుల, [illegible] చర్యలు తీవ్రమయాయంటే [illegible] అంతర్జాతీయ కమ్యూనిస్టువుద్యమంలో [illegible] వివాదాలకూ సంబంధం లేకపోలేదని [illegible] ఆ అదుర్దా మరింత హెచ్చింది.

1960 [illegible]మ్బర్ ప్రారంభంలో మాస్కోలో [illegible]పార్టీల ప్రతినిధులతో సమాలోచనాసభ జరిగింది. ఈ సమస్యను దానిలో బాగా [illegible]దారు. ఆ సభ ఒక ప్రకటనను, [illegible] ప్రజలపై వేరొక ప్రకటనను చేశారు. కమ్యూనిస్టు, వర్కర్సుపార్టీలలో [illegible]. అన్ని ఖండాలలోని సామ్రాజ్యవాదవ్యతిరేక శక్తులూ, శాంతికాముక శక్తులూ ఆ ప్రకటనలకు ఎంతో వుత్సాహం [illegible]. మన పార్టీ జాతీయసమితికూడా వాటిని ఆమోదించింది.

మాస్కోలో జరిగిన సమాలోచన సభ చేసిన ప్రకటనలో ఈ విధంగా వుంది.— "[illegible] నూతన అంతర్జాతీయ సమావేశం కోసం, దానిని సముచితసమయంలో జరపడం కోసం చురుకుగా సర్వతో ముఖంగా ప్రయత్నించడం అనేది అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ ప్రయోజనాలకు పూర్తిగా అనుగుణమని ఈ సమావేశంలో పాల్గొంటున్నవారి అభిప్రాయం."

అయితే సోదర పార్టీ లన్నింటినీ కలిపి, సమాలోచన సభ జరపడానికి మాస్కో సమావేశం తక్షణ సన్నాహాలు చేయనందుకు మన పార్టీసభ్యులు చాలమంది నిరుత్సాహం కనబరిచారు.

బహు తీవ్రం అయిన కొత్తకొత్తచిక్కులు ఎదురయ్యే సరికి చాలామంది కార్మికోద్యమ గతం గురించి పెద్ద అసంతృప్తి కనబరుస్తూంటారు. ఐక్య అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమాన్ని నిర్మించేటందుకు మార్క్సు ఎంగిల్సు వారి వెనుక లెనిను, అటుతర్వాత కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఎన్ని కష్టాల నెదుర్కోవలసి వచ్చిందో [illegible] వారు పరిశీలించరు. మరిచి పోతుంటారు. అటువంటి ఐక్యత ఏనాడూ, [illegible]గా, కష్టాలు పడకుండా సమకూరలేదు.

కొంతమంది మనదారిన మనం పోదాం అనే ధోరణిని కనబరుస్తున్నారు. అంతర్జాతీయ వుద్యమ ఐక్యతయెడ నిర్లక్ష్యభావం కనబరుస్తున్నారు.

ఈ రెండు ధోరణులూ కూడా తప్పువే, అనుచితములే, అది మనపార్టీకే, మన ప్రజలకే నష్టకరాలు.

ఉదాహరణకి - విదేశీ ప్రైవేట్ పెట్టుబడులూ అంతర్జాతీయ అభివృద్ధి విరోధకులూ, మన ఆర్థిక వ్యవస్థకూ, ప్రజాతంత్రానికీ, జాతీయ స్వాతంత్ర్యానికీ ప్రమాదకారులుగా తయారయ్యారు. వారిని వ్యతిరేకించి భారతదేశం సాగిస్తున్న పోరాటాన్ని నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల నయా వలస వాదానికీ, సామ్రాజ్యవాద దురాక్రమణలకూ వ్యతిరేకంగా సాగించే పోరాటాలతో సంబంధం లేకుండా విడిగా చూడలేము. సోవియటు యూనియనూ, సోషలిస్టు దేశాలూ మన ఆర్థిక వ్యవస్థను వృద్ధి పరచేటందుకూ, మన జాతీయ స్వాతంత్ర్యాన్ని బలపరిచేటందుకూ భారత దేశానికి అమూల్య సహాయం చేస్తున్నాయి. ఆదేశాల యొక్క బలాధిక్యతనుబట్టే మనం సాగించే పోరాటాలలో విజయం కూడా ఆధారపడి వుంటుంది.

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలున్న ఆర్థిక సమస్యలలో అతి తీవ్రమైన దొకటుంది. సామ్రాజ్యవాద దేశాలనుంచి దిగుమతి చేసుకొనే వాటికీ, తాము ఎగుమతి చేసే వాటికీ మార్పిడి సమంగా వుండడం లేదు. యూరపు ఉమ్మడి మార్కెటుకు వ్యతిరేకం పెట్టుబడిదారీ యూరపు దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు నడుపుతున్న పోరాటాలు మనలాంటి దేశాలతో సక్రమంగా వ్యవహరించాలంటూ సాగిస్తున్న పోరాటాలే. వీటినీ, ఇటువంటివే ఇతర విషయాలనూ [illegible]బోవడం మనకే నష్టకరం.

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం విచ్ఛిన్నకరమయిన, నష్టకరములయిన విధానాలను అనుసరిస్తూంది. ప్రపంచం యావత్తులోనూ వున్న కమ్యూనిస్టు వర్కర్సు పార్టీలతో సమాలోచనాసభ జరపడానికి అవి పెద్ద ఆటంకాలుగా కూర్చున్నాయి. ఏమీ సందేహం లేదు. వానిని ప్రతిఘటించాలి. అధిగమించాలి. 81 పార్టీల ప్రకటనను బలపరచే సోదర పార్టీలన్నీ దీనిని ఎరుగును. పరిస్థితుల ప్రమాదాన్నిగాని, బాధ్యతా నిర్వహణలో గల ఇబ్బందులనుగాని తక్కువ అంచనా వెయ్యడంలేదు వారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం యొక్క, వారి అభిప్రాయాలతో ఏకీభవించే ఇతరుల యొక్క విధానాలకు గాని, సిద్ధాంతములకుగాని న్యాయ విరుద్ధంగా కొన్ని రాజీలకు ఒడబడి [illegible] మంచి గద్దెక్కాలనే అభిప్రాయం సోదరపార్టీలలో ఏ మాత్రమేనా వున్న దనుకోవడం న్యాయం కాదు. అది పెద్ద పొరపాటే అవుతుంది. మాస్కోలో సమావేశం అయిన 18 పార్టీల ప్రకటనలో అటువంటి సూచనవున్న దని భయపడడానికి ఏమాత్రం ఆధారంలేదు.

ఇంక అంతర్జాతీయ సమాలోచనా సభను సమావేశం చేయడానికి గల ఆటంకమల్లా చైనా నాయకుల అభ్యంతరాలు మాత్రమేననీ, వాని నధిగమిస్తే అంతా చక్కబడుతుందనీ అనుకోవడం కూడా పొరపాటే. అది మరొక సమస్య. ఆ సమస్య చైనా నాయకులు తెచ్చిన ఆటంకాలతో నిమిత్తం లేకుండానే తలెత్తి వుండేది. 1960 లో 81 పార్టీల మహాసభను పిలిచి, నిర్వహించిన పద్ధతిని అనుసరించి అంతర్జాతీయ సమావేశాన్ని జరపడం నేడు సాధ్యం కాదు.

ఈ లాగని అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల సమావేశం జరుగుతుందనే ఆశనూ, విశ్వాసాన్నీ, జరిపే ప్రయత్నాలనూ వదులుకొంటున్నామనీ అర్థంకాదు. నూతన జీవిత పరిస్థితులలో, నూతన పద్ధతిలో ఈ కర్తవ్యాన్ని నిర్వహించవలసివుంది. అదేమిటో తెలుసుకోవడం అవసరం.

ఈ నూతన పద్ధతేమిటి? నూతన పంథా ఎటువంటిది,

ఈ నూతన పద్ధతుల్ని గురించి పరిశీలించేటప్పుడు ఎవ్వరైనా అంతర్జాతీయ పరిస్థితిలో కనిపించే అతి ముఖ్యములయిన కొన్ని విషయాలను గమనించవలసివుంటుంది.

శ్రీ ఎస్. జి. సర్దేశాయి

ఇటీవల సామ్రాజ్యవాదంయొక్క దురాక్రమణ చర్యలు పెచ్చు పెరిగేయి, ముఖ్యంగా వియత్నామ్‌మీద అమెరికా దురాక్రమణ తీవ్రం అయింది. బలిష్ఠమైన అంతర్జాతీయ వుద్యమంతో దానిని ప్రతిఘటించాలి. వియత్నాం నుంచి అమెరికను సాయుధబలాలను వాపసు చెయ్యమని చెప్పాలి. వియత్నామ్ ప్రజలకు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనే హక్కువున్నదని అంగీకరింపచెయ్యాలి.

శాంతికై పోరాటం

అమెరికా దురాక్రమణనుంచి వియత్నాంను రక్షించే సమస్యా, ఆ ఘర్షణ విస్తరించి భయానకమైన ప్రపంచ యుద్ధం కాకుండా నివారించే సమస్యా సందర్భంగా కమ్యూనిస్టుపార్టీలన్నీ శాంతికోసమూ, జాతుల స్వయంనిర్ణయాధికారం కోసమూ పోరాడటం అతి ప్రధాన కర్తవ్యం అయింది. మాస్కోలో జరిగిన సమాలోచనాసభ తన ప్రకటనలో ఈ కర్తవ్యానికి ప్రధానస్థానం యిచ్చింది. అంతే కాదు. వియత్నామ్ రక్షణకై ప్రత్యేకంగా ప్రపంచాని కంతకూ విజ్ఞప్తి చేసింది.

అయితే అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ఐక్యత దృఢపడేవరకూ ఈ కర్తవ్యం ఆగడానికి వీలులేదు నిజానికి ఈనాడు అంతర్జాతీయంగా కమ్యూనిస్టు వుద్యమాన్ని ఐక్యపరచేటందుకు అది ఒక్కటే అతి ప్రధానమైన పనిముట్టు.

వియత్నామ్‌కు అది కోరిన సహాయాన్నంతనూ సోవియట్ యూనియనూ సోషలిస్టు దేశాలూ యిస్తున్నాయి.

కాని, పెట్టుబడిదారీ దేశాలన్నింటిలో ఈ అంతర్జాతీయతా వుద్యమ వ్యాప్తికెంతో ప్రాముఖ్యం వుంది. దానిలో శ్రామికవర్గోద్యమమూ, కమ్యూనిస్టుపార్టీలూ నిర్వహించవలసిన పాత్ర చాలా వుంది. దానిని తక్కువ అంచనా వేయరాదు.

సోదర కమ్యూనిస్టు పార్టీల సమైక్యతను దృఢపరచడంలో శాంతికీ, నిరాయుధీకరణకూ, సామ్రాజ్యవాద వ్యతిరేకతకూ, వలస విముక్తికీ ప్రపంచ వ్యాప్తంగా సాగించే ఉద్యమాలకు ఎంతో ప్రధానమైన పాత్ర వున్నదని మాస్కో ప్రకటన తెలుపుతూంది.

శాంతి కోసం, జాతీయ స్వాతంత్ర్యంకోసం ప్రజాతంత్రంకోసం జరిగే పోరాటాల విజయానికై ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఏ విధంగా క్రియజరుపుతుందో ఆ ఉద్యమాలు అంతకంతకు అధికంగా శ్రామికవర్గానికీ, జాతీయ స్వాతంత్ర్యంకోసమో, దానిని సామ్రాజ్యవాద దురాక్రమణ నుంచి రక్షించుకోవడం కోసమో పోరాడుతున్న ప్రజలకూ, యావన్మంది ప్రజాతంత్రవాదులకూ చూపిస్తాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం జాతీయ స్వాతంత్ర్యానికీ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి అంకితం అయివున్నదాయని అనుమానాలూ దురభిప్రాయాలతో వున్న కమ్యూనిస్టులలోనీ, అతివాదశక్తులలోనీ [illegible] ఆలోచించే వారిలో అవి విశ్వాసం కలిగిస్తాయి. వారిని మనవేపు తెస్తాయి.

అయినా అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ఐక్యతను కూర్చేటందుకు నూతన ఘటనలను గురించీ, నూతన పంథాగురించి మాట్లాడినప్పుడు ఇతరేతరములయిన ఎన్నెన్నో విషయాలు మన దృష్టిలో వున్నాయి.

ఒకటి, 1943 లో కమ్యూనిస్టు ఇంటర్నేషనలును రద్దుపరచినప్పుడు కొన్ని లక్షణాలు ఉద్భూతమవుతున్నట్లు గుర్తించబడ్డాయి. అవి ఈ నాటికి పరిణతిపొందాయి. ఇటీవలి కాలంలో విస్పష్టరూపం ధరించాయి.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ప్రారంభం అయిననాటికన్న కమ్యూనిస్టుపార్టీలు బలపడ్డాయి. పరిణతిని పొందాయి. వాని సమస్యలు బహు సంక్లిష్టం అయాయి. వానిని ఆయా దేశాల నిర్దిష్ట లక్షణాలూ, పరిస్థితులలోనే నిర్వహించాలి. అందుచేత ప్రపంచ కేంద్ర నిర్మాణం ద్వారా వానికి మార్గం చూపబోవడం ఉచితమూకాదు. సాధ్యమూకాదు. ఆ దృష్టితోనే ఆనాడు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ రద్దుచేయబడింది.

ఈ నాడు అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ ఐక్యత నిర్మాణ కేంద్ర రూపం తీసుకోవాలనేసమస్యేలేదు. అవిధంగా ఎవరూ చెప్పటములేదు. ప్రపంచ ఉద్యమంలో స్వతంత్రములూ, సమానములూ అయిన వివిధ దేశీయ కమ్యూనిస్టుపార్టీ యూనిట్లుగా సంప్రదించుకొంటూ, ఒప్పందానికి రావడం మీదనే ఐక్యత ఏర్పడగలదు. అలాగే ఏర్పడాలి.

నిర్మాణయుతమయిన అంతర్జాతీయ కేంద్రంగా కమ్యూనిస్టు ఇంటర్నేషనలును రద్దు పరచడానికి గల రాజకీయ కారణాలను అర్థం చేసుకోవడం ముఖ్యం.

కమ్యూనిస్టు ఇంటర్నేషనలును రద్దు పరచడానికి కారణ భూతములయిన లక్షణాలు రెండో ప్రపంచ యుద్ధానంతరం. అందులోనూ గత దశాబ్ది కాలంలో అతి వేగంగా వృద్ధి పొందాయి. ఒక ఏడు గడచినకొద్దీ ఇంకా ఇంకా వేగంగా వృద్ధిపొందుతున్నాయి. అవిషయాన్ని మనం గుర్తించాలి.

ఏదో ఓ కమ్యూనిస్టుపార్టీ చేసిన తప్పులో, అది అనుసరించిన విధానాలో ఈ చిక్కు సమస్యలు ఏర్పడడానికికారణం అనుకోవడం సరికాదు. కమ్యూనిస్టుపార్టీల కార్యక్రమాలూ, [illegible] తమతమ దేశాలలో విస్తరించడమూ, కమ్యూనిస్టులు ప్రజానీకంలో విస్తృతంగా, లోతుగా వేళ్ళు నాటుకోవడమూ, ఇటీవలి వరకూ మూల నినాదాలనూ, పరిష్కార మార్గాలనూ ఇచ్చి ప్రచారం చేసిన అనేక ప్రజాతంత్ర సమస్యలపైనా, జాతీయ సమస్యలపైనా చురుకుగా కదిలి రంగంలోకి దిగవలసి వుండటమూ వలన వచ్చినవే ఇవన్నీ.

ఆ చిక్కు సమస్యల్ని చూసి మనం గర్వించవలసిందే తప్ప విచారం. పశ్చాత్తాపం పొందనక్కరలేదు. వివిధ జాతీయ లక్షణాలూ, పరిస్థితులూ [illegible]టందుకు వీలుగా సర్వసాధారణమూ, విస్పష్టమూ అయిన అంతర్జాతీయ పంథాను రూపొందించడం కొద్దిసంవత్సరాల క్రితంకన్న ఈనాడు చాలా కష్టం. ఫలితంగా దాని పరిష్కారానికి మన ఆలోచనా కార్యపద్ధతి భిన్నంగావుండాలి.

విభిన్న సమస్యలు

రెండోప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం ఎన్నో విజయాలు పొందింది. పురోగమించింది. అనేక దేశాలలో సోషలిజం విజయంపొందింది. ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ ఏర్పడింది. జాతీయ విముక్తి వుద్యమం తుపానులా విశాలఖండాలలో వ్యాప్తి చెందింది. జాతీయాభిమానాన్ని ఆత్మగౌరవ భావాన్ని ఉద్బుద్ధం చేసింది. ఈ పరిణామాలన్నీ రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో కన్న చాలా హెచ్చుగా. జాతీయ సమస్యను జీవితంలోనే ఎంతో గాఢంగా వేళ్ళూను కొనేలా చేసింది. అనేక సంక్లిష్టతలను సృష్టించింది.

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన మన వంటి పెట్టుబడిదారీ దేశాలలో ఈ సంక్లిష్టతలు భాషా సమస్యలూ, తెగల సమస్యలూ తీవ్రతరం కావడంలో ఒకదాని కొకటి మెలికలు పడడంలో కనిపిస్తున్నాయి. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాల మధ్య సరిహద్దుల తగాదాలలో కూడా అవి ప్రతిబింబిస్తున్నాయి.

సోషలిస్టు దేశాలలో అవి వేరొకరూపంలో కనిపిస్తున్నాయి. ఈ నాడు ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ స్వతంత్ర, జాతీయ, సోషలిస్టు రాజ్యాల మధ్య పరస్పర సంబంధాలను పరిష్కారం చేయవలసివుంది. సోవియట్ యూనియన్‌లోని జాతుల సమస్యకన్నా ఇది బహు కష్టమైన సమస్య.

శతాబ్దాలుగా సాగిన వర్గ దోపిడీకి పరిణామంగా, ఆ దోపిడీ పద్ధతి ప్రోత్సాహంతో సాగిన మత, కుల, జాతి వగైరా సంఘర్షణల ఫలితంగా సోషలిజం స్థాపించబడినాక కూడా ఆ వైరుధ్యాల అవశేషాలతో అధికారంచేబట్టిన కమ్యూనిస్టుపార్టీలుకూడా కుస్తీ పట్టవలసి వస్తూంది.

సామ్రాజ్యవాద, తదితర అభివృద్ధి నిరోధక సిద్ధాంతవాదులు ఈ వైరుధ్యాలనుచూసి సంతోషిస్తున్నారు. "మాలాగే వున్నారులే మీరూను..." అని అంటున్నారు. దుర్బుద్ధితో ఆ విధంగా బురదజల్లడాన్ని మనం లెక్కచేయనక్కర్లేదు. ఏమంటే ఈ సంఘర్షణలు సోషలిజంలో కలగలేదు. అంతకుపూర్వపు సమాజాల వారసత్వం అవి. ముఖ్యంగా సామ్రాజ్యవాద కాలపు ప్రభావం అవి.

ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఎక్కడెక్కడ వున్నా ఈ వైరుధ్యాలను పరిష్కరించడంలో సోషలిస్టు వ్యవస్థ ఇప్పటికే ఎన్నో, అపార విజయాలను సంపాదించింది. అది ప్రధాన విషయం. ఆ వైరుధ్యాలను పూర్తిగా తుడిచిపెట్టేటందుకు అవసరమయిన భౌతిక లక్షణాలు సోషలిష్టు వ్యవస్థలోనే వున్నాయని మన పార్టీ 7 వ మహాసభ తీర్మానంలో చెప్పినది సరిగ్గానే వుంది.

అంతశ్శీతాలూ, ఘర్షణలూ ఎన్నివున్నా - ప్రపంచ కమ్యూనిజం యొక్క సోషలిస్టు వ్యవస్థలో జీవిస్తున్న ప్రజల యొక్క ప్రపంచమంతటి శ్రమజీవి ప్రజలయొక్క సౌభ్రాతృత్వం అనేది ఒకటి వుంది. అది దిన దిన ప్రవర్ధమానం అవుతూవుంది. అది అనేక రూపాలలో బహిర్గతం అవుతూంది.

సామ్రాజ్యవాద దానవత్వానికీ, దుర్మార్గాలకూ వ్యతిరేకంగా ప్రపంచ స్వాతంత్ర్యం, సమానత్వంకోసం జరుగుతున్న పోరాటాలకు ఈనాడు వియత్నాం స్ఫూర్తికరం అయిందంటే వూరకనే కాదు.

సోవియట్ రోదసీయాత్రికులు సాధించిన విజయాలను విన్నప్పుడు ప్రతి ఒక్క జాతి, రంగూ, మతమునకూ చెందిన కోట్లాది ప్రజల హృదయాలు గర్వం ప్రేమతో వుప్పొంగుతున్నాయంటే వట్టినేకాదు.

నిజానికి హృదయాలూ, మనస్సులూ ఈవిధంగా సన్నిహితంకావడం చూస్తుంటే సామ్రాజ్యవాదుల గుండెలు జారిపోతున్నాయి. తమ రోజులు దగ్గరపడినట్లు వారికి అనిపిస్తూంది.

రెండోవేపున అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ఐక్యతను కూర్చేటందుకు నిరంతర పోరాటం సాగిస్తున్నా, దానిలోవున్న సంక్లిష్టతలను మనం మరువరాదు.

రాజకీయ అంశం

ఈ సమస్యలో వున్న రాజకీయ అంశం ఇది. అవసరంకొద్దీ తప్పదనే కాక, ఒక సిద్ధాంత సూత్రంగా ప్రతిదేశపు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణరీత్యా స్వతంత్రములని ఈనాడు మార్క్సిజమ్ - లెనినిజమ్ వొప్పుకుంటూంది. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కాలంనాటి పరిస్థితి అదికాదు. 1920 లో జరిగిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 2 వ మహాసభ ఆమోదించిన "కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌కు అనుబంధించుటకు షరతులు" అనే తీర్మానాన్ని వివరిస్తూ లెనిను ఆ పరిస్థితులకు కారణాలు ఏమిటో ఎంతో స్పష్టంగా, విశ్వసించదగినట్లుగా చెప్పారు.

ఆ కాలంలో కూడా లెనిన్ ఒక హెచ్చరిక చేయకపోలేదు. "కమ్యూనిస్టు ఇంటర్నేషనలూ, దాని కార్యవర్గమూ తమ పనిలో వివిధ పార్టీలు ఎంతో వైవిధ్యంగల పరిస్థితులలో పని చేస్తూ పోరాడుతూంటాయనేవిషయాన్ని గుర్తుపుంచుకోవాలి. ప్రపంచ మంతటా వర్తించదగిన నిర్ణయాలను. అటువంటి నిర్ణయాలు తీసుకొనడానికి అవకాశం వున్న సమస్యలమీద మాత్రమే తీసుకోవాలి." [సెలక్టెడ్ వర్క్సు-10 పుట 205-లారెన్స్ విషార్ట్ ప్రచురణ-1946]

ఈనాడు అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం ప్రతి కమ్యూనిస్టుపార్టీ స్వతంత్రతను ఆమోదిస్తూందంటే లెనిను కోరికను నెరవేరుస్తూంది. వానిని ఎంతో భిన్నమైన పరిస్థితులలో ఆచరణలో పెడుతూంది లెనిన్ ఆదేశాలను మనం అతిక్రమించడమూలేదు. అవసరంకొద్దీ దానిని సమర్థించుకొంటూ మన వుద్యమంలో తలెత్తిన సంకోచ కారకములయిన బూర్జువా జాతీయవాద ధోరణులను ప్రమాద రహితములనుగా చూడడమూ లేదు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో మూడు దశాబ్దాలపాటు సోవియట్‌పార్టీది నాయకత్వం. దానిని సోదర కమ్యూనిస్టుపార్టీలు ఇష్టపూర్తిగా గుర్తించాయి ఇదొక చారిత్రక సత్యం. 81 పార్టీల మహాసభ సోవియట్‌పార్టీ ప్రోత్సాహంమీదనే ఆ పాత్ర లక్షణాలను చరిత్రకు అనుగుణంగా సవరించింది. కమ్యూనిజం స్థాపనకై ప్రపంచంలో జరుగుతున్న పోరాటంలో సోవియట్‌పార్టీది అగ్రగామిపాత్రగా వర్ణించబడింది. ఆ విషయంలో కాదనడానికి ఎవరికీ అవకాశంలేదు.

ప్రపంచ మంతటి కమ్యూనిస్టుపార్టీలు అంతకంతకు అధికంగా తమ స్వాతంత్ర్య - సమానతల అనుభూతిని పొందుతున్నాయి అంతర్జాతీయ విధానాలయొక్క తమ బాధ్యతలనూ ఇష్టాపూర్వకంగా స్వేచ్ఛా సమానతలతో రూపొందించిన పార్టీల మధ్య సంబంధాల మర్యాదలనూ అనిగుర్తిస్తున్నాయి.

ప్రతి ఒక్కపార్టీ బాగా పరిణతి పొందింది. చైతన్యవంతం అయింది. స్వీయ బాధ్యతలను గుర్తిస్తూంది. అదే ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమంలో ఐక్యతను సమకూరుస్తుంది. దానికి వేరే అంతర్జాతీయ కేంద్రం అవసరం లేదు.

అంతర్జాతీయ సమాలోచనా సభను సమావేశపరచడంలో కమ్యూనిస్టు పార్టీల స్వేచ్ఛా సమానతలు స్పష్టంగా కనిపించాయి. ఆనాటి రాజకీయ పరిస్థితులలో అటువంటి సమావేశం జరిపితే, ఎటువంటి ఫలితాలు కలుగుతాయో అని తమ సందేహాలు వెలిబుచ్చిన అనేక పార్టీలతో వాదించి నచ్చచెప్పవలసి వచ్చింది.

ఉదాహరణకు, ఇటీవలి మాస్కోసభ [illegible]గాక ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో క్రమపద్ధతిలో ఒక తీర్మానాన్ని ప్రకటించింది. దానిలో వారు అటువంటి భయాలనే వెలిబుచ్చారు. ఇటాలియనుపార్టీ ఇతర సోదర పార్టీలతో దేనికి దానితోనో, కొన్నింటితోనో కలిసి పరస్పరాభిప్రాయాలను వెలిబుచ్చుకోవడంలో ఈ పరిష్కారం వుందన్నారు. ప్రతి ఒక్కపార్టీ స్వతంత్రతనూ, సమానతనూ అన్న తర్వాత ఆ పార్టీల స్థితిని అంగీకరించాలి.

ఈ విషయంలో ఏదో ఒక పార్టీకి భిన్నాభిప్రాయం వున్నదనీ, అందుచేతనే చైనా నాయకత్వం అనుసరిస్తున్న విధానంయెడా, వారి రాజకీయ దృక్పథాలయెడా అంగీకారం చూపుతున్నదనీ అనుకోవడం అనుచితమూ. హానికరమూను.

కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధుల మధ్య ద్విపక్ష, బహుపక్ష సమావేశాల అవసరమూ, దాని విలువా ఇక్కడితో ఆఖరు కాదు. మాస్కో సమావేశ ప్రకటనలో ఈ విషయానికి అనేక ప్రధానకారణాల వలన ప్రాముఖ్యం ఇవ్వబడింది. నూతన అంతర్జాతీయ పరిస్థితులలో అటువంటి సమావేశాల అధిక ప్రాముఖ్యాన్ని మన పార్టీ ముఖ్యంగా గమనించవలసి వుంది. ఏమంటే చాలా పార్టీలు ఇప్పటికే ఆ మార్గాన ప్రయాణం సాగిస్తున్నాయి. కాని మనం ఇంకా నడకలో పడనేలేదు దీనికి చారిత్రక కారణాలువుండే వుండవచ్చును. కాని అది యథార్థం. దానిని గుర్తించాలి. గుర్తించి తదనుగుణంగా వ్యవహరించాలి.

ప్రపంచ విస్తృత మార్గ సూచిక

81 పార్టీలస్టేట్‌మెంటు కూడా అంతకు పూర్వం వచ్చిన అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ పత్రాలవలెనే ప్రపంచ మార్గ సూచికం, ప్రపంచ పరిస్థితులు ఎలావున్నాయో అది తెలుపుతుంది, కమ్యూనిస్టు - వర్కర్స్ పార్టీలను మొత్తంగా తీసుకొని వాని కర్తవ్యాలను చూపిస్తుంది. వివిధ సమస్యలను విజయవంతంగా పరిష్కరించేటందుకు నిర్దిష్టమయిన, నిస్పష్టమయిన అవగాహనకావలసి వున్న సమస్యలనుగా విడివిడిగా విస్పష్టంగా చూపిస్తుంది.

మాస్కో ప్రకటనలో చేసిన వివేచనా, సమాలోచనా. ఆ ప్రకటన చూపిన మార్గాల ఫలితాలూ సరియైనవని ప్రపంచ పరిణామాలూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో సామ్రాజ్యవాద వ్యతిరేక, కమ్యూనిస్టు ప్రజాతంత్ర శక్తులు సాధించిన విజయాలూ స్పష్టం చేశాయి. మాస్కో ప్రకటనలో చెప్పినదానికన్న యథార్థస్థితి ఎంతో వైవిధ్యంతో, ఎంతో విశిష్టమైనదిగా కనిపించింది.

సిద్ధాంత విభేదాలూ అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ఐక్యతగురించే మన పార్టీ 7 వ మహాసభ చేసిన తీర్మానం ఈ విశిష్ట స్థితిని వేలుపెట్టి చూపుతూంది,

కమ్యూనిస్టు, వర్కర్సు పార్టీలు ద్విపక్ష,

(మిగతా 4 వ పేజీలో)

విశ్రాంతి

—రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు

గోరంత దీపం

అవునవును
మనం ఇద్దరం మేష్టార్లం
మనం ఆకారాన్నిబట్టి మానవులం
మనం గురువులమని
రెండడుగుల ఎత్తు ప్రాణాలు
మన కుర్చీల సామీప్యాన్ని
పనిబడి సంపాదించుకుంటున్నాయి
మన కుర్చీలను
వాటి వెనుక
సున్నం మాసిన గోడమీది వాక్యాలను,
సూర్యుణ్ణి
చంద్రుణ్ణి
నింగి నీ-నేలనూ అవ్యక్తంగా చూచినట్లే
చూస్తూ వుంటారు, గోడమీది
అక్షరాలను కూడబలుక్కుంటారు
నీ తలమీది గోడ పలవరించే వాక్యాలు
'గురువును పూజింపు'మని
'చెడును చేయరాదు' అని
నా తలమీది వాక్యాలు -
'ప్రాణికోటిలో కెల్లా
మానవుడుత్తమ జీవి' అని
'సత్యమేవ జయతే.'అని.
'జీవేమ శరద శ్శత'మని
వ్యక్తీకరిస్తూ వుంటాయి
అయితే కావచ్చు ఇదంతా
ఎందుకు చెప్తున్నా నంటావ్
అదే - నిన్నటి సంగతి
నేను భావి పౌరులకు
చెప్తున్న కథానికం విని
నివు నవ్వి నప్పటి ప్రస్తావన -
అదే - అదే దీనికిఅన
నిజమే -
నేను పులి మేక కథనే
నిన్న చెప్తూవుంది
ఎప్పుడూ అలాంటి కథలే
చెప్తూ వుంటూ ఉంది.
అంతకుమించి మరోకథ
ఇంతవరకూ నాకురాదని నవ్వుతుంటావ్
అలాగే అనుకుందాం క్షణం
అయితే మేష్టారుగారూ!
అనవరతం మీరు వల్లించే కథేమిటి?
రాజూరాణీల గురించేకదూ!
కాకపోతే తారీకులు మార్పు
యుగాల శకాల మార్పు
వాహనాలు, ఆయుధాలు మార్పు
సింహం అని చెప్పినా దానిని
మృగరాజని పదేపదే చెప్తుంటావ్
ఎందుకని అలా చెప్తావ్
ఆ రాజు రాణీల నెందుకలా
ఆ పసి మెదడుమీద గుచ్చుతావ్
నీ తత్వమే అంత...కాదా?
మనం రెండుమూర్లు పులిజూదం
ఆడాం - గుర్తుందా?
అప్పుడు ప్రతిసారీ
నీవు పులులై ఆడావ్
ప్రతిసారీ నావి మేకలు
ఆటలోనూ, అవనిలోనూ
పులిది దురాక్రమణచేసే ప్రవృత్తి
కాలు కదిల్చినా అదే భావం దానిది
కన్ను కదల్చినా అదేభావం దానిది
అందువల్లే దానికి కోరలు
చురకత్తులవంటి గోరులూ
కాని మేకలో!
(మేకవంటి కోటానుకోట్ల మనుజులో)
తమని తాము రక్షించుకోవడానికే
మున్నూటరవైయ్యారు రోజులు
ఎడతెగని పోరాటం చేస్తయ్
మేకలకు కొమ్ములున్నా
అవి గొంతుల్ని చీల్చటానికి కాదు
గిట్టలున్నా అవి
గుండెల్ని పగలత్రొక్కటానికి కాదు
ఆత్మరక్షణకోసం
జీవించే అధికారం ప్రతి ప్రాణికి ఉంది
'జీవేమ శరదశ్శతం'
అందుకని ఆ కథలు చెప్తాను
"బలాబల" సంఘర్షణలో
బలి అయ్యే జీవుల చరితను
సూచించే కథ చెప్తాను
విముక్తి పోరాటం చూపే
వలనెత్తిన పావురాల కథ
నా వచించు కథలూ, పాఠాల్
ఈ నిజానికే భాష్యాల్
అయితే నీ రాజారాణీ
కథకే భాష్యం చెప్తావ్
ప్రజల గుండె రక్తం దోచి
అమ్ముకొన్న సౌఖ్యం వారిది
నియంతృత్వ భీకరజ్వాలలు
హింసా నరకోద్భృత్య జ్వాలలు
కామాటం, కత్తుల పూజ
నెత్తుటి స్నానాలే ఆ కథ
విన్నావా! మనమిద్దరమూ
మేష్టార్లమే అయినా - ఇదుగో
ఈ వ్యత్యాసం వుంది
నీ అంతర్యం భిన్నమేనని
వ్యాఖ్యానం చేస్తూవుంది
అందుకనే నిన్నటి ప్రస్తావనలో
నీ వన్నమాట వచ్చింది
"మేష్టార్లకు పాఠశాల పెడితే చా"లని
నీ వన్నమాట వచ్చింది.
రాత్రి నాకో స్వప్నం
పంతుళ్ళకై పాఠశాల పెట్టారు
మనం యిద్దరం ఆ పాఠశాలకు
వెళ్ళటం - (చేతులు చేతులు పట్టుకొనే)
పాఠం చదువుకొనడానికి నీవు
ఎగ్జామినర్‌గా నేనూ....
రాత్రి నాకీ స్వప్నం
ఇంతే! అది - గోరంత దీపం!
ఇది నిజం మేష్టారూ!
'సత్యమేవ జయతే'

—శ్రీ సానికొమ్ము కృష్ణారెడ్డి

విశాలాంధ్ర

ఆనందపథం

శ్రీ సోమసుందర్

లెండి లెండి నరులారా, లెండీ, లెండీ!
కండపుష్టి పెంచి ధీర వరులై రండీ!

దారిద్ర్యం పరమ దుఃఖ కారకమండి -
సర్వపాపముల కీడుల హేతువదే సుండీ!

అజ్ఞానం మూఢత్వం కదలలేని మొద్దూ,
అందుచేతనే దేశం పడిపోయిన ఎద్దూ.

అందరేకమై వగపుల తొలగించండి
గ్రామ లక్ష్మి కంటి నీరు తుడువగ రండీ!

అందమైన పల్లెపట్టు లాడ పడుచులే,
కల్మషాన మనసు వింపి కలచబోకండి!

ఊరి ప్రక్కనున్న ఏటి గట్టు నందరూ
దిట్టమైన సేతువుగా నిర్మించండీ!

అందరమూ అందరికై పాటు పడినచో
అందరమూ అందలమే ఎక్కగలమురా!

అందరమూ అందరికై పాట పాడగా
బృందావన బృందగానమై తనరునురా!

ఆనందం అధికముగా పండించుటకై -
మంచి కాంతి గుండె గుండె వెలిగించుటకై

అందరికీ ఆరోగ్యం పంచుట కొరకై
అందరికీ సంకేతం అమరించుటకై

లెండి లెండి నరులారా లెండీ లెండీ!
వెండి కొండ దిగి ఈశ్వరు డొస్తాడండీ!

భుజం భుజం కలిపినచో మంచి బాటరా,
గొంతు గొంతు కలిపినచో మంచి పాటరా,

మంచి మనసులున్న చోటె పూలతోటరా,
సంతోష స్వాంతములో శాంతి వెలయురా,

లెండీ సోదరులారా, లెండీ మదకరులారా,
లెండీ నవయువులారా, లేచి రండొహో!!

ఉత్తమ చికిత్స

ఏ కారణము చేతనైనా దాంపత్య సౌఖ్యము అనుభవించలేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ములను సంప్రతించండి.

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు,
N.D., F.N.F.U (Ceylon) R.A.M.P
సెక్సు స్పెషలిస్టు, (పూర్ణా నిక్సర్సు వద్ద)
గాంధీనగరం - విజయవాడ - 3.

నారసింహ లేహ్యం

బంగారు వంటిది, మేహము, నిస్త్రాణ నిస్సత్తువను హరించి బలమును, రక్తవృద్ధిని కలిగించును. 20 రు. డబ్బీరు. 3-50.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 రు. డబ్బీ రు. 1-25, పోస్టేజి రు. 1-25 మా క్యాటలాగు, క్యాలండరు ఉచితము.
పి.సి.వి. అండ్ కో., ఆయుర్వేదసమాజం
పెరిదేపి, నెల్లూరుజిల్లా.



సోల్ సెల్లింగ్ ఏజంట్సు:
నాగి సేల్సు కార్పొరేషను,
177, జగన్నాథ్ శంకర్ సేఠ్‌రోడ్, బొంబాయి-[illegible]



ఎన్నో మైళ్లు
సునాయాసంగా...

ఇసుకరోడ్లమీద, కంకరరోడ్లమీద చదునురోడ్లమీద, ఎలాంటి రోడ మీదైనా సునాయాసంగాపరుగెత్తే విధంగా పెలికాన్ తయారైంది.

ఒక అట్లాస్ ఉత్పత్తి

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సోనేపట్ - ఢిల్లీ సమీపమున

[illegible]

కమ్యూనిస్టుపార్టీల సరిసమాన హోదా

అభిప్రాయభేదాలకు వెలిపెట్టే సమస్యేలేదు

[3 వ పేజీ తరువాయి]

బహుపక్ష సమావేశాలలో తమ అభిప్రాయాలనూ, అనుభవాలనూ ఒకరికొకరు తెలుసుకోవలసిన అవసరమూ, దాని ప్రాధాన్యతా ఈ విశిష్ట స్థితికి సంబంధించినదే.

ఉదాహరణకు గాను జాతీయ ప్రజాతంత్రాన్ని తీసుకుందాం. ఈ విషయంపై మన పార్టీ సుదీర్ఘమైన చర్చజరిపింది. అది 7వ పార్టీ మహాసభలో దానిని ముగించి, ఒక నిర్ణయానికి వచ్చింది. ఆ చర్చ ప్రాతిపదికమీద మన పార్టీ కార్యక్రమంలో కొన్ని విస్పష్టమూ, సుదృఢమూ వైన విధయాలు తీసుకోబడ్డాయి

జాతీయ ప్రజాతంత్రభావనా, దానిని సాధించేపోరాటముయొక్క గతిక్రమమూ పెట్టుబడిదారీ భిన్న పంథా కోసం సాగించే పోరాటమూ అనేవి అవరణకు సంబంధించిన సిద్ధాంత విషయక సమస్యలు మాత్రమేకావనిచర్చలలో స్పష్టమయింది.

ప్రజాపోరాటాలు ఏ డిమాండ్లపై నడిపించాలో నిర్దిష్టంగా రూపొందించడమూ, అటువంటి పోరాటాలలో అనుసరించవలసిన ఎత్తుగడలను రూపొందించడమూ, మన దేశంలో విస్తృత ప్రాతిపదిక మీదజాతీయప్రజాతంత్ర సంఘటనను నిర్మించేటందుకుప్రజాపోరాటాలను సమాయత్త పరచే బాధ్యత గురించి ఎంతో పరిజ్ఞానం కలిగిస్తున్నాయి. జాతీయ ప్రజాతంత్రం గురించీ, పెట్టుబడిదారీ భిన్న పంథా గురించీ మనకు సరియైన అవగాహన వుంటే కూడా సోషలిజంవైపు ప్రజలు పురోగమించేటప్పుడు తలయెత్తే వివిధ రాజ్యాంగ రూపాలనూ, తాత్కాలిక మైత్రులనూ ఊహించగలుగుతాము. వాని కోసం పనిచేయగలుగుతాము.

శాంతియుత పరివర్తనం

భారతదేశంలో శాంతియుత పరివర్తనకు అవకాశం వున్నదని మన పార్టీ అంగీకరించింది. జాతీయ ప్రజాతంత్ర సంఘటనను నిర్మించడంలో మనకున్న నేర్పూ, పొందగల విజయమూ మీద అది ఎక్కువగా ఆధారపడి వుంటుంది.

కాని ఇంతవరకు సింహళం, బర్మాలలోని పార్టీలతోగాని, అరబ్బు దేశాల పార్టీలతో గాని మన అనుభవాలూ, అభిప్రాయాలూ కూడ బలుక్కునేటందుకు కనీస ప్రయత్నంకూడా చేయలేదు. ఆ విధంగా అభిప్రాయాలను వినిమయం చేసుకోవడం వలన మనకూ, వారికీకూడ ఎంతోలాభమని చెప్పటానికి పెద్దసాక్ష్యమూ, వాదనలూ అవసరం లేదు.

అలాచేస్తే పెట్టుబడిదారీ భిన్న అభివృద్ధి పంథా గురించీ, జాతీయ ప్రజాతంత్రపోరాటపు గతిక్రమం గురించీ 81 పార్టీల ప్రకటనలో చెప్పినదానికంటె ఎక్కువ పరిజ్ఞానం మనకూ వారికీకూడా కలుగుతుంది.

పెట్టుబడిదారీ భిన్న అభివృద్ధి పంథాకూ జాతీయ ప్రజాతంత్రానికీ సంబంధించిన సమస్యలను వివరించడానికీ, సుసంపన్నం చేయడానికి ఆ అవసరం వున్న కమ్యూనిస్టు పార్టీలే చొరవ తీసుకొని ద్విపక్ష, బహుపక్ష, సమావేశాలను జరుపుకోవాలి. ఆ విషయమై బాధ్యత ప్రధానంగా ఆ పార్టీలదే. పైగా ఆ సమస్యలపై వారికి ప్రత్యక్షానుభవంవుంటుంది గనుక ఆ విషయాన్ని వారే పరిపుష్టం చేయగలుగుతారు.

అది జరిగితే ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ ఈ సమస్యను మరింత నిష్పష్టమూ విస్తృతమూనైన విధంగా పరిశీలించగలుగుతుంది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం యొక్క సామాన్య కర్తవ్యాలలో దానిని ఇముడ్చగలుగుతుంది.

81 పార్టీల ప్రకటనలోని అనేక ఇతర సమస్యల విషయంకూడా ఇంతే.

తమ సర్వసామాన్య సమస్యల గూర్చి చర్చించి తమ విధానాలను రూపొందించుకొనేటందుకు దక్షిణ అమెరికా దేశాల కమ్యూనిస్టు పార్టీలు అప్పుడే ప్రాంతీయ సమావేశాలను ఏర్పరచుకొంటున్నాయి.

పశ్చిమ యూరపు దేశాల కమ్యూనిస్టు పార్టీలు త్వరలోనే ఒక సమావేశం జరుపనున్నాయి. నిరాయుధీకరణ, పశ్చిమ జర్మనీపై ఏకీకరణ, ఉమ్మడి మార్కెట్‌కు వ్యతిరేకంగా పోరాటమూ మొదలయిన సమస్యలను వారు దానిలో చర్చిస్తారు.

దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు కొన్ని ప్రత్యేక సమస్యలున్నాయి. ఈ ప్రాంతంలో బ్రిటిష్, అమెరికను సైనిక జోక్యం విస్తరిస్తుండడాన్ని ప్రతిఘటిస్తూ సాగుతున్న పోరాటాలలో ఆ ప్రాంత కమ్యూనిస్టు పార్టీలతోపాటు ఆస్ట్రేలియను కమ్యూనిస్టు పార్టీ కూడా శ్రద్ధచూపిస్తుంది.

సోషలిస్టు దేశాలు తమలో తాము ఆర్థికంగా సహకరించుకోవడమూ, శ్రమ విభజన జరుపుకోవడమూ ఫలితంగా ఏర్పడిన సమస్యల ప్రసక్తి మన పార్టీ 7 వ మహాసభ తీర్మానంలో వచ్చింది. సోషలిస్టు దేశాలలో ధరలను నిర్ణయించడం గురించి, లాభాల గురించి, ఉత్పాదక సాధనాలు సమాజం ఆధీనంలో వుండగా వ్యక్తులను ఉత్సాహపరిచేటందుకు ఇచ్చే బోనస్సులను గురించీ తదితరములను గురించీ బోలెడన్ని సమస్యలున్నాయి. వానిమీద సోషలిస్టు దేశాలలో ఎంతో చర్చ జరుగుతూంది. ఆయారంగాలలో నూతన విధానాలను రూపొందిస్తున్నారు.

అటువంటి సమస్యలను సమగ్రంగా, నిర్దిష్టంగా, సంతృప్తికరంగా పరిశీలించగలమనీ, తత్ఫలితంగా సమగ్రమూ, స్పష్టమూ, ఉపయుక్తములూనైన నిర్ణయాలకు అంతర్జాతీయ సమావేశం రాగలుగుతుందనే అభిప్రాయంతో మాస్కో సమావేశ ప్రకటన ద్విపక్ష, బహుపక్ష సమావేశాలు జరపాలనే ప్రతిపాదనచేసింది.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమాలోచనలకు ద్విపక్ష, బహుపక్ష సమావేశాలు ప్రత్యామ్నాయంకావు, కాజాలవు. వానికి సన్నాహకాలూ, సహాయకాలూ మాత్రమే. ఈ విషయాన్ని మాస్కో ప్రకటన అనుమానానికి, సందేహానికి తావులేకుండా విస్పష్టంగా తెలియ పరచింది.

ఈ సందర్భాలన్నింటినీ గుర్తులో పెట్టుకొని సోదర పార్టీల ప్రతినిధుల మధ్య చర్చలూ, సంప్రదింపులూ సదవగాహనే సముచితమని మాస్కో ప్రకటన తెలిపింది. అది న్యాయమైనదేకూడా. విభేదాలను బహిరంగంగా వ్యక్తీకరించరాదు. "వానిని పరిష్కరించుకొనేటందుకు సాగించే చర్చలు వాగ్వివాదాలరూపం తీసుకోరాదు." అవి సుహృద్భావ పద్ధతిలో జరగవు. సోదర పార్టీలకు అవమానకరంగా తయారవుతాయి." మనపార్టీ 7 వ మహాసభకూడా ఇదే అభిప్రాయపడింది.

ఏదో ఒక పార్టీని బహిష్కరించేటందుకై ప్రపంచపార్టీల సమావేశం జరపడం - అది ప్రశ్నించదగు ఒకటి. ప్రతిపార్టీ మిగిలిన వానితో సమానమూ, స్వతంత్రమూనది ఒప్పుకొన్నాక, ఏది ఏపని చేసినా ఇచ్ఛాపూర్వకంగానే చేస్తున్నట్లు అనుకొన్నాక, ఏ పార్టీ మరొకపార్టీ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదని అంగీకరించాక అటువంటి ప్రశ్న వింతగా రావలసిన పనిలేదు.

బహిష్కరించే సమస్యలేదు

ప్రపంచ సమావేశానికి హాజరు కావడమూ, కాకపోవడమూ, ఆయాపార్టీల ఇష్టాయిష్టాల మీద ఆధారపడివుంది. అందుచేత సమావేశంలో పాల్గొనడానికి ఏపార్టీయేనా నిరాకరించవచ్చు. ఆ పార్టీని బహిష్కరించే సమస్యలేదు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన విభేదాలను అధిగమించేటందుకూ, ఆ ఉద్యమంతో సమన్వయభావమూ, సమైక్యతా సమకూర్చేటందుకూ పరిశ్రమ మాస్కో ప్రకటనలోని ప్రతి మాటలోనూ కనిపిస్తుంది.

ఏవో కొన్ని పార్టీలు కలిసి ఒక పార్టీని వెలిపెట్టాలనే ఆలోచనే మాస్కో ప్రకటన సహించలేదు. అసలు అదిదాని ప్రధాన దృక్పధానికే విరుద్ధం. అందుచేత ప్రపంచ సమావేశం జరపాలనే ప్రతిపాదన మరింత ద్వేషాలకు కలిగిస్తుందనీ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోమరింత ఘర్షణను పెంచుతుందనీ భయపడే పనిలేదు.

తన అభిప్రాయాలను ఎదుట పెట్టేటందుకూ తన అభిప్రాయభేదాలను గురించి ఇతరులతో చర్చించేటందుకూ అయినా సమావేశానికి హాజరుకాకపోవడం ఏ పార్టీకీ వుచితం కాదు. స్వేచ్ఛా సమానతలతో సహకారంతో చర్చించేదానికి బదులు ఆ పార్టీ విభిన్న కమ్యూనిస్టుపార్టీల మధ్య భేదాలు కల్పించడానికి ప్రయత్నిస్తేనూ పార్టీలోపలనే చీలికలు తేవడానికి ప్రయత్నిస్తేనూ అటువంటి పనిని తన ప్రజలూ ఇతరదేశాల ప్రజలయెడ ఏమాత్రం బాధ్యత గల కమ్యూనిస్టుపార్టీ అయినా సహించలేదు.

ఇది నీతికి, న్యాయానికి మాత్రమే సంబంధించిన సమస్యకాదు. అంతర్జాతీయ శ్రామికవర్గం, ప్రపంచ సామ్రాజ్యవాదంతోనూ, అభివృద్ధి నిరోధకులతోనూ పోరాడుతున్న ప్రజలను సమైక్యపరచే చరిత్ర నిర్దిష్టమయిన కర్తవ్యము యెడ అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమానికి గల బాధ్యతకు సంబంధించిన సమస్య ఇది.

తన ఐక్యతను కూల్చుకొని, తనలో వున్న వివిధ జాతీయ పార్టీలను విచ్ఛిన్నం చేస్తూ ప్రపంచ మందంతటా వున్న విప్లవకర అభివృద్ధికర వుద్యమాలను భగ్నం చేసేట్లుంటే అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం తనకు పట్టనట్లు వూరకే చూస్తూ ఊరుకోలేదు.

సంపూర్ణమైన సమాన, స్వాతంత్ర్య, సోదర భావంతో ఒక అంతర్జాతీయ కార్యవిధానాన్ని రూపొందించేటందుకు అంతర్జాతీయ కమ్యూనిస్టుసమావేశాన్ని జరపడం అనేది ఒకహక్కుగాభావించడంకన్న దానిని ప్రపంచంలోని కమ్యూనిస్టుపార్టీ లన్నింటి ఉమ్మడి బాధ్యతగా భావించాలి. ఎవ్వరయినా తమహక్కులను వదలుకోవచ్చు. గాని తమలో ఒకరు చాల మొండిగా వ్యవహరిస్తున్నారని తమ బాధ్యతలను ఎవ్వరూ వదలుకోలేరు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ ఐక్యతయొక్క నిర్మాణ రూపాలు అప్పటప్పటికి మారుతూ వుంటాయి. మారాలి కూడాను. అందులో సందేహంలేదు. అయితే అటువంటి ఐక్యత అవసరమనేది మార్క్సిజం-లెనినిజం యొక్క అతి ప్రాథమికమూ, అనుల్లంఘనీయమూ అయిన సూత్రం. ఆ వుద్యమంలోని వేర్వేరు పార్టీలు తాము ఎంత స్వతంత్రములూ, సమానములూ అయినా అంతర్జాతీయ ఐక్యత ఏదో విధంగా ఏ దశలోనూ కూడ ఏదో ఒక రూపంలో వుండవలసిందే.

ఏదో ఒక రూపం లేకుండా వట్టి ఐక్యతను గురించి చెప్పడం దేహాన్ని వదలి ఆత్మను గురించి మాట్లాడడం వంటిది. ఒక నిర్దిష్టమయిన పరిస్థితికి అనుగుణములయిన పద్ధతులనూ, విధానాలనూ గురించి ఒక ప్రపంచ సమావేశంలో చర్చించవచ్చు. ఒక నిర్ణయానికి రావచ్చు. అయితే దానికోసం ఎవ్వరయినా పట్టుదలతో ప్రయత్నం చేయవలసి వుంటుంది. అలా చేయక పోవడం శ్రామికవర్గ అంతర్జాతీయతను విసర్జించడమే.

ఇటీవలం కొద్దిమాసాలుగా ఆంగ్లో - అమెరికను - పశ్చిమ జర్మను సామ్రాజ్యవాదులు తమ కక్షకోరు చర్యలను అంతకంతకు తీవ్రం చేస్తున్నారు. చైనా నాయకుల ప్రకటనలు చాల విదారకరమైన పరిస్థితులను కలిగిస్తున్నాయి ఈ స్థితిలో ప్రపంచ సమావేశాన్ని జరిపే ప్రయత్నాలను మరింత శ్రద్ధతో సాగించాలేగాని జాగువిడువరాదు.

మన బాధ్యత మరింత కష్టమూ, క్లిష్టమూ అయింది. ఇప్పుడు సంప్రదింపులు ఎక్కువకావాలి. ఓర్పు ఎక్కువగా చూపాలి. ప్రతి అడుగూ, ప్రతి పనీ చూసిచూసి, తూచితూచివెయ్యాలి. ఎంతో పట్టుదలా, ఓర్పూ అవసరం.

ఈసమస్య మూలంలోకిపోయి పరిశీలిస్తే ఇదివరకటికన్న యీనాడు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యతను నెలకొల్పడం సులభమని గ్రహించగలం.

అనేక దేశాలలో అనేక రంగాలలో కమ్యూనిజం విజయవంతం అయింది. పెట్టుబడిదారీ ప్రపంచంలో ఇదివరకు ఏనాడూకన్న నేడు కమ్యూనిజమూ, శ్రామికవర్గోద్యమమూ చాలా బలంగా వున్నాయి, జాతీయ విముక్తి ఉద్యమము వలస విధానానికి గోరీ కట్టేస్తుంది

సామ్రాజ్యవాదులలో సంఘర్షణలు పెరుగుతున్నాయి. అమెరికాలో కూడ శాంతి శక్తులు, వియత్నామ్ దురాక్రమణను నిరోధిస్తున్న శక్తులూ కొద్దినెలల క్రితం వూహించి కూడా వుండనంత విస్తారంగా అభివృద్ధి పొందుతున్నాయి.

గత దశాబ్దిలో ఇండోచైనాలో తిష్ట వేయడానికి ప్రయత్నించిన ఫ్రాన్సు మాదిరిగానే ఈనాడు వియత్నాంలో జోక్యం కల్పించుకొంటున్న అమెరికా కూడ పరాజయం పొందుతుంది.

ప్రపంచ యుద్ధాన్ని నివారించవచ్చు. దానిని నిరోధించాలి. శాంతిని కాపాడవచ్చు. కాపాడి తీరాలి. అమెరికను అభివృద్ధినిరోధకులు అనుసరిస్తున్న ప్రమాదకరమైన కయ్యాలమారితనం ప్రపంచ సోషలిజమూ జాతీయవిముక్తి వుద్యమమూ వుప్పెనలాగ పొంగడంవలన కలిగిన భయానికి చిహ్నంగా భావించవచ్చును. మానవ చరిత్రలో సోషలిజం నిర్ణాయక పాత్రను ధరిస్తుంది, భవిష్యత్తులో అధికాధికంగా ధరించగలదు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ఈ నాడు వచ్చిన అభిప్రాయభేదాలు చాలా తీవ్రమైనవి. దానిలో సందేహం ఏ మాత్రంలేదు అయితే ఎన్నో మెలికలు కలిపిస్తున్నా, కొన్ని సందర్భాలలో ఓటములు కలుగుతున్నా మొత్తం మీద ఆ వుద్యమం అంతకంతకు విజయోన్ముఖంగా సాగుతూంది. ఆ ప్రధాన సత్యాన్ని దాచలేము.

అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో ఐక్యత ఏర్పడి తీరుతుంది. అది విజయం పొందడం తథ్యం. ఆ విజయం కోసం మనం నిర్విరామంగా కృషి చేయవలసి వుంది.

న్యూఏజ్, మే 28

ఆకాశ రామన్న కాంతారావు. నాయికలు పంధావలిగా రాజశ్రీ, కళావతి- ఎల్. విజయలక్ష్మి నటిస్తున్న గోకి ప్రొడక్షన్సువారి 'ఆకాశ రామన్న'చిత్రానికి ఇటీవల నాగార్జునసాగర్‌లో వారం రోజులపాటు ఔట్‌డోర్ షూటింగ్ జరిపారు. కాంతారావు ఇందులో ఏడు పాత్రలను ధరిస్తారట. మిగతా నటీనటులు రామకృష్ణ, రాజబాబు, ప్రభాకరరెడ్డి రాజనాల, మీనాకుమారి, గీతాంజలి, వాణిశ్రీ.

ప్రబోధ గేయం:

యువపతాక

కోసూరు పున్నయ్య

భాగవతార్

యువజనమలంతా కదలిరావాలి
యీ పవిత్రమౌ
యువపతాక పై కెగురవేయాలి—
స్వాతంత్ర్యము, శాంతియు గోరే
చక్కని యభ్యుదయపు జెండ!
బాలబాలికల, యువతీయువకులకు
అండదండగా
భవిష్యత్తు నిర్మించేదీ జెండ! ॥యువ॥
చెడుగుడు, ఖోఖో, చెడ్రవట్టి,
బేస్‌బాల్
ఫుట్ బాలాటల
చెడు రక్తము పోనాడగ వాడాలి—
హైజంపూ, పోల్‌జంపు
అరమైలు పరుగులతోడ
కండరములతో నిండిపోవాలి
బలసంపదతో
మేధాశక్తిని పెంపొందించాలి ॥యువ॥
నిరక్షరాస్యత నిర్మూలించాలి
అవినీతి బాపి
అస్పృశ్యతనే అంతం చేయాలి—
కులకక్షల కూలగ ద్రోసి
మతపిచ్చల మాపగజేసి
వైజ్ఞానికముగ ముందడుగేయాలి,
మాతృదేశరక్షణ
పరమావధియని ప్రతిజ్ఞబూనాలి ॥యువ॥
వలస విధానం అంతంచేయాలి
సామ్రాజ్యవాద
యుద్ధపిపాసకు యురిత్రాడేయాలి—
సోషలిజం మన ధ్యేయంబని
సౌభ్రాతృత్వంబున చాటి,
ప్రపంచ శాంతికి దోహద మివ్వాలి
వర్ధిల్లాలని
శాంతి నినాదం జగతిని చాటాలి ॥యువ॥

సంఘర్షణ

(5 వ పేజీ తరువాయి)

ఫ్యామిలీ ఫ్రెండ్-శ్రీధర్"

"నమస్తే."

"ఏమేం కొన్నావ్ సునందా"

"ఇంకా ఇప్పుడే వస్తున్నాను."

"మేం వెడతాం."

"మంచిది."

సునంద శ్రీధర్ ఏడున్నరకు 'మెర్రీ గోరౌండ్'దగ్గరకువచ్చారు. కొంచెం సేపుదాన్ని చూసి, అక్కడి నుండి 'జెయింట్ వీల్' దగ్గరకు వచ్చారు.

"మనమూ ఎందుకెక్క కూడదూ!"

"ఇంత పెద్దవాళ్ళమయ్యాకనా అవి చిన్న పిల్లలకు మాత్రమే."

"అక్కడ కూర్చున్న వాళ్ళందరూ చిన్న పిల్లలేనా"

సునంద తలెత్తి చూసింది ఓ తల్లి తన పిల్లవాడిని పక్కలో కూర్చో పెట్టుకొని కూర్చుంది. ఓ చోట ఇద్దరమ్మాయిలున్నారు అరవైఏళ్ళ ముసలాయన తన స్నేహితుడితో కలసి కూర్చున్నారు.

"నాకు భయం బాబూ నేనురాను."

"నేనుమీతోనేవుంటానుగా, భయందేనికి?"

"అయినా నాకుభయం, కళ్ళు తిరగవచ్చు"

"టికెట్లు తెచ్చేస్తాను, తెమ్మన్నారా?"

"వద్దు బాబూ వద్దు నాకు చాలా భయం"

"మొదట్లో కొంచెం భయంవేసినా తరువాత అంతా సరిపోతుంది. తెమ్మన్నారా?"

సునంద సంశయిస్తూనే ఒప్పుకుంది. శ్రీధర్ టికెట్లు తెచ్చారు. ఇద్దరూ ఖాళీగా ఉన్న బెంచి మీద కూర్చున్నారు

"నాకు భయం వేస్తోంది. ఉయ్యాల పైకివెళ్ళి కిందకు వచ్చేటప్పుడు కళ్ళు తిరుగుతాయేమో అలా అయితే?"

"అప్పుడు నేనుంటానుగా."

"మీరుండి ఏంచేస్తారు?"

"మీకు భయం కలగకుండా చూసుకుంటాను." అని శ్రీధర్ అంటు డగానే చక్రం తిరగ సాగింది. మొదట్లో నెమ్మదిగా తిరిగినా, పోనుపోను వేగాన్ని అందుకుంది. సునందకు కళ్ళు చీకట్లు క్రమ్మాయి. కళ్ళు తిరిగి తను పడిపోతున్నట్టుగా అయింది. చిన్నగా కేకవేసి ఆమె శ్రీధర్ భుజాన్ని గట్టిగా పట్టుకుంది.

"ఓ చిట్టిపాపాయి అంటూ శ్రీధర్ ఆమె భుజంచుట్టూ చెయ్యి పోనిచ్చి సునందను తన వైపుకు లాక్కున్నారు

ఇప్పుడు?" అన్నారు.

సునందకిప్పుడుభయంగాలేదు. కాని భావోద్వేగపువేడికిఆమెశరీరంలోని రక్తవేగం ప్రవహించ సాగింది. ఆమె మోహం అస్తమయ సూర్యుడి కాంతిని సంతరించుకుంది. అబ్బ! అతడి చేతుల్లో ఎంతటి బలం వుంది! చేతడలా గట్టిగా పట్టుకోవడంవల్ల ఆమె భుజాలు నొప్పి పెడుతున్నాయి. అయినా యీ క్షణమే శాశ్వతం కావాలని కోరుకుంది దామె హృదయం.

శ్రీధర్ సునందవైపు తిరిగారు. ఆమెకళ్ళు ఆకాశంలో మెరిసే తారల్లా తళ తళ లాడుతున్నాయి అతని హృదయంలో వెయ్యి జలపాతాలు దూకుతున్నట్లు సముద్రపుహోరు వినపడుతున్నట్టు చప్పుడు వినిపిస్తోంది. దానితో ఏదో పెద్ద ప్రవాహంలో కొట్టుకొనిపోతున్నట్టుఅనిపించిం దతనికి. ఈ క్షణమే చిరకాలం ఉండాలని కోరుకుం దతని హృదయం.

చక్రపు వేగం తగ్గగానే శ్రీధర్ ఆమెను చుట్టిన తన చేతుల్ని తీసేసుకున్నారు.

ఇద్దరూ కిందికి దిగారు. సునంద భుజాలు తడుముకుంది. శ్రీధర్ పట్టుకున్న భుజం ఇంకా నొప్పిగానే ఉంది.

"చాలా భయం వేసిందా, సునందా?"

శ్రీధర్ మొట్టమొదటి సారిగా సునందను పేరు పెట్టి మాట్లాడారు.

"ఊఁ. నేనెంతవద్దన్నా మీరు వినలేదు..."

"ఇప్పుడైయిన పెద్ద ప్రమాదమేమిటి?"

ప్రమాదమా? ఇప్పుడయిన ప్రమాదం చాలదూ? తన హృదయంతో చిన్నపిల్లలు బొమ్మలాడుకునేలా ఆడుకున్నాడే అది చాలదూ? తన హృదయంలో ప్రేమజ్యోతిని వెలిగించాడే!

"మీరు చేసేది ఒకటికాదు బాబూ" సునంద కోపగించుకున్నట్టు అంది.

"నేనేం చేశానిప్పుడు?"

"అబ్బ! మీ చేతుల్లో ఎంత బలముంది! నా చెయ్యి ఇంకా నొప్పి పుడుతోంది."

"పువ్వుని ఎలా పట్టుకోవాలో నాకు తెలియదు అయినా అది దాని చెయ్యి గదాని అయినంత తేలిగ్గా పట్టుకున్నాను."

"ఇప్పుడు మీరు పట్టుకున్నదే తేలిక అంటే మీరు కఠినంగా పట్టుకుంటే ఎలా వుంటుందో చూడాలి?"

"ఇంకోమారు ఊగుదాం రండి. అప్పుడు నేను కఠినంగా పట్టుకుంటే ఎలా ఉంటుందో చూపిస్తాను."

"ఎముకలు విరగ్గొట్టుకోవాలని నాకేం కోరిగ్గా లేదు"

"చాలా నొప్పిగా ఉందా? క్షమించండి."

"అలాగే, ఈ మాటు క్షమిస్తాను" సునంద చిలిపిగా అంది.

"అంటే ఇంకోమారు క్షమించనని అర్థమా?"

"మీరు లాయర్లు. మీతో వాదించలేను నేను."

ఇద్దరూ కొంచెంసేపు మౌనంగానే నడిచారు. శ్రీధర్ ఏదో ఆలోచిస్తున్నట్టు కనపడ్డారు.

"ఏమిటో చాలా ఆలోచిస్తున్నట్టున్నారు?"

"ఏంలేదు మిమ్మల్నో విషయం అడుగుదామనుకుంటున్నాను."

అతడేం అడిగేస్తాడో అని భయపడింది అయినా అతడేం చెప్తాడో నన్న ఉత్సాహం ఓవైపు బాధిస్తోంది.

"ఏమిటది?" భయం, ఉత్సాహంతో అడిగింది సునంద.

"రోమన్ హాలిడేకి వెళ్ళినపుడు మీకు అవమానించాను. జ్ఞాపకముందా?"

"దాన్నంతా ఇప్పుడెందుకు జ్ఞప్తికి తెస్తున్నారు?"

"దానికి బదులు ఇంకో రోజు నాతో రావటానికి ఒప్పుకున్నారు. రేపు 'హాక్ అఫ్ ది వుడ్'కి వెడదామా?"

"ఈరోజు మీతో వచ్చాను గా మళ్ళీ ఎందుకు?"

"ఈరోజు మీ అన్నయ్య బలవంతానికి వచ్చారు."

"రేపు మీ బలవంతానికి రావాలి అంతే"

"అయితే మీకై మీరే నాతో ఒక్కరోజు రాకూడదా?"

ఒక్కరోజేనేమిటి. తన జీవితమంతా అతడితో వెళ్ళటానికే సిద్ధంగా ఉంది సునంద.

"నేను మీతో చాలా మాట్లాడాలి."

"ఇంట్లోనే మాట్లాడవచ్చునే?"

"ఇంట్లో వీలుపడదు. మీ అన్నయ్యా, వదినా, అమ్మా, నాన్నా అందరూ [illegible] ఉంటారు. మీరొక్కరే ఉండగా..."

"అదేమిటిబాబూ అంత రహస్యం? ఇప్పుడు మనిద్దరమే ఉన్నాంగా చెప్పండి"

"ఉహుఁ. ఈరోజు వీల్లేదు నేను రేపే చెప్పాలి"

"అలాగే వస్తాను."

"మీరు ఇష్టపడే వస్తున్నారా? లేకపోతే నా బలవంతం..."

"నేను మొండిదాన్నని ముందుగానేచెప్పాను నా కిష్టం లేకపోతే ఏం చేసినా వచ్చేదాన్ని కాదు".

"రేపు అయిదు గంటలకు మీ యింటికి వస్తాను."

"అలాగే"

తరువాత ఇద్దరూ మాట్లాడకుండానే నడక సాగించారు. శ్రీధర్ ఆమెను ఇంట్లో దిగబెట్టి సీతారాంతో ఓ రెండు నిమిషాలు మాట్లాడి ఇంటికి వెళ్ళిపోయారు.

సునంద మేడ ఎక్కి తన గదిలోకి వెళ్ళి కూర్చుంది. ఎదురుగుండా ఉన్న నిలువుటద్దంలో ఆమెకు తన ప్రతిబింబం కనపడింది

బుగ్గల్లోని ఎరుపు. కళ్ళల్లోని తళ తళలు. పెదవులపై వికసించిన చిరునవ్వు...సునంద ఓ క్షణం తన ప్రతిబింబాన్ని తానే మోహించింది. కాని కొద్ది క్షణాల్లోనే అద్దంలోని మోహిని జీవచ్ఛవమయింది.

బుగ్గల్లోని ఎరుపు మాయమయి బుగ్గలు పాలిపోయాయి నుదుటిమీద స్వేదబిందువులు విరిశాయి. కళ్ళలోని తళతళలు అదృశ్యమయ్యాయి. పెదవులమీది చిరునవ్వు మటుమాయమయింది.

ఆమె హృదయంలో అదోరకమయిన బాధ. మంట. అసంతృప్తి. ఆకాంక్ష బయలుదేరాయి.

నేనిక జీవించలేను. జీవించకూడదు అనుకుంది సునంద. ఆమె మోహం ఉద్రేకంతో ఎర్రబడింది. సునంద ఏదో అవ్యక్త శక్తికి లొంగిపోయి డ్రాయర్ తెరచి అందులో వున్న పళ్ళు కోసే చాకు తీసుకుని గొంతువరకూ తీసుకువెళ్ళింది.

"అత్తయ్యా భోజనానికి లేవండి" అంటూ శేఖర్ తలుపుతట్టాడు. సునంద ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది. ఆమె చేతిలోఉన్న చాకు కిందపడి చప్పుడు చేసింది.

ఆ చప్పుడు సునంద నీ లోకంలోకి తెచ్చి పడవేసింది. తాను ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించిందా? ఎందుకు? తనకేమయింది? తనకు లోటేమిటి తెలిసి చేసిందా ఏమయింది?

సునంద నేలమీద పడిఉన్న చాకును తీసి డ్రాయరులో పెట్టి తలుపు తెరచింది. దమయంతి లోపలికి వచ్చింది.

"ఇంకా బట్టలు మార్చుకోలేదా? ఇది మరీ బావుంది ఇంతసేపూ తలుపు వేసుకుని ఏం చేస్తున్నావేమిటి?" అంది.

"అవును నన్నుచూస్తే మీ కందరికీ అంతే" అంటూ సునంద ఏడవసాగింది.

దమయంతి నిశ్చేష్టురాలయింది. సునంద ఎన్నడూ ఇలా చేసి ఎరుగదు. దమయంతి సునందను ఎన్నోమార్లు ఏడిపించింది. కానీఎన్నడూ సునంద ఇలా ఏడవలేదు. ఎన్నో మార్లు సుందరమ్మగారు కోడలితో "సీతారాంది వెన్న మనస్సు. తొందరగా ఏడ్చేస్తాడు. కానిసునంద అలాకాదు తొందరగా ఏడువరాదు అని చెప్పారు.

అలాంటి సునంద ఇంత చిన్న మాటకే ఇలా ఏడవాలా?

"నన్ను క్షమించండి సునందా. నే నుమీకు ఏడుపు వచ్చేలా ఏమన్నానో నాకు తెలియదు అయినా నన్ను క్షమించండి."

కొంచెంసేపు అయ్యాక సునంద ఏడుపు తగ్గింది. ఏడుపు తగ్గాక దమయంతితో 'మీరు నన్ను ఏమీ అనలేదు. వదినా కాని ఎందుకో ఏడుపువచ్చింది. కాని నేను ఏడిచానని అన్నయ్యతోగాని, అమ్మతోగానిచెప్పకండేం"అంది.

"అలాగే చెప్పనులెండి."

"నిజంగానే చెప్పకండి...నామీద ఒట్టు."

దమయంతి ఒప్పుకుంది. సునంద బట్టలు మార్చుకుని కిందికి వెళ్ళింది.

మర్నాడంతా ఆలోచనలతో సునందకు మనస్సు స్థిమితంగా లేదు.

శ్రీధర్ తనతో చెప్పాలన్న విషయమేమిటి? అందులోనూ తామిద్దరే ఉండే టప్పుడు! అతనేం అడుగుతాడో సునంద ఊహించుకుంది. అతడికి తనేం జవాబు చెప్పాలి? అయినా అతడికి చెప్పకుండా ఆ సమయానికి సరిగ్గా ఎక్కడకైనా వెళ్ళిపోతే ఏం? ఉహుఁ అది పిరికిపంద లక్షణం తప్ప మరింకేమీకాదు. వచ్చినదాన్ని ఎదిరించి ఆ క్షణంలో ఎలాతోస్తే అలాగేచేయటం మంచిది.

[illegible] ఆఖరి పిరియడ్ సునందకు కొంచెం తలనొప్పిగా వుంది. లీవ్ తీసుకొని ఇంటికి వెళ్ళిపోయింది. సీతారాంకూడా కోర్టు నుండి ఇంటికొచ్చారు. శ్రీధర్ తన్ను 'నాక్ అన్ ది వుడ్' కి పిలిచిన విషయం సునంద అన్నయ్యతో చెప్పి "ఆయనతో వెళ్ళనా వద్దా అన్నయ్యా?"

"వెళ్ళు"

సునంద కొంచెం ఆగింది. "అది కాదన్నయ్యా! శ్రీధర్‌తో నన్నింత ధైర్యంగా ఎక్కడికంటే అక్కడికి పంపుతున్నావుగదా రేపు ఏమైనా పొరపాటు జరిగితే?"

"నా చెల్లెలివిషయం నాకు తెలియదా? ఎప్పుడూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయదు"

అన్నయ్యకు తనపై ఉన్న విశ్వాసాన్ని చూసి పొంగి పోయింది సునంద

"నేను మంచిదాన్నే కావచ్చును, కాని శ్రీధర్?"

"అతడి వ్యవహారం నీకన్నా నాకు బాగా తెలుసు. నువ్వు చిన్న పిల్లగా ఉన్నప్పటి నుంచి నా స్నేహితులతో మాట్లాడి చూశావు గదా. వాళ్ళలో ఎవరైనా ఏనాడైనా అసభ్యంగా ప్రవర్తించారా? నీలాంటి అందమైన అమ్మాయితో మాట్లాడుతున్నా......"

"స్నేహితుల్ని ఎంచుకోవటంలో నిన్ను మించినవాళ్ళెవరూ లేరులే అన్నయ్యా!"

"స్నేహితుల సంగతి. బోలెడంతమంది వున్నారు. ఇంట్లోకి మాత్రం కొద్ది మందికే ప్రవేశముంది. శ్రీధర్ చాలా మంచి వాడు."

"అయినా ఈ రోజు అయనతో వెళ్ళటానికి కష్టంలేదన్నయ్యా"

"అయితే నీ యిష్టం. నేనేం బలవంతం చేయను."

"ఏం చెయ్యమన్నావన్నయ్యా"

"నన్నడిగితే వెళ్ళమనే చెప్తాను"

"అలాగేలే వెడతాను" అంటూ సునంద మేడమీదికి వెళ్ళింది ముస్తాబు చేసుకోవటానికి.

రావుగారు సీతారాందమయంతులను ఆక్షేపించేవారు కాదు. సుందరమ్మగారికి మాత్రం సునంద అలా శ్రీధర్‌తో చనువుగా తిరగటం ఇష్టముండేది కాదు. కూతురికి మళ్ళీ పెళ్ళి చేసుకోవాలని ఎంతో ఆశగా ఉన్నా, తామిచ్చిన స్వాతంత్ర్యాన్ని ఆమె దుర్వినియోగం చేసుకుంటుందేమో అన్న భయం ఆమెను వెంటాడుతూనే ఉండేది. ఎంతయినా సునంద యువతి ప్రపంచంలో ఎలాంటి వాళ్ళుంటారో ఎవరికి తెలుసు? శ్రీధర్ మంచి వాడే కావచ్చును అయినా యౌవనంలో ఉన్న స్త్రీ పురుషులు చనువుగా కలిసి తిరిగేటప్పుడు వారిమనోభావాలెలా ఉంటాయో ఎవరు చెప్పగలరు? ఏదైనా చెడ్డ గడియల్లో తమ కోరికలకు బలి అయిపోతే? మాతృ హృదయం అను క్షణమూ కూతురిని గురించే చింతించేది. ఆమె తన భయాన్ని గురించి కొడుకుతో చెప్పినప్పుడు అతడు నవ్వి "నీ కూతురిపైనే నీకు నమ్మకం లేదుటమ్మా?" అన్నాడు.

"ఎంతయినా వయస్సులో వున్నారిద్దరూ. రేపేమైనా అయితే?"

"దాన్ని గురించి నువ్వేం బెంగపెట్టుకోకమ్మా? నువ్వు నన్నెంత నమ్మవచ్చునో శ్రీధర్ని అంతే నమ్మవచ్చు. నేను అతని గురించి ఏమీ తెలుసుకోకుండా సునందను అతనితో తిరగనిచ్చేవాడినా అమ్మా? నా చెల్లెలి బాధ్యతేకదా నాక్కావలసిందేను."

"సరే నీ ఇష్టం ఏమయినా చేసుకో" అన్నారు సుందరమ్మగారు.

సీతారాం ధైర్యంగా చెల్లెల్ని ఆమె మార్గంలో వెళ్ళటానికి ప్రోత్సహించాడు

సునంద తయారు అయి కిందకు వచ్చేలోగా శ్రీధర్ కూడా వచ్చారు, మర్యాదకు శ్రీధర్ సీతారాంని కూడా పిలిచారు సీతారాం వినయంగానే "ఈరోజు మీరు వెళ్ళండి ఇంకోరోజు అందరం కలిసి వెడదాం" అన్నారు

శ్రీధర్ సునందను తీసుకుని బయలుదేరారు. అతడు తన చేతిగడియారంలో టైం చూసి 'అయిదు పావయింది. సినిమా ఆరున్నరకు మొదలవుతుంది. ఏదైనా హోటలుకు వెడదామా?' అన్నారు. సునంద ఒప్పుకుంది.

[illegible] వెళ్ళే బస్సు ఎక్కి ఇద్దరూ ఇంద్రభవన్‌కు వెళ్ళారు 'ఫ్యామిలీ' అని రాసి ఉన్న గదిలోకివెళ్ళి కూర్చున్నారు. శ్రీధర్ తమ వెనకవచ్చిన సర్వర్‌తో టిఫిన్ తీసుకుని రమ్మని చెప్పారు సర్వర్ బయటికి వెళ్ళాడు

"చాలా ఉక్కగా ఉంది కదూ!' సునంద అడిగింది.

"అవును."

శ్రీధర్ చాలా మౌనంగా కూర్చున్నారు సునందే మళ్ళీ అడిగింది. 'నాక్ అన్ ది వుడ్ బావుంటుందటనా?'

"అలా అని ఎవరో అన్నారు."

మళ్ళీ మౌనంవాళ్ళిద్దరి మధ్యా ఆవరించింది. మాట్లాడకుండా ఒకర్నొకరు చూసుకుంటూ కూర్చోవటమెలా? సునందకు ఏం మాట్లాడాలో తెలియలేదు. కిటికీ లోనుండి బయటికి చూస్తూ తనలోనే చెప్పుకుంటున్నట్లు 'చాలా ఉక్క' అంది.

శ్రీధర్ చిరునవ్వు నవ్వుతూ "ఇది రెండో మాటు" అన్నారు.

"ఏవి?"

"చాలా ఉక్కగా ఉందని మీరు చెప్పటం రెండోమాటు."

"మీరిలా మౌనం వహిస్తే నన్నేం చేయమన్నారు?"

శ్రీధర్ ఏమో మాట్లాడటానికి ప్రయత్నించారు. కాని మాట పెగల్లేదు జేబులో చెయ్యి పెట్టి చిన్న చీటీని సునందముందు పెట్టి మొహం తిప్పుకున్నారు. సునంద శ్రీధర్ మొహాన్ని పరీక్షగా చూసింది. శ్రీధర్ తన ముఖం ఆమెకు కనపడనీయకుండా తల తిప్పుకున్నారు సునంద టేబుల్‌మీద ఉన్న కాయితాన్ని చూసింది. వణుకుతున్న చేతులతో ఆ కాయితాన్ని తీసుకుంది. కంపిస్తున్న వేళ్ళతో మడిచిఉన్న కాయితాన్ని విప్పింది. ఆమె కళ్ళు తొందరగా ఆ అక్షరాలమీద పరుగెత్తాయి.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకుంటావా?"

"ఓహో" అంది సునంద ఆమెకళ్ళు చీకట్లు కమ్మాయి తల తిరిగినట్టయింది.

తలుపు తెరుచుకుని సర్వర్ టిఫిన్, నీళ్ళు వాళ్ళముందు పెట్టి వెళ్ళిపోయాడు.

శ్రీధర్ మళ్ళీ సునందవైపు తిరిగినప్పుడు ఆమె ఆ కాయితాన్ని చేతిలో పట్టుకుని శ్రీధర్ మొహాన్నే చూస్తూ కూర్చుంది. కాని ఆమె మొహం మాత్రం వివర్ణ మయింది. శ్రీధర్ ఏమీ జరగనట్టుగానే "టిఫిన్ తీసుకోండి" అన్నారు.

సునంద ఓ రాతి బొమ్మలా కూర్చుంది శ్రీధర్ క్షమాపణ కోరేవాడిలా 'నేను అలా అడగటం మీ కిష్టం లేకపోతే క్షమించండి" అన్నారు

"మీకు నా విషయం పూర్తిగా తెలుసా! నేను విధవను."

"నాకు తెలుసు" అని నిర్లిప్తంగా అన్నారు శ్రీధర్.

"మీకెవరు చెప్పారు?" సునంద ఆశ్చర్యంతో అడిగింది.

"మీ అన్నయ్యే ఓ మాటు చెప్పారు"

"తెలిసి తెలిసి నన్ను పెళ్ళి చేసుకుంటారా?

(ఇంకా వుంది)

గ్రంథసమీక్ష

"జ్ఞాన పంచమి"

(రాష్ట్ర ప్రభుత్వ బహుమతినందిన పుస్తకం)
రచన: గుంటుపల్లి రామకృష్ణమూర్తి
(ఎం. బి. బి. ఎస్.)
వెల: రు. 1-20.
ప్రచురణ:
శ్రీరంగనాథ పబ్లికేషన్సు, కడప,

పంచజ్ఞానేంద్రియాలకు ఇంకొక పేరుగా రచయిత "జ్ఞానపంచమి"ని వాడారు. (జ్ఞానేంద్రియాలు: కన్ను, చెవి, ముక్కు, నాలుక, చర్మం) ఈ ఇంద్రియాలకూ శరీరంలో ఎంత ప్రముఖ స్థానమున్నదీ, అవి పని చేసే పద్ధతీ వాటి నిర్మాణమూ రోగాలు రాకుండా వానిని కాపాడుకోవలసిన అవసరము గురించి ఈ చిన్నపుస్తకంలో రచయిత వివరించారు ఆయా ఇంద్రియాల బొమ్మలు వేయించి ప్రతిచిన్న భాగం కూడా నేరుగా చూపించారు. మొత్తము 82 పుటలున్న ఈ పుస్తకంలో కన్నుకు సంబంధించిన భాగమొక్కటే 27పుటలు తీసుకొంది.

కళ్ళను కాపాడుకోండి

ఈ రచయితే కన్నులపై మరింత వివరంగా వ్రాసిన ఈ పుస్తకమిది. ఈ పుస్తకంలో మరిన్నిబొమ్మలు హెచ్చుగా వున్నాయి. కంటి వ్యాధులు ఎలా వస్తుంటాయో — అవి పారంపర్యంకానీ, సంప్రాప్తం కానీ - వాటి నివారణ మార్గాలేమో చెప్పబడింది ఇది కూడ రంగనాథ పబ్లికేషన్సు వారిదే. వెల రు 1-40 (పుటలు 64)

పంచాయతీ రాజ్య పరిషత్ ప్రచురణలు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య పరిషత్ వారు (1) గ్రామాలకు మంచినీరు [పుటలు 18] (2) కోళ్ళ పెంపకం [illegible] [పుటలు 20] (3) గ్రామీణ నాటకం [పుటలు 29] అను మూడు పుస్తకాలను తమ 10-11-12 వ ప్రచురణలుగా ప్రచురించారు.

మన దేశంలో రోగాలకు ప్రధానమయిన కారణంగా, మంచినీరు సరియైనది వాడకపోవడం అంటే ఆశ్చర్యం కలుగనక్కరలేదు "నీరే ప్రాణాధారము" అని మన నమ్మకం కాని మురికితో కూడిన పక్షంలో ఆ నీరే "ప్రాణహరము"కూడా అవుతుంది. అయితే మన దేశంలో తగిన మంచినీటి వసతులు లేక ఉన్నవాటిని సరైనస్థితిలో వుంచుకొనే జాగ్రత్తలు తీసుకోనందున అనేక వ్యాధులుకారణ మేర్పడుతున్నది. ఈ పుస్తకంలో ఈ విషయాలు పూసగ్రుచ్చినట్లు వివరించబడినవి. జలాధారాలను ఎలా పరిశుభ్రంగావుంచుకోవాలో తెలియచెప్పుతుంది ఈ చిన్నపుస్తకం.

రెండవది కోళ్ళ పెంపకం గురించిన వివరాలను తెలుపుతుంది. శాస్త్రీయపద్ధతులలో వాటి నివాసం ఎలా నిర్మించాలి మేత ఎలా పెట్టాలి అన్నీ విషయాలున్నాయి ఈ పుస్తకాన్ని శ్రీ జె. ఎస్. పండా వ్రాయగా శ్రీ కల్యాణసింగ్ అనువదించారు

మూడవది గ్రామాలలో నాటకాలను ఏర్పాటు చేసే సందర్భంలో తీసుకోవలసిన రకరకాల శిక్షణను గురించి తెలుపుతుంది. దీనిని మిసెస్‌నోరా రిచర్డ్స్ వ్రాయగా శ్రీ కల్యాణసింగ్ అనువదించారు.

ఈ మూడు పుస్తకాలకు కూడ వెల ఉదహరించబడ లేదు

ప్రచురణ:- ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్యపరిషత్ (ప్రచురణ విభాగం) 5-9-32/3 బషీర్‌బాగ్, హైదరాబాద్-29.

—బంకా చిన్న రామప్ప

యువ కథామాల

వెల: రు. 2—0—0
ప్రధాన సంపాదకులు
శ్రీ మాసూనా
ప్రచురణ: ఉత్తరాంధ్ర గ్రంథమాల
విశాఖపట్నం - 2

యువ కథామాలలో వివిధ రచయితలు వ్రాసిన కథలు వున్నాయి ఈ కథలు యిది వరకు కొన్ని పత్రికలలో ప్రచురితాలే.

సాహితీ ప్రపంచంలో యెన్నో చిన్నచిన్న సెలయేళ్ళు కలుస్తుంటాయి. యీ యువ కథా మాలకూడా ఆ కోవకు చెందినదే. రచయితలు తమ కథలను చాలా చక్కగా రచించారు.

ప్రతి కథలో వైవిధ్యాలున్నాయి అందుకే చదవడానికి ముచ్చటగా వుంది.

ఆలుమగల మధ్య అభిప్రాయభేదాలొచ్చిన కారణంగా తండ్రి సోదరుల సంహారంతో కోర్టు కెక్కి మరలా భర్తను పొందలేకపోతానా అన్న అభిప్రాయంతో ఓడిపోయి మరణం పుచ్చుకొన్న పడతికథ.—

అల్లుళ్ళు నౌకర్యంగాలిపడి కుమార్తె వదలిపోయిన యింకొక మామ్మ సంగతి—

ది సిన్స్ ఆఫ్ ది ఫాదర్స్ ఆర్ విజిటెడ్ అపాన్ ది సన్స్ అంటే తల్లిదండ్రులు చేసిన పాపాల బిడ్డలను బాధిస్తాయి అనే లోకోక్తి అసక్తి—

స్వాతంత్ర్య సమరంలో సమిధకావాలనే ఉత్సాహంగా పని చెయ్యాలని ఉవ్విళ్ళూరుతూ స్నేహితుని చెల్లెలు సీతనుకలిసికొని. ప్రేమించి కర్తవ్య నిర్వహణలో/దానిని చిదుమవయ్యాక వని హృదయిందంటి. ప్రేమమూర్తిని పోగొట్టుకుని తిరిగి మన్యం ప్రజలకు అండగానిల్చి స్వాతంత్ర్య రథమునకు బాసట నిలిచిన మహామహుడు అల్లూరి సీతారామరాజు పవిత్ర చరిత్రము—

పవిత్ర ప్రేమికతనాన్నే కోరుకుందనే మరొక కథను—

యౌవనపుపొంగులో తానే అందగత్తెననీ. పెండ్లి చేసుకోబోయే మామను వదలి కనకాల జరిపించే కనకారాజు కరిహార్ని అర్పించి తన్ను తెలుసుకొని ఆత్మహత్య చేసుకున్న పాపమ్మ దాంగాధను—

యీ యువకథామాలలో సంకలనం చెయ్యడం జరిగింది. లోకంలో జరుగుతున్న కొన్ని విషమ సమస్యలను పాఠకుల మనోనేత్రాలకందించిన యువ కథామాల సంకలన కర్తలు అభినందనీయులు.

—సారథి

మనము
మన దేహ

(శరీర ధర్మశా
రచయిత:
డా॥ గాలి బాలసుందరరావు. బి.
వెల: రు. 10 లు
ప్రచురణ: మనసా పబ్లికేష
సర్ త్యాగరాయ రోడ్డు. మద్రాసు-1

ఆధునిక వైద్య విజ్ఞానం తెలు సుబోధకమగునట్లు రచయిత యి కాలు వ్రాశారు.

ఈ పుస్తకం గ్రంథకర్త రచ మొదటిది. రెండవది రోగకాండ కాండ మూడవది.

ఈ పుస్తకం 20 అధ్యాయాలుగా వి బడి వ్రాయబడింది. శరీర శాస్త్రంలో తన పరిశోధనలకు సంబంధించిన విషయ ప్రత్యేకించి జీవకణాన్ని గురించి వివ వ్రాసిన మూడు అధ్యాయాలలోను. సామా పాఠకులకేగాక వైద్యులకుసహితం ప్రయో కరమగు విషయాలు యీ పుస్తకంలో పొ పరచారు. వివిధ శరీర భాగాలకు సంబంధిం సాపోలు కూడా వివరణకుగాను సమకూ ర్చారు.

వైద్యశాస్త్రంతో సంబంధంగల ఇతర శాస్త్రాలనుకూడ ఈ పుస్తకంలో సంక్షిప్తంగా పరిచయం చేయడం ఒక ప్రత్యేకత.

అయినా ప్రఖ్యాత శాస్త్రవేత్త, పరిశోధకుడు డా॥ పావ్లావ్ కనుగొన్న రిఫ్లెక్స్ సిద్ధాంతాన్ని తగినంతగా యీ పుస్తకంలో వివరించలేదు ఈ సిద్ధాంతం ప్రాతిపదికమీదనే గ్యాస్ట్రిక్ జ్యూస్ ఉత్పత్తి అవుతూందని డా॥ పావ్లావ్ నిర్ధారణ చేశారు. దానినే సత్యంగా ప్రమాణంగా స్వీకరించారు,

మానసిక వైద్య శాస్త్రంలో కండిషన్డ్ రిఫ్లెక్స్ సిద్ధాంతానికి గల ప్రత్యేకత దృష్ట్యా, దీనిని సమగ్రంగా వివరించి వుంటే బాగుండేది.

పుస్తకం చివర పారిభాషిక పదాల పట్టిక యిస్తే పాఠకులకు మరింత సహాయకారి వుండేది.

శరీర శాస్త్ర విజ్ఞానం సామాన్యులకు కూడ సుబోధక మగునట్లు సులభమైన భాషలో డాక్టరుగారు యీ పుస్తకం వ్రాశారు డాక్టరు గారి రచన పాఠకుల ఆదరాభిమానాలను పూర్తిగా చూరగొనగలదు.

—శర్మ.

అపరాధి

(నాటకం)
(రెండవ ముద్రణ)
రచన: కొడాలి గోపాలరావు
వెల: రెండు రూపాయలు
ప్రచురణ: ఉదయభాస్కర పబ్లికేషన్సు,
విజయవాడ-1

పాత్రలు పది (ఇద్దరు స్త్రీలు) [illegible] చదువుకుంటున్న రఘు, ఉద్యోగం వెతుక్కుంటున్న విశ్వం (బి. ఏ.) మద్రాసులో దానయ్య ఇంట్లో అద్దె కట్టలేక వుంటూనే వున్నారు జీవితంలో చివరిదినాలు గడపడానికి రామయ్య ఆ ఇంట్లో [illegible] చాడు విశ్వం ఆయనను పోలీసులకు పట్టించాడు. రఘుఅంత వారించినా సంగతి పోలీసు చేతులలోనడిచింది. జానకిరామయ్య తన కూతుర్ని విశ్వంచేతుల్లో పెట్టాడు.

విశ్వం తండ్రి రామశాస్త్రి రాగా సరస్వతి తన బాల్యమిత్రుడు జానకిరామయ్య కూతురని తెలిసి ఆనందసంతోషిస్తారు. విశ్వం-సరస్వతుల మనసుల ప్రేమభావం ఉదయించి పూసింది.

జానకిరామయ్య దానయ్యకు తనకూతురును ఇచ్చే షరతుమీద జైలునుండి దానయ్య దయవల్ల విడిపించబడి చాల ధనంతో వస్తాడు. సరస్వతిని తీసుకపోతాడు.

విశ్వం మనసు చలించింది. ఆకలి - అనేదన - అసూయ - సరస్వతిపట్ల ప్రేమ అన్నీ కలిసి అతన్ని అసహనుడిగా, హంతకుడుగా తయారు చేస్తాయి

సరస్వతి తండ్రిని తిరస్కరించి విశ్వం వద్దకు వచ్చింది. జానకిరామయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. విశ్వందానయ్యను చంపి ధనం దోచుకొన్నాడు. పోలీసు ఇన్‌స్పెక్టరు శేఖర రావు విశ్వాన్ని వెంబడించి అరటకు వస్తాడు. అతను రఘుకు బంధువు విశ్వంహత్య చేశాడనే విషయం తెలిసిపోతుంది. సరస్వతి హృదయం శోకంతో దహించుకుపోతుంది. దానయ్య రామశాస్త్రి అన్నదమ్ములు. అపూర్వంగా బాల్యంలో విడిపోయినవారు ఈరోజు కలుసుకుంటారు. దానయ్య దర్బారసి అనుకున్నారే గాని కత్తిపోటు చంపేది కాదు. గాయ పరచింది. దానయ్య విశ్వానికి ఆస్తి ఇచ్చి ఆదరిస్తారు. సుఖాంతం.

కథనంలో అద్భుతమైన కల్పన వున్నది. పాత్రలు ఆయా పరిస్థితులమీద చక్కగా వాటి అవస్థలను వ్యక్తపరుస్తాయి. ప్రస్తుతం కొడాలివారు నాటక రచనలో ఒక మెజీషియన్ కొయ్యబొమ్మల్ని కొట్టి నడకరించే నేర్పరి. చిరిచాలాలాగా జాగితం రచనాలు కట్టగల దక్షత. అందుకనే ఈ నాటకం రెండవ ముద్రణకు అర్హత పొందింది. విశ్వం హత్యకు పూనుకోవడానికి - అంతకుముందు అతని వ్యక్తిత్వానికి సమన్వయం పూహ కందలేదు.

— మైత్రేయ

సైరాబాను దేవ్ ఆనంద్ నాయకీనాయకులుగా ఆలంకార్‌చిత్రవారు "ప్యార్ మొహబ్బత్" తీస్తున్నారు. ఇటీవలం లతామంగేష్కర్ పాడిన ఒకపాటను సైరా పై చిత్రీకరించారు. 'అందాల రాణి'గా భావింపబడే సైరా. దేవానంద్‌లు నాయకీనాయకులుగా నటించడం ఇదే మొదటి. షకీలా, ప్రేమ్‌నాథ్. దుర్గాఖోటే. హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ అశోక్‌సేన్ మొదలగు వారు తదితర నటులు. సంగీతం: శంకర్-జైకిషన్. పాటలు: శైలేంద్ర-హస్రత్ జైపూరి; దర్శకత్వం: శంకర్ ముఖ.

సాహితీస్రవంతి

సాహిత్యం - సమాజం

కాపా లక్ష్మి
(బి. ఏ. బి. ఇడి.)

సం[illegible]స్కరణకు శక్తివంతమైన [illegible]లో సాహిత్యం ముఖ్యమైనది. [illegible]దేశ [illegible]త్ర చూచినా యీ విషయం [illegible]స్పష్టం[illegible] సా[illegible]ం జాతి మద్దతించి చేస్తుంది. [illegible]గేసి చెప్పుకుంటే ఏ జాతిలో [illegible] సాహిత్యం ఉత్తమ స్థాయిలో [illegible] జాతి. దేశం ఉచ్చస్థితిలో ఉన్నా [illegible]చ్చును.

[illegible]మంలో జరుగుతూన్న అన్యాయాలను. [illegible]యాలను - అది ఏవిధంగానైనా గానీ. [illegible]ప్రైనా గానీ - ఎత్తిచూపి. ఆక్రమనూ, అన్యాయాలనూ బయటపెట్టి - వాని నదర్శ[illegible]లను సహేతుకమైన. అనుసరణీయమైన [illegible]మార్గాలను చూపి - నవ సమాజ[illegible]ణానికి దోహదంచేసి సోపానాలువేస్తుంది. సాహిత్యం.

పద్దెనిమిదో శతాబ్ద ప్రారంభంలో లండన్‌లో 'స్పెక్టేటర్'లో వెలువడిన వ్యాస పరంపర 'సివర్లిరేట్స్' మన వీరేశలింగం గారు వెలువరించిన ప్రహసనాలూ ఇందుకు ఉదాహరణాలు.

అందుకే సమాజానికి సాహిత్యం అద్దం వంటిది.

కవులుగాని రచయితలుగాని తమ వాడిలో జాతిని మేల్కొల్పగలరు. నవశకానికి బాటలు వేయగలరు. ఆ ప్రారంభం ఎలాంటిదైనా గానీ దానికి వెనుకంజలేదు. ఆ బాట ముందుకే తీసుకెళుతుంది.

పాఠకులలో ఒక్కసారిగా విప్లవం తీసుకు రాలేకపోయినా క్రమంగానైనా తెస్తుంది.

కళ కళకోసమేనా — అన్నది ఒక పాత వాదన.

అలాగే సాహిత్యం సాహిత్యంకోసమేనా? దానికి వేరే ప్రయోజనాలు లేవా? అవి

సాహిత్యం పఠిత్ర మానసంలో ఆనంద లహరి నింపటమేకాదు. అతనిని ముందుకు నడిపించే శక్తిని ప్రసాదిస్తుంది.

వ్యక్తిరసతృష్ణను Aesthetic Sense సంతృప్తి పరచటమే కాదు. అతని ఆలోచనలను రేకెత్తించి ప్రగతి పథానికి దారులు వేస్తుంది

చెడును నిరసించి, మంచిని చేపట్టేందుకు అమానుషాల్ని అణచివేసి మానవత్వం విలువ తెలిపేందుకూ, పాటివారితో సమానంగా, ధీమాగా తలపైకెత్తి నిలవగలిగేందుకూ ... వారిని ప్రోత్సహించి, ఉత్సాహపరచి అందుకు తగిన శిక్షణ యిస్తుంది.

అదే సరియైన, నిర్మాణాత్మక మయిన సాహిత్యం.

కావ్యరచన కీర్తి కొరకు, అర్థం కొరకు అన్నది పాతమాట అయింది. కావ్యం విశ్వశ్రేయస్సుకోసం అన్నమాట కవులకు శిరోధార్యం అయింది

[illegible] గతాన్ని గుర్తుచేసుకోడానికి వర్తమానం ఎంచుకోడానికి. భవిష్యత్తును భావించుకోడానికి ఎంతైనా వున్నది.

గతంలో సాహిత్యం తీసుకుంటే అది సామాన్యులకు ఎంత అందుబాటులో వున్నదో తెలుస్తుంది.

అప్పట్లో సాహిత్యము అంటే పాండితీ ప్రకర్షే అనిపిస్తుంది. సంస్కృత పదభూయిష్టమై కఠినమై జటిలపదసమాసాలతో నిండివుండేది భాష. ఈ భాషలోనే రాజమహేంద్రవర రాజు రాజరాజనరేంద్రుని సభాస్థానంలో నన్నయ రెండున్నర పర్వాలు భారతం తెనుగుచేసి ఆంధ్ర సరస్వతికి తొలి నీరాజనం సమర్పించాడు. తేట తెలుగు పదాలలో తేనె లొలుకు జాతీయాలతో తిక్కన పదునైదు పర్వాలు తెనిగించాడు. శైవ వైష్ణవ మతాల వైషమ్యాల దృష్ట్యా అతడు తన కృతిని హరిహరాంకితం చేయటం కవికి సమాజంలో ఎంతటి గురుతర బాధ్యత వున్నదో తెలియజేస్తుందిమనకు.

శేషించిన భారతాన్ని పూరించాడు ఎఱ్ఱాప్రెగడ.

భారతం జాతికే మణిమయదీపం, విశ్వజనీన కావ్యం. మంచీ చెడులకూ, దాని సంఘర్షణలకూ దర్పణమని నాటికీ నేటికీ, తరగని చెరగని నీతిసుధ, భావసంపద.

ఆ తర్వాత ఎన్నో కావ్యాలు దేశి, మార్గ కవితలలో ప్రబంధ ధోరణిలో ॥

ఎన్నో పుస్తకాలు వచ్చాయి. పాండిత్య ప్రకర్షతో. కమనీయ వర్ణనంతో. రమణీయ కల్పనలతో .....

కేవలం కల్పనా కథలు కృత్రిమ రత్నము లావ్య సత్కృత వానిని పుట్టు రత్నములన్నది బలీయమైన నమ్మకం అనాటివారిది. వ్యవహారం కల్పితమైనవి చాలా అరుదు.

అప్పటి సాహిత్యం మానవపువి. సంఘాన్ని దీనవ్వుకుగులా తొలుస్తున్న సమస్యల్ని స్పృశించదలేదు కేవలం రాజులనూ, రాణులనూ. వారి ప్రేమపురాణాలనూ, ప్రకృతివర్ణనలనూ మాత్రమే మనోహరంగా చిత్రించింది కల్పనవిదేము ఆత్మకింపైన శోభనము ఉయ్యాల మందము వు దేగాని కవిత్వం చెప్పలేమన్న భోషణ అనాటిది. కవులు కాలాలకూ కూడా కవిత్వం చెప్పొచ్చు నేటికి నాటికి ఎంత తేడా అనిపించి ఒక నిట్టూర్పు విడుస్తాము మనము యిప్పుడు... ....

కాలం మారి దృక్కోణాలు మారాయి ఒక విధంగా శృంగారానికి మాత్రమే పరిమితమై పోయిన కవితా దర్పణంలో క్రమంగా సంఘ దురాచారాలూ, మూఢవిశ్వాసాలూ అన్యాయాలూ, అక్రమాలూ ప్రతిబింబించ నారంభించాయి.

ఆ మార్పు కోరిన కాలానికి నాంది ప్రస్తావన చేసినవారు యుగపురుషులైన శ్రీ వీరేశలింగం పంతులుగారు.

"మనమంతా బావినలం గామగలం పీనుగులం" అంటూ ఘోషిస్తుంది స్త్రీ హృదయం అనాడు. అంటరానితనం స్వైర విహారం చేస్తోంది.

బాలుల దూరని కొరడని, చీమలు దూరని చిట్టడవిలా అన్యాయాంతో, అక్రమాలతో అస్పృశ్యత. స్త్రీ విద్య. బాల్య వివాహాలు. వేశ్యావృత్తి. విధవల దయనీయస్థితి లాంటి సమస్యా కంటకాలతో నిండివున్న సమాజంలో అకుంఠిత విశ్వాసం, దీక్ష. ఆ పరిస్థితి దారి చేయాలన్న ప్రగాఢకాంక్షలనే పరికరాలతో వీరు విటవిలా విక్రమించారు వీరేశలింగంగారు. తగినంత అర్థబలం. అంగబలం లేకున్నా ఆయన ముందుకు చొచ్చుకు పోయారు తెలుగు హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు.

ఆయన సృష్టించిన సాహిత్యం అప్పటి సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. సాహిత్యంలో ఆయన చేసినన్ని ప్రక్రియలను ఎవరూ చేయలేదు నారికేళ పాకంలాంటి గ్రాంధిక భాష నుండి త్రిదిక దిగివచ్చి వాడుక భాషలోనే ఆయన తనకృషి కొనసాగించారు.

ఆయన ప్రయత్నాల ఫలితంగా బాల్యవివాహాలు తగ్గాయి. విధవలు వివాహాలు చేసుకున్నారు. స్త్రీ విద్యకు అంకురార్పణ జరిగింది. మౌఢ్యమూ, దౌష్ట్యమూ అయిన పురుషాధిక్యానికి అడ్డుకట్ట పడింది.

ఏ వైపు చూసినా కృతకమైన గ్రాంధిక భాష వినిపిస్తున్న ఆ రోజులలో వ్యావహారిక భాషకోసం విప్లవం లేవనెత్తి క్రమేణా సాధించారు శ్రీ గిడుగు రామమూర్తిగారు.

శ్రీ గురజాడ అప్పారావుగారు తమ సరళమైన వ్యావహారిక భాషాశైలిలో ప్రజలలో భావవిప్లవం లేవనెత్తారు. 'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ ఆయన ఆలాపించిన గేయాలు ఆంధ్రజాతి నుర్రూతలూగించాయి. ఆయన 'ముత్యాల సరాలు'లోని సూచనం, తియదనం, నిరాడంబరత్వం... కొత్తదనం ..అందరినీ ఆకట్టుకొన్నాయి. వారి 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' ఏతిరలనే కంటతడి పెట్టించింది. 'కన్యాశుల్కం' ఆంధ్రసాహితీసు తల్లికి ఒక అలంకారం. నీటికొంచి తామరి అనిపించే నాటకం

ఇప్పటికి సాహిత్య ప్రక్రియలు చాలా పరకు సరసమైన భాషలోనికి వచ్చాయి. బలమైన భావం. ప్రూహంలో ఛాందసాల్ని వ్యతిరేకిస్తూ, నవ్యతకు నీరాజనమిస్తూ ..పదకవిత ఆవిర్భవించింది. దేశభక్తిని మదించి నిర్మించి తేసింది. శ్రీ శ్రీ మహాప్రస్థానం ప్రకటించిందెలా విమోహర ప్రచండ ఘోషం యువకుల నిలమూర్త్యాన్ని వినిపించింది. ప్రజా హృదయాల్ని సామాన్య మానవునిపై మళ్ళించింది. ఈనాడి ప్రేమపురాణాలు. ఆ ముద్దుమిత్రన అదూలా ..అని దసిత్ర కొవన్నది తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరని ప్రశ్నించింది.

విధానమేమున్న జాతి మేల్కొన్నది. కవులు గాయకులు కంఠాలువిప్పి నవలోకానికి నూతన రీతులలో స్వాగతం పలుకుతున్నారు

ఎందరో తమ తేనెతీయని కవితలతో ప్రజానీకాన్ని పులకింపచేశారు క్రొత్త క్రొత్త రీతులలో సాహితీ వనంలో సుగంధ పుష్పాల్ని పూయించారు!

మధుర సుమ మనోహర మంజువాటికలో ఊహాల ఇంద్రధనుస్సుల పయించి మనమున మల్లెలు పూయించారు శ్రీ దేవులపల్లి

స్వాతంత్ర్యోద్యమం తీవ్రరూపం ధరించింది. 'మాకొద్దీ తెల్లదొరతన'మంటూ ప్రజ నినదించింది. ఎటుచూచినా దేశభక్తి గేయాలే, స్వాతంత్ర్య గీతికలే!

మూఢనమ్మకాలు, ఆచారాలు...అంటరానితనం. అవిద్య వీటిపై ధ్వజం ఎత్తబడింది కవులు రచయితలు పత్రికలద్వారా చలనచిత్రాలద్వారా కృషిచేశారు ఎంతో.

స్త్రీలు స్వాతంత్ర్యోద్యమంలో పురుషులతో కలిసి పనిచేశారు.

స్వాతంత్ర్యం వచ్చింది. నవ భారత నిర్మాణానికి భారత ప్రజ ఉత్సహించింది!

స్త్రీ విద్య యీ కాలంలో విపరీతమైన ప్రాబల్యం సంతరించుకున్నది. స్త్రీ జనాభ్యుదయం అంచెలంచెలుగా సాగిపోయింది.

రాసుకాను ఉద్యోగం పురుషలక్షణంకాక వ్యక్తి లక్షణం. అవుతున్నది

సాహిత్యంలో స్త్రీ తన భావాలు నేస్వగా వెలిబుచ్చుకుని కృషిచేస్తుంది. నేడు స్త్రీలు అన్ని ప్రక్రియలలోనూ తమ శక్తిసామర్థ్యాలు చాటుకుంటున్నారు. స్త్రీ సమస్యలు - వాటి పరిష్కారాలు స్త్రీలు ఆలోచించినట్లు ఇతరులు ఆలోచించలేరు కదా! ఈ కోణం లోంచి స్త్రీలు చేసినరచనలు బహుళ జనాదరణ పొందుతున్నాయి. రాజకీయాల్లో, ప్రతి రంగంలోనూ స్త్రీ పనిచేస్తోంది.

అస్పృశ్యత అంతరించినకొద్దీ కలసియున్న వర్ణాంతర. కులాంతర. మతాంతర వివాహాలు చోటు చేసుకుంటున్నాయి

చైనా దురాక్రమణవ్యవస్థా దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడింది. పరిహాస్యంగా మన అనాసుల కుహులు అందులోనే వైరిపై విక్రమిస్తున్నారు. కవులు, రచయితలు కలాలందుకొని జాతిని ప్రబోధిస్తున్నారు. అటు చైనా ఇటు పాకిస్తాన్ మనల్ని దీకాకు పరుస్తున్నవి. పత్రికలలో. రేడియోలలో వెల్వడుతున్న దేశరక్షణకు సంబంధించిన గేయాలు. కథలు, నాటకాలు, ప్రజలలో జాగృతి కలిగించి కర్తవ్య పాలనవైపు దృష్టి సారింప చేస్తున్నాయి.

అయితే సమాజం యింకా సందియుగంలోనే ఉన్న వినిపిస్తున్నది. పాత క్రొత్త భావాల మధ్య కొందరు నలిగిపోతున్నారు సంఘంలో ప్రేళ్ళూనిపోయిన కొన్ని సమస్యలకిటూ పరిష్కారమూర్గం రావటం లేదు శాసనాలవల్ల మాత్రమే పరిష్కారం లభ్యం కావటంలేదు.

వరకట్నం స్వైరవిహారం చేస్తోంది వ్యభిచారం, అవినీతి అంధగొందితనం... కులభేదాలు...వీటిని రూపుమాపటానికి మనం యింకా ఎంతో శ్రమించవలసివుంది. శాసనాల వల్ల పరిస్థితి దాటుమాటున దివ్యరూపమే దాయస్తున్నదనిపిస్తుంది. హృదయ పరివర్తనం రావాలిముందు దానికై సాహిత్యం ప్రయత్నించాలి.

ప్రజా దృష్టి ఆలోచనాక్రమం యింకెంతో విశాలతరం కావాలి. వసుధైక కుటుంబం నెలకొనాలి. సమస్యల పరిష్కారానికి ఇతర సమ్మదిగా పనిచేసి గమ్యం సాధించాలి.

ఆ బంగరు సమయం సుదూరంలోనే వుందని ఆశిద్దాం ఆశతో పురోగమిస్తాం.

అలంకరణకు

—తులసి రామారెడ్డి

మూలం. 'వియోగి'

ఐదు నిముషాలు

అనుకరణ:
శ్రీ తాడిగిరి పోతరాజు

అంతే...ఐదు నిమిషాలు. అక్కడ చువ్వల వెనుక శృంఖలాబద్ధుణ్ణి చేసి నిలబెట్టారు ... పాపిష్టివాళ్ళు ... పోలీసువాళ్ళు ఆ చీకటి గదిలో నేను ఇవతల నిలబడివున్నాను. భయంతో శరీరం ఒణికి పోతోంది. గుండె దడ దడ కొట్టుకోసాగింది ... గొంతు తడి ఆరిపోయింది.

అంతలోనే ఐదు నిమిషాలు అయిపోయాయి.

చూస్తూ చూస్తూండగనే అయిపోయాయి.

అప్పటి విషయాలు ఇప్పుడెందుకు స్మరణకి తెచ్చుకోవాలి? ... రంపపు కోతలా హృదయాన్ని చీల్చి పారేస్తున్నాయి. ... ఇప్పుడా భయంకర గాథ ఎవరికి చెప్పుకోవాలి? చెప్పుకున్నా వినే ఓపిక ఎవరికుంది? ..ఒకవేళ విన్నా, వాళ్ళుచెప్పే అనునయ వాక్యాలు ఏమిటంటే ..

"పీ కర్మ ..దానికి మనమేం చేస్తాంతల్లీ! భగవంతుణ్ణే ప్రార్థించు .." అని

అయ్యోరాత ... దిక్కుమాలిన నాలాటి దరిద్రుల మొర భగవంతుడు ఆలకిస్తాడా! కలలోకూడ ఊహించలేను ... ఎన్నిసార్లు ఎన్ని కంఠాలు, అయినా దీనాతిదీనంగా ప్రార్థించలేదు ...? అన్యాయానికి అమ్ముడు పోతున్నవాళ్ళు. పగలంతా శ్రమించినా, తిండికి 'మలమల'లాడి పోతూన్నవాళ్ళు .. అందరూ దేవుణ్ణి తలచుకొని, బోరున ఏడుస్తారు. కానీ ... భగవంతుడు ఈ ఆర్తనాదాలను వినిపించుకోడు.

...స్వర్గంలో. నందనవనంలో విహరిస్తూంటాడు. తన ప్రియురాలు కమసన్నంలో మెలగుతూంటాడు. లక్ష్మీదేవి ఎవరిని కటాక్షిస్తుందో, వారినే అనుగ్రహిస్తాడు. వారి పట్లనే తన కరుణను చూపిస్తాడు.

కటిక దరిద్రులతో అతని కేమిటి పని?

ఒకవేళ దరిద్రుల ఆక్రందన వింటే, వాళ్ళ కష్టాలను ఇంకా ఎక్కువ చేస్తాడే కానీ ... మొదటిసారిగా నా ఏడుపు విని, నాకు ఆయన ఒరిగించినమేలు-కటికదరిద్రంతో కాలం వెళ్ళదీస్తూన్న ఓసత్పురుషునిచేత, నాకంఠం బంధింప చేశాడు. రెండవసారి ప్రార్థించిన ఫలితంగా ఇద్దరు పిల్లలను నా తలపై రుద్దాడు మూడవసారి నా పిలుపువిని. నా నొసట తిలకాన్ని చెరిపివేశాడు. నా జీవిత సర్వస్వాన్ని మంట గలిపాడు. "నా" అనే దిక్కులేకుండా చేశాడు

వారిని ఖూనీ నేరంలో పోలీసులు కట్టి పెట్టారు. విచారణకూడా ముగిసింది. ఉరిశిక్ష పడింది. అంతా అయిపోయింది ... యింకా దేవుడు ... దయ్యం ... ప్రార్థించాలి ... ప్రా ..ర్థ...న...!"

అన్ని అపరాధాలకు మూలకారణం, పేదరికమయితే...ఉరికంబం ఎక్కించండి! గుండెల్లోకి తుపాకి గుండ్లు పేల్చండి...చర్మం ఒలిపించండి...కుక్కలతో కరిపించండి .. నేను కాదనను- నే చెప్పేదేమంటే, అది మాత్రం హత్యానేరం కాదు...జనం వల దోసుకొన్న దరిద్రం!...

ఆయన అపరాధి కాదు. అన్నార్తి... కడుపుకు బదల్లాపనివాడు !!

వారు హంతకులు కారు క్షుధార్తి!... క్షుధార్తి మాత్రమే. నమ్మండి.

వారు చేసిన దేమిటి? వారు లేసిన పాపం ఎలాంటిది?...ఏమీ లేదు. ఏమీ లేదు... పాడు పొట్టకోసమై ఈ దరిద్రమూకకోసమై అభాగ్యులైన ఈ పిల్లల కోసం ఏదో చెయ్యబోయారు ... అంతే. దట్టరీత్యా అది అపరాధం.

దానికి న్యాయశాస్త్రం చెప్పిన తీర్పు ... నేరస్థుణ్ణి ఉరికంబం ఎక్కించాలని.

సర్వాలేదు... కానివ్వండి ... శిక్షాస్మృతి ప్రకారమే కానివ్వండి గొంతుపిసికిచంపండి... కానీ...అతను అపరాధి కాదు .. ముమ్మాటికీ కాడు ... అపరాధికాదని, వెయ్యిసార్లు ... లక్షసార్లు అరిచాను.

అతను పాపికాడు! దరిద్రుడు !! అభాగ్యుడు !!!

జానెడు పొట్టకోసమై అన్నిదార్లూ తిరిగాడు. అన్ని అడ్డు దోవలూ త్రొక్కాడు. కాదనను. దేవుళ్ళ కొట్టాడు. కొంపలు దోచుకొన్నాడు. తన్నాడు. తన్నులు తిన్నాడు!

ఇవన్నీ ఎందుకు చేశాడు? పాడు పొట్ట కోసం.

పొట్టకోసమూ, ఒప్పుకోండి. వారిని 'పాపి' అని అనకండి. ఎన్నటికీవారు పాపికాదు' వారిని ఉరివేసినంత మాత్రాన ఈ పాపం యింతటితో అగుతుందనా? కాదు ..ఎన్నటికీకాదు .....నే చెబుతున్నానుగా...వస్సినా అంతంకాదు!

• • •

నాకు ఒక ఉత్తరం వచ్చింది జిల్లా కోర్టు నుండి. మా వారు నన్ను చూడాలని కోరుతున్నారు. చివరిసారిగా వారి బ్రతుకులో వారిని ఎల్లుండి ఉరి స్థంభంపై కెక్కిస్తారు వారి చివరి కోరిక యిది- 'నన్నూ, పిల్లలనూ చూడాలని."

వారిని. చివరిసారిగా చూడటానికి వెళ్ళాను...వెళ్ళాను. నా జీవిత భాగస్వామి జీవచ్ఛవాన్ని. ఈ పాపిష్టి కళ్ళతో చూడటానికి...

వారిపై మృత్యువు అవహించుకోంది ఒక్కొక్క అంగుళమే అది తన శరీరంపైన నల్లగా వ్యాపించుకోంది. వారి కంఠాన్ని నలిపివెయ్యటానికై ఉరితాడు బాగా పురి పెట్టి ఉంచారు వారి శవంపైన కప్పటానికి ఒక 'ప్లైను' గుడ్డకూడాకొని 'రెడీ'గా ఉంచి ఉంచారు.

వారి జీవితంలో మిగిలివున్నది ఈ రోజు మాత్రమే .. ఈ ఒక్కరోజే ..!

"ఆలోచించండి" మీ జీవిత సర్వస్వం మీ జీవితానందం. మృత్యువు బిగిలో విలవిల లాడుతూంటే మీరు వారిని చూడగలరా? మీరు ఈ రోజు ఎవర్ని చూస్తారో వారికంఠం ఉచ్చులో గట్టిగా బిగదీసి బరుసటి రేపు ఉదయానికల్లా వారి శవాన్ని మీ చేతుల్లో వుంచుతారు.

నేను శిక్షాస్మృతిని విమర్శించటంలేదు - న్యాయశాస్త్రంను వ్యతిరేకించటంలేదు. కానీ. తాను మానవుడనని అనుకొనేవాడికి చెబుతున్నాను.

న్యాయానికి చెవులులేవు. దానికి చెముడు! న్యాయానికి కళ్లులేవు - అది గ్రుడ్డిది ! - ముమ్మాటికి గ్రుడ్డిది. దీన్ని ఎవరూ కాదనలేరు. న్యాయస్థానంలో అన్యాయంగా శిక్ష బడినవాళ్ళు ఎంతమందిలేరు నా విషయం హృదయంతో ఆలోచించండి. న్యాయశాస్త్ర రీత్యా కాదు.

నేను బెదురుతు వెళ్ళాను ఐదు నిమిషాల్లో వారితో ఏమి మాట్లాడాలో ఆలోచించుకో సాగాను.

వెళ్ళిన మరుక్షణంలో. వారి పాదాలచెంత తలవాల్చి. ప్రణమిల్లాను వారి విశాలమైన వక్షస్థలంపై తల ఆన్చి, వారిని క్షమాభిక్ష అడుగుతాను. నాకోసం వారు తన అమూల్య జీవితాన్ని బలిదానం చేశారు."

అయ్యో! నాకోసం, నాపిల్లల కోసం .. వీరు ప్రాణాల్ని అర్పించుతున్నారా ..నన్ను క్షమించండి. ఈ దరిద్రురాలను చేపట్టిన వలననే. మీ కిన్ని కష్టాలు. ఈరోజు మీ జీవిత జ్యోతిని ఆర్పి వేస్తారు. రేపు నాకు లేదు. మీరు ..మీరు లేకుండా నేను ఎలా బ్రతకాలి? పిల్లలు నాన్న ఎక్కడికి పోయ్యారంటే... ఏం చెప్పాలి? .. నన్నూ మీ వెంట తీసుకుపోండి ..ఏన్ని చూడండి . మీ ప్రతిబింబం"

"అమ్మా...మనం ఎక్కడికి కెళ్తున్నాం" చంకలో పిల్లవాడు అడిగాడు. జైలు అవరణలో ఒక్కొక్క గదిని దాటుతున్నాను. 'గోపాల్' అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమని చెప్పేది? ..నాకి వని హృదయం

(మిగతా 6వ పేజీలో)

సీరియల్ సంఘర్షణ

రచన: త్రివేణి
అనువాదం: కల్యాణి

వివాహమైన కొంది దినాలకే సునంద వితంతువవుతుంది. ఆమె మనస్సును మళ్ళించేటందుకు తల్లి-దండ్రి. అన్న ప్రోత్సహించి చదివిస్తారు ఉద్యోగంలో చేరుతుంది ఆ దశలో అన్న సీతారాం మిత్రుడు శ్రీధర్‌తో పరిచయం అవుతుంది పరిచయం ప్రేమగా మారి సన్నిహితులవుతారు.

మైసూరులో కలరా వ్యాపిస్తూందనంటూ రావుగారు ఇంట్లోవారికందరికీ ఇనాక్యులేషన్ వేయించారు. కూతుర్ని. కొడుకుని కోర్టు. స్కూలు క్యాంటీన్లలో కాఫీగాని. టిఫిన్‌గాని తినకూడదని ఖచ్చితంగా చెప్పేశారు.

మైసూరులో కలరా వ్యాపిస్తోందని తెలిసిన వెంటనే సునందకు శ్రీధర్ జ్ఞాపకాని కొచ్చాడు. నాన్నగారికోసం తను ఇనాక్యులేషన్ వేయించుకుంది. కాని శ్రీధర్? అతడు వేయించుకున్నాడో, లేదో? వెనకోమారు శ్రీధర్ తనకి ఇనాక్యులేషన్, వాక్సినేషన్‌లలో నమ్మకం లేదని చెప్పాడు.

దాన్లో నమ్మకం లేకుండానని నిర్లక్ష్యంగా వుండి కలరా ... సునంద విలవిల్లాడటకి పోయింది

"అలా కావిత్వను దానికి అవకాశమే ఇవ్వను" అనుకుంది మనస్సులోనే.

మీకు ఇనాక్యులేషన్ వేయించుకోమంటే వాకు భయం. అని అన్నయ్య ముందు చెప్పటం ఎలా? నాథయ్యాన్ని చూసి నవ్వవచ్చు అయినా తనూ శ్రీధర్ మాట్లాడుకున్నప్పుడు సీతారాం ఇద్దర్నే వదిలేసి లోపలికి వెళ్ళిపోతారు. సాధారణంగా అప్పుడేదెనితే వరిపోతుంది

మరదల ఇంట్లోని వారు ఇనాక్యులేషన్ వేయించుకున్న మర్నాడే శ్రీధర్ ఆ ఇంటికి వచ్చారు మామూలుగానే పలకరించి చెల్లెల్ని అక్కడే వదిలేసి సీతారాం వెళ్ళిపోయారు అన్నయ్య బయటికి వెళ్ళగానే సునంద "మీతో ఓచిన్న మాట చెప్పాలను కుంటున్నాను" అంది శ్రీధర్ ముందుకు వంగి "ఏమిటని" అన్నాడు.

"నేను చెప్పినమాటకు మీరు ఒప్పుకునేలా అయితేనే చెప్తాను."

"ఏమను మేమిటో చెప్పండి. నాకు ఇష్టమయితే ఒప్పుకుంటాను. లేకపోతే లేదు."

'మీ కిష్టమవునో కాదో నాకు తెలియదు నేను చెప్పదానికి మాత్రం మీరు ఒప్పుకోవాలి "

"దీన్నే మొండి వాదమంటాం మేము "

"మీ కొంతురాలి రూప్య. రెగ్యులేషన్ను నా కక్కరలేదు మీరు ఒప్పుకుంటారుకదూ!" సునంద మృదువుగా అనుగుతూ దీనంగా అతని వైపు చూసింది.

ఆ కంఠం, ఆ చూపులకే లొంగిపోయాడతను.

"ఏం చెప్తారో చెప్పండి" - తన లోపలి భావనలను కప్పి పుచ్చుతుంటూ అడిగాడు. శ్రీధర్.

'ఈ ఊర్లో కలరా ఎక్కువగా ఉంది...'

"అవును. నాకూ ఆ విషయం తెలుసును."

"మాయింట్లో అందరం ఇనాక్యులేషన్ వేయించుకున్నాం."

దాలా సంతోషం."

"మరి ... మరి ... మీరూ వేయించు కోండి" సునంద అతనివైపు చూడకుండా ఎక్కడో దృష్టి నిలిపి అంది.

శ్రీధర్ హతాశుడైపోయినవాడిలా "అమ్మబాబోయ్! నేను పుట్టినప్పటినుండి ఒక్కమారు కూడా ఇలా పొడిపించుకోలేదు. ఇనాక్యులేషన్ కన్నా కలరాయే నయం..."

"ఎందుకలాంటి మాటలంటారు?" సునంద కంఠంలో బాధ స్పష్టంగా ధ్వనించింది.

"నిజం చెప్పాలంటే నాకు ఇనాక్యులేషన్‌లో నమ్మకం లేదు. దయచేసి క్షమించండి."

సునంద తలవంచుకుని కూర్చుంది. శ్రీధర్ తన మాటకు ఒప్పుకోకపోవటంతో ఏడుపు వచ్చింది. ఏడవకుండా ఉండటానికి ప్రయత్నిస్తూ "నాకోసం ... నాకోసం వేయించుకో కూడదూ?" అంది.

శ్రీధర్ ఆమె కంఠం వణకటాన్ని, బుగ్గల మీదుగా ప్రవహిస్తున్న కన్నీటిని గమనించాడు అయితే తాను అనుకున్నది నిజమేనన్నమాట.

"అలాగే! మీరు చెప్పారని వేయించు కుంటాను, మిమ్మల్ని నొప్పించలేను"

"ఈ రోజే వేయించుకోవాలి. ఇక్కడ నుండి ఇంటికి వెళ్ళేటప్పుడు దోవలోనే వేయించుకుని వెళ్ళాలి."

"రైతో, మేడం"

"రేపువచ్చి మీరు వేయించుకున్నారని చూపి వెళ్ళాలి.

"ఓ. కె "

"తరువాత ... హోటల్లో కాఫీ టిఫిన్లు తీసుకోరాదు ఈ కలరా వెళ్ళిపోయే వరకూ ఇంట్లోతప్పితే. ఇంకెక్కడా ఏమీతినకూడదు "

"మీ ఇంట్లోకూడా ఏమీ తినరాదా?"

"నేనలా అన్నానా? మా ఇంట్లో మాత్రం తినవచ్చు".

"జీ హుజూర్. ఈ సేవకుడికి చెప్పాల్సింది ఇంకేమన్నా వుందా సర్కార్".

'నేను చెప్పదాన్ని మీరు సీరియస్‌గా తీసుకోవటం లేదు. అంతా తమాషా అనే అనుకుంటున్నారు, అందుకే ఇలా మాట్లాడుతున్నారు......

శ్రీధర్ లేచి వచ్చి ఆమె కుడి చేతిని తన చేతిలోకి తీసుకొని ఆ అరచేతి మీద తన చెయ్యిపెట్టి "మీరు చెప్పినదాన్ని నేను అక్షరాలా పాటిస్తాను. అలా అని ప్రామిస్ చేస్తున్నాను" అన్నాడు.

సునంద అతనినుండి ఇలాంటి ప్రామిస్ వస్తుందనుకోలేదు. ఉలిక్కిపడి తనచెయ్యి వెనక్కి తీసుకుని ఏమో చెప్పబోయింది. కాని గొంతు పెగలలేదు. శ్రీధర్ 'వెళ్ళి వస్తాను" అని చెప్పి ఇంటికి బయల్దేరారు. గేటు దగ్గర ఎదురయిన సీతారాం "ఇంత తొందరగా వెళ్ళి పోతున్నారేం?" అన్నాడు

"కొంచెం డాక్టర్ దగ్గరకు వెళ్ళాలి" అంటూ శ్రీధర్ సునందవైపు చూశాడు.

"ఆహా, అయితే వెళ్ళండి" అన్నాడు సీతారాం.

శ్రీధర్ వెళ్ళిపోయాడు. దినకర్ వచ్చి భోజనానికి రమ్మని పిలిచేవరకూ సునంద అలాగే నిల్చుండిపోయింది. తన అరచేతిని బుగ్గమీద పెట్టుకుంది, వెంటనే చెయ్యి తీసేసుకొని "సెంటిమెంటల్ ఫూల్" అని తన్ను తానే తిట్టుకుంది

మర్నాడు శ్రీధర్‌వచ్చి తను ఇనాక్యులేషన్‌వేయించుకున్నట్లు సునందకు చెప్పాడు.

'ఇనాక్యులేషన్ వేయించుకున్నాను. కావాలంటే ..'

"మీ మాటమీద ఆమాత్రం నమ్మకం వుంది నాకు."

"శ్రీధర్ మీకి ఇనాక్యులేషన్‌లో నమ్మకం లేదన్నారు అయినా వేయించు కున్నారు" అన్నాడు సీతారాం.

"ఎవరో ఒకరిమాట కాదనలేక వేయించుకోవాల్సి వచ్చింది" అంటూ శ్రీధర్ సునంద వైపు చూసి నవ్వాడు.

సీతారాం కూడా సంతోషంతో నవ్వాడు అయితే తననుకున్నట్లే అంతా జరుగుతోందన్న మాట సీతారాంకి. సుందరమ్మగారికి రావుగారికి గాని ఎవరికి సునందకు పునర్వివాహం చేయకూడదని సంకోచిస్తున్నా ధైర్యం లేదు. విధవఅయిన సునందను మళ్ళీ సుమంగళిగా చేయటానికి ఏం చేయమన్నా చేయుటానికి సిద్ధంగా ఉన్నారు. కాని. భర్త మరణంతో విరాగిణిగా జీవిస్తున్న సునందను మళ్ళీ పెళ్ళి చేసుకోమని చెప్పే ధైర్యం మాత్రం లేదు సీతారాం నెమ్మదిగా సునంద మనస్సునే ఇటు తిప్పటానికి ప్రయత్నించాడు. శ్రీధర్ ఇంటికి వచ్చినప్పుడు వారిద్దరినీ మాటల్లో వదిలి తను నెమ్మదిగా అక్కడనుండి జారుకునేవాడు. వాళ్ళిద్దర్నీ కలిసి ఎక్కడికైనా వెళ్ళనిచ్చేవాడు వాళ్ళిద్దరే వుండేలా చేసేవరకు వరకు చేసేవాడు. సుందరమ్మగారు. రావుగారు. దమయంతికి కూడా వాళ్ళ సంగతి వెళ్ళవద్దని చెప్పారు. తన ప్రయత్నాలు సఫలమయే సూచనలను చూసి అతని సంతోషానికి అవధులేక పోయాయి.

దసరాకని స్కూళ్ళన్నీ మూసేశారు. పదిహేను రోజులు ఈ స్కూలుగొడవ లేకుండా హాయిగా ఉండవచ్చునని సంతోషపడింది సునంద. శ్రీధర్‌తో హాయిగా తిరగవచ్చుననే గుప్తమయిన కోరిక ఆమెను మరింత సంతోష పడేలా చేసింది.

మొదటిరోజు అన్నా, వదిన, శ్రీధర్‌తో కలిసి ఎగ్జిబిషన్‌కు వెళ్ళివచ్చింది. ఆ ఎగ్జిబిషన్ నుండి వచ్చేటప్పుడు శ్రీధర్ "రేపు మళ్ళీ అందరం వెళదాం" అన్నాడు సీతారాంకూడా ఒప్పుకున్నాడు. సీతారాం, దమయంతి ఎదుట శ్రీధర్, సునందలు దగ్గరగా మాట్లాడుకోవటానికి సిగ్గుపడినా పరస్పర సాన్నిధ్యంతోనే తృప్తి చెందేవారు.

శ్రీధర్ అయిదు గంటలకు వస్తానని చెప్పాడు.

సునంద కొంచెం వదులుగా ముడివేసుకొని అర్ధ చంద్రాకారంగా గులాబిపూల దండ పెట్టుకుంది. ముదురు నీలంరంగు జాకెటు వేసుకుని, లేత నీలంరంగు జార్జెట్‌చీర కట్టుకుంది. మెడలో ఓ ముత్యాల దండ వేసుకుంది. శ్రీధర్ తనకు ఇచ్చిన వ్యానిటీబ్యాగ్ తీసుకొని కిందకు దిగివచ్చింది.

"వదినా, వదినా ..మీరు ఇలాంటి చీరె కట్టుకోండి. ఇద్దరం ఒకేరకం చీరెలు కట్టుకుందాం" అంటూ దమయంతి కోసం వెదక సాగింది.

దమయంతి సునందను చూసి నవ్వి "నేనీ రోజు ఎక్కడికీ రావటానికి వీల్లేదు.' అంది సునంద నిరాశతోనే అన్నయ్య దగ్గరకు వెళ్ళింది. అతడు 'ఈ రోజు నేను రాలేను సునందా, బెంగుళూరునుండి నా స్నేహితుడు వచ్చాడు అతనితోకలసి చాముండీ కొండకు వెళ్ళాలి." అన్నాడు.

"అయితే శ్రీధర్‌తో ఇవాళ వెళదా మనెందుకు చెప్పావ్?'

"ఈ స్నేహితుడు వస్తాడని నేనేమన్నా కలగన్నానా?"

"శ్రీధర్ వచ్చాదాక ఏంచెపుతావో చెప్పుకో నాకేం"

సీతారాం చిలిపిగా "చెప్పేందు కేముంది! సునందను తీసుకొని వెళ్ళండి" అంటాను అన్నాడు.

'అహూం నేనొక్కదాన్నే వెళ్ళను బాబూ

"ఏలో బాబు శ్రీధర్ వస్తాడు."

సునంద జవాబు చెప్పకముందే శ్రీధర్ లోపలికి వచ్చాడు

"రండి శ్రీధర్, మీకు [illegible]. దమయంతి ఈ రోజు ఎక్కడికీ రావడానికి వీలులేదు. నేను నా స్నేహితుడిని చాముండి కొండకు తీసుకొని వెళ్ళాలి. ఇప్పు డేంచేద్దాం?" అన్నాడు సీతారాం.

శ్రీధర్ సునంద వైపు చూశాడు. ఆమె మొహంలోని భావాలను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాడు. చివరకు 'అయితే ప్రోగ్రాం క్యాన్సల్ చేసేద్దాం" అన్నాడు.

"మేము రావటానికి వీలుపడలేదని, మీరెందుకు ప్రోగ్రాం క్యాన్సల్ చేసుకోవడం? మీరు సునందా వెళ్ళండి'

"నాకేంఅభ్యంతరం లేదు కాని", అంటూ సునంద వైపు చూశాడు శ్రీధర్.

"నేను వెళ్ళను" అంది సునంద.

"వెళ్ళటానికి రెడీ అయ్యాక అలా అనకూడదు సునందా."

"ఆవిడ కంత ఇష్టం లేకపోతే బలవంతం చేయడం దేనికి' అన్నాడు శ్రీధర్.

"బలవంతమూలేదు. ఏమీలేదు. వస్తుంది. మొండిపట్టు పట్టక వెళ్ళు సునందా. ఇంకో రోజు అందరం కలిసి వెళదాం."

సునంద అనుమానిస్తూనే "అలాగే" అంది కాని ఆమెకు తన అలంకరణ చాలా బ్రహ్మాండంగావుంది, అనిపించింది. తనూ, దమయంతీ ఒకేరకంగా డ్రెస్ చేసుకోవచ్చునని ఇద్దరిదగ్గర వున్న లేత నీలంరంగు చీర కట్టుకుంది. ఈ ముస్తాబుతోనే శ్రీధర్‌తో వెళ్ళటమా? గదిలోకి వచ్చి నప్పటినుండి శ్రీధర్ ఆమెనుండిదృష్టిమరల్చకుండా చూస్తున్నారు అతనితో తనొక్కతే ఇలా ముస్తాబు చేసుకొని ...

"ఇంకా ఏమి టాలోచిస్తూ నిల్చున్నారు? బయలు దేరండి." అంటూ సీతారాం వాళ్ళను బయలుదేర దీశాడు.

సునంద తలుపువరకు వెళ్ళి వెనక్కి తిరిగి అన్నయ్యతో "దిమాని కూడా తీసుకొని .. అంటుండగానే —

"దిమా వద్దు. యెవరూ అక్కర్లేదు. వాడు మధ్యలో ఏడవటానికి మొదలెట్టాడంటే ఏమీ చూడకుండా తిరిగి రావల్సి వస్తుంది." అన్నారు సీతారాం.

సునంద ఇంకేమి చేయలేక. శ్రీధర్‌తో బయలు దేరింది

'జట్కాలో వెళదామా. నడిచే వెళదామా?'

'మీ యిష్టం.'

"అయితే అంతా నాయిష్టానికే వదిలేశారా?"

ఊఁ '

"నేనేమన్నా, ఏంచేసినా ఎవరు చెప్పరా?"

"ఉహూం చెప్పను."

"సరి, ఇప్పుడు జట్కాలోనే వెళదాం."

అంటూ జట్కాను పిలిచాడు. శ్రీధర్ ఎగ్జిబిషన్ దగ్గర జట్కాదిగి సునంద టిక్కెట్లు తేవటానికి వెళ్ళబోయింది శ్రీధర్ ఆమెను ఆపాడు

"అంతా నా యిష్టానికే వదిలేశారు. కనుక మీరు ఇక్కడేనిల్చుని ఉండండి. నేను టిక్కెట్లు తీసుకొని వస్తాను" అంటూ టిక్కెట్లు తీసుకొని రావటానికి వెళ్ళాడు. అతడు మళ్ళీ వచ్చేటప్పటికి సునందకు కొంచెం దూరంలోనే ఓ ముగ్గురు యువకులు సునందనే చూస్తూ నిల్చున్నారు శ్రీధర్ వాళ్ళను చూడగానే అతడి హృదయం అసూయతో నిండిపోయింది. అందమైనవన్నీ అందర్నీ ఆకర్షిస్తాయి. సహజం" అనుకుని తన్నుతానే సమాధాన పర్చుకొని సునందవైపు చూశాడు. సునందవల్ల చీరకు అందంవచ్చిందో, చీర వల్ల సునందకు అందం వచ్చిందో తెలుసుకోలేక పోయాడు శ్రీధర్ సునంద వద్దకు రాగానే, ఆమెనుచూస్తూ నిల్చున్న ఆ యువకులు అక్కడి నుండి వెళ్ళిపోయారు. "ఒంటరిగా వచ్చింది. ఏడిపిద్దాం అనుకున్నారేమో" అనుకున్నాడు శ్రీధర్.

"ఇక వెళదాం పదండి." సునందమౌనంగా అతడిని అనుసరించింది.

"చీరెలేమైనా కొనుక్కుంటారా?"

"లేదు "

"దేవకన్యలు కావలసిన భూమిమీద జన్మిస్తారు. నాకింత వరకు ఈమాటపైన నమ్మకం లేదు!"

"ఇప్పుడో?"

"ఇప్పుడు అందులోను ఈరోజుమిమ్మల్ని చూశాక ఆమాటమీద నమ్మకం వచ్చింది."

"ఓ వరి! మీరు భట్రాజులా పొగడకండి."

"నేనేం పొగడటం లేదు. ఉన్నదున్నట్లుగా చెబితే 'ఆ' ప్రకారం అది పొగడ్త అవదు."

"మీరు, మీ 'ఆ' రెండూ బాగానేఉన్నారు."

"ఏం, నాకేమయిం.ది?"

"ఏమీలేదు దాలా..." సునంద నాలిక కొరుక్కొని అక్కడే ఆగిపోయింది.

"ఆ వాక్యం పూర్తి చేయండి."

"ఉహూం. నేనిక చెప్పను "

"మీరు చెప్పి తీరాల్సిందే."

"అస్థిరంగా చెప్పను."

"నేనూ దిమాలా ఉంటే పట్టుపట్టి ఏడ్చి రాగాలు తీసి..."

"ఇప్పుడూ పట్టుబట్టి చూడండి. నేను 'మీ కన్నా మొండిదాన్నే'"

'మొండివాళ్ళకు బుద్ధి చెప్పించ గలను నేను."

"నిరభ్యంతరంగా చెప్పించవచ్చు."

"హలో సునందా..."

వసంతలక్ష్మి. విజయ. వనజ ముగ్గురు ఎదురుపడ్డారు. ప్రశ్నార్థకంగా శ్రీధర్ వైపు చూశారు వాళ్ళు.

"వీరందరూ నాతో టీచర్స్... వీరు మా

(మిగతా 4 వ పేజీలో)

స్పెషల్ ఆఫర్

వాటర్-ప్రూఫ్, షాక్-ప్రూఫ్, స్విస్ మేడ్
గ్యారంటీ 5 సంవత్సరములు సైజు 10½



జ్యూయల్డ్ క్రోమ్	Rs 45
జ్యూయల్డ్ రోల్డ్‌గోల్డ్	Rs. 50
15 జ్యూయల్స్ క్రోమ్	Rs 55
15 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్	Rs. 60
17 జ్యూయల్స్ క్రోమ్	Rs 65
17 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్	Rs 70
21 జ్యూయల్స్ క్రోమ్	Rs 75
21 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్	Rs. 80
ఆటోమేటిక్ డేట్ చేంజింగ్ కేలెండర్	
21 జ్యూయల్స్ క్రోమ్	Rs. 80
21 జ్యూయల్స్ రోల్డ్‌గోల్డ్	Rs. 85
ప్యాకింగు, పోస్టేజి	Rs 2/-

RILSAN & CO
127 Modi Street, BOMBAY-1

కొత్త సోవియట్ పుస్తకాలు

1. వలస విధానం - కారల్ మార్క్స్
వ్యాసావళి ఫెడరిక్ ఎంగిల్సు 2-00
బ్రిటన్ మొదలైన సామ్రాజ్యవాద దేశాల వలసకోవడిన. దాన్ని ప్రతిఘటిస్తూ వలసదేశాల ప్రజలు సాగించిన స్వాతంత్ర్య పోరాటాలను వివరించే గ్రంథం.

2. శాంతియుత సహజీవనం వి. ఐ. లెనిన్ 0.75
ప్రపంచంలో మొట్టమొదట అవతరించిన సోషలిస్టు దేశంయొక్క. అది నేత శాంతియుత సహజీవనం ఎందుకవసరమో. దాని ప్రాధాన్యత ఏమిటో తెలియజేస్తూ వ్రాసిన కొన్ని వ్యాసాల సంకలనం.

3 సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి వి. ఐ. లెనిన్ 0.20
విద్య విజ్ఞానం. సామాజిక దృక్పథం. మతం మొదలైన విషయాలపై సోషలిస్టు దృక్పథ మెట్టిదో తెలియజేసే పుస్తకం.

4. ఇరవయ్యవ శతాబ్దపు పెట్టుబడిదారీ విధానం ఇ. వార్గా 3.00
20 వ శతాబ్దంలో పెట్టుబడిదారీ విధానపు ఆర్థిక నియమాలు అమలుజరిగే తీరుమబట్టి. ఆ విధానానికి కాలదోషం పట్టిందన్న మార్క్సు ప్రవచనం ఎంత వాస్తవికమైనదో యీ గ్రంథం నిరూపిస్తుంది.

5. ప్రజారాసులలో పార్టీ సంబంధం లెనిన్ అవలోకన యస్. మెర్కోలోవిచ్ 0.20
చరిత్రను నిర్మించేది ప్రజలు అట్టి ప్రజలతో పార్టీ విడదీయరానిసంబంధాలుంచుకొంటూ నాయకత్వం వహించవలెమెలాగో తెలియజేసే గ్రంథం.

6. వి. ఐ. లెనిన్ సంక్షిప్త జీవితము లెనిన్ 0.65
అక్టోబరు విప్లవానికి ముందూ, విప్లవ కాలంలోనూ, విప్లవం తర్వాతా కమ్యూనిస్టుపార్టీని. ప్రజలను నడపడంలో అఖండ ప్రజ్ఞ ప్రదర్శించినమహనీయుని జీవితగాథ.

7. అయిలిత అలెక్సేయ్ తోల్‌స్తాయ్ 1.45
అంగారక గ్రహానికివెళ్ళి వచ్చిన ఇద్దరు సోవియట్ పౌరులు పొందిన విస్మయ దాయకమైన అనుభవాలు. విచిత్రమైన అనుభూతులు - అద్భుత రీతిలో కల్పన చేసిన అపూర్వ నవలారచన.

8. కానుక వి. సుతేయేవ్ 0.35
పిల్లలకు మంచి కానుక. ముచ్చటైన బొమ్మలు - కత్తెరతో కత్తిరించి. ఎన్నెన్నో గమ్మత్తులు చేయవచ్చు. 'సినిమాలు' చూడొచ్చు అంత మంచిపుస్తకం ఇది.

9. మిత్రుని హృదయం ఇ. కజకేవిచ్ 1.50
ప్రేమకూ కర్తవ్యనిష్ఠకు యుద్ధం. రెండవ ప్రపంచ యుద్ధంలో స్వయంగా పాల్గొన్న ఈ రచయిత మహత్తరమైన ప్రేమను కవితగా. కథగా మార్చి, మహోదాత్త నవలగా రూపొందించారు.

10. చుక్ గెక్ అన్నదమ్ములు అర్కాడిగైదార్ 1.25
చిన్నపిల్లల నవల. ఇద్దరు అన్నదమ్ములు తమ తండ్రి పనిచేస్తున్న పర్వత శ్రేణి అడవిప్రాంతానికి వెంటలిలో వెళ్ళి అక్కడ పొందిన విచిత్ర అనుభవాలు తెలిపే నవల ఇది

11. బొమ్మల కథలు యస్. రాడ్లోవ్ 0.75
జానపద కథలు రంగు రంగుల చిత్రాల సహాయంతో పిల్లలకు ప్రమోదకం చేసే పుస్తకం.

12. బ్రెస్టు దుర్గవీరులు సర్గేయ్ స్మిర్నోవ్ 0.80
నాజీ జర్మనీ దుండగులను ఎదుర్కొనడంలో సోవియట్‌లోని 'బ్రెస్టు' దుర్గ వీరులు ప్రదర్శించిన అపూర్వ వీరోచిత కృత్యాలను కళ్ళకు కట్టినట్టుచిత్రిస్తున్న నవల.

ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్ సుల్తాన్‌బజార్ హైదరాబాద్

ADMARK

జగతివారి "అంతస్తులు"లో రాణిగా భానుమతి, నాగుగా జగ్గయ్య, రౌడీ జోగులుగా పహిల్వాన్ కాంతారావు

అంతస్తులు

ఆహ్లాద ప్రధానమైన, ఖుషీప్రధానమైన చిత్రాలలో కథకుండే స్థానం అంత ముఖ్యమైనదికాదు. పాటలు, చలోక్తిమాటలు, నాయికా నాయకుల సరసాలు, విహారాలు, మొదట్లో వారిమధ్య కొనసాగే "సత్యాద్రౌపదీయము" వంటి శృంగార సన్నివేశాలు ఇలాంటివే ముఖ్యంగా వుంటాయనేది ఇటీవల సినిమాలు చూసే వారందరికీ తెలిసిన సంగతే.

శ్రీ మధుసూదనరావుగారు ఇటీవల తీసిన "లక్షాధికారి" ముఖ్యంగా "ఆత్మబలం" ధోరణిలో ఇప్పుడు "అంతస్తులు" నిర్మించారు.

* * *

జమీందారీ కుటుంబాలలో సంప్రదాయం, సదాచారం అనే పేరిట కఠినమైన కట్టుబాట్లు వుంటున్నట్లే, రాజా, జగన్నాథరావు (గుమ్మడి) గారి యింట్లో కూడా తీవ్రమైన కట్టుబాట్లు వున్నాయి. జగన్నాథరావు భయపడి అతని చిన్నకొడుకు హఠాత్తుగా మరణిస్తాడు. ఈ పరిస్థితి అంతగా నచ్చని పెద్దకొడుకు రఘు (నాగేశ్వరరావు) కొన్నాళ్ళపాటు ఎక్కడికో వెళ్ళిపోతాడు.

రఘుకు నాగు (జగ్గయ్య)అనే ఒక 'అనన్య సామాన్యుని'తో జతకుదురుతుంది. నాగు

నిర్మాణం : జగతి పిక్చర్స్
నిర్మాత : వి. రాజేంద్రప్రసాద్
దర్శకత్వం : వి. మధుసూదనరావు
కథ : డావర్ సీతారామ్
మాటలు : ఆత్రేయ
పాటలు : ఆత్రేయ,కొసరాజు, ఆరుద్ర
సంగీతం : మహాదేవన్
ఛాయ : సి. నాగేశ్వరరావు
కళ : టి. వి. సుబ్బారావు
నృత్యం : హీరాలాల్, కె. ఎస్. రెడ్డి
[illegible] : సత్యం
నేపథ్యగానం : ఘంటసాల, సుశీల, జానకి, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు.
విడుదల : వాణి
నటీనటులు : నాగేశ్వరావు, కృష్ణకుమారి, భానుమతి, జగ్గయ్య, గుమ్మడి, టి. వరలక్ష్మి, ఎల్ విజయలక్ష్మి, రేలంగి, రమణారెడ్డి మొదలగువారు.

రఘుకు లోకంలోని "మజా" అన్నీ రుచి చూపిస్తాడు.

ఈ సందర్భంలోనే రఘుకు మరో తరహా అనుభవం కలుగుతుంది. మాల (కృష్ణకుమారి) కూడా తానుకొనే "మామూలు తరహా" పిల్ల అనుకొని ఆమెచే అవమానం పొంది సంతప్త పడతాడు. మాల పరిచయంలో ప్రేమికుల వాంఛను మరచి నిజంగా ఆమెను ప్రేమించసాగాడు రఘు. దీంతో నాగుతో అతనికి వ్యవహారం పెరుగుతుంది.

రఘు ఇంటికొచ్చేటప్పటికి జగన్నాథరావు మనోవ్యథలో మంచం పట్టి వుంటాడు. చిన్నకొడుకు మృతి, పెద్దకొడుకుతో విభేదం తోపాటు, తాను మంచి వయసులో వుండగాచేసిన ఒక పొరపాటు అతన్ని కుంగదీస్తూ వుంటుంది. నిమిత్తం లేని స్థితిలో అతడు రాణి (భానుమతి) అనే అమ్మాయిని చూస్తాడు. రాణి ఒక పేదపాటకత్తె. సత్యమే వివాహం. ఆ పిల్ల తనకు, పూర్వం రాణి అనే అమ్మాయివల్ల కలిగిన పిల్లగా గుర్తిస్తాడు.

రఘుతో ఆయన ఈ సంగతంతా చెప్పి ఎలాగైనా తప్పుడు లేకుండా రాణిని సోదరిగా యింట్లో చేర్చుకొమ్మని చెప్పి కన్ను మూస్తాడు.

రాణి అలవాట్లు, పనిపాట్లు,రఘు తల్లి రాణి రూపాదేవి (టి. వరలక్ష్మి) కి నచ్చవు. ఇంతలోనే తండ్రి పోయినందువల్లరఘువద్దకు వచ్చిన మాల రాణిని అనుమానిస్తుంది

రాణి ఎవరో తెలియక అటు తల్లి, ఇటు ప్రేయసి (గుచ్చి గుచ్చి) అడుగుతూంటే విషయం విడమరచి చెప్పటానికి రఘుకు "అంతస్తులు" గురించిన అభ్యంతరం కాబోలు, ఆటంక వస్తూంటుంది.

జమీందారు యింట్లో ఒకఫోటోనున్న పటం ద్వారా తాను రాజా జగన్నాథరావు కుమార్తెనని రాణి గ్రహిస్తుంది. అయినా వారికీ తనకూ మధ్య చాల "అంతస్తుల" తేడా వున్నాయి. ఇందుమూలంగానే తనను రఘు "దేవదూతవులాంటివాడవని" అంటూ పొగుడుతూ, అదితె విరుగకపుండే పద్ధతిలో వ్యవహరిస్తున్నాడనికూడ ఆమె గ్రహిస్తుంది.

ఇక్కడనుండి కథ మలుపు తిరుగుతుంది. రాణి పెండ్లిచేసి పిండవదిలించుకోమంటుంది మాల. ఇది బాగానే తోచింది రఘుకు ఆ మాట రాణికి చెప్పేశాడు కూడ. అయితే రాణి కోరి తెచ్చుకొన్న వరుడు తన "పాత గుర్తుకు" నాగుయే కావడంతో పేచీ మొదలవుతుంది.

రాణీ పూర్తిగా నాగు వశమైంది. రాణి, నాగు, రౌడీ జోగులు (పహిల్వాన్ కాంతారావు) మొదలైన గ్యాంగ్ అంతా జమీందారు యిల్లును ముట్టడిస్తారు. రివాల్వర్ పేల్చబోతే పేలలేదు. అది ఖాళీది.

రాణి "ఎత్తు"ను నాగు వెంటనే గమనించాడు. కొంత గడబిడ జరిగిన తర్వాత రౌడీ లందరూ పోలీసుల వశం అవుతారు. రఘు మాల వివాహం. రాణి పితృగృహ ప్రవేశంతో అంతవరకు వారి మధ్య వున్న "అంతస్తులు" ముగిశాయి.

* * *

ముఖ్యపాత్రలు రఘు నాగు, మాల, జగన్నాథరావు, రాణి, రూపాదేవి పాత్రలను నటించిన వారంతా అతిరథులే. వారే కనుక బాగా నటించారని విడిగా చెప్పనక్కరలేదు

రౌడీ జోగులుగా పహిల్వాన్ కాంతారావు శారీరకంగా పూర్తిగా సరిపోయారు. ఆర్. నాగేశ్వరరావు తర్వాత తిరిగి ఆ స్థాయి రౌడీపాత్రను పించారు.

జమీందారు చిన్నకొడుకు పాత్ర చిన్నదైనా దాన్ని ధరించిన క్రొత్త యువకుడు కూడా పరవాలేదనిపించాడు.

కథలో కొదిగా అక్కడక్కడ డిస్కంటిన్యూయిటీ ఏర్పడింది. చాల సేపటికి గాని నాగు ఏమయ్యాడో తెలియదు. మాల, రఘు కలుసుకోవచ్చినప్పటి ఘటనకూడా అలాంటిదే. తన భర్తగా నాగును రాణి అదివరకు చూసి కనే ఎన్నుకోవడం, తనను మోసగించిన రాణికి, రాణి ఎవరో తెలిపే ఫోటోను నాగు బయట పెట్టడంలో ఔచిత్యం లోపించింది.

అయినా వినోద, విలాస ప్రధానమైన కథ కనుక ఖుషీలో ఇలాంటి చిన్నచిన్నలోపాలు అగుపించవనేది నిజమే.

భానుమతి ధరించిన పాత్ర గురించి ఒక్కమాట చెప్పాలి. ఆమె ధరించే పాత్రను ఆమె గనుకనే ఒప్పించింది. చలాకీ పంతాల బజారుతో కథ రీత్యా తూకంలేని ఆ పాత్రకు ఆమె ప్రాణం తీసుకొచ్చింది.

జగన్నాథరావుకు ప్రేతాత్మ కనిపించే దృశ్య చిత్రీకరణ బాగుంది. ఆసందర్భంగా పాడిన "నిను వీడని నీడను నేనే" పాటకూడా సంగీతరీత్యా బాగుంది. ఛాయాగ్రహణంకూడా బాగుంది. అది శృంగార ప్రధానంగా సాగింది.

మొత్తంపై అందరికి ఖుషీగా కాలక్షేపం కలిగించే వినోదచిత్రం "అంతస్తులు"

—యశోధర

'తోడూ-నీడా'

విజయశ్రీ మూవీస్‌వారి "తోడూ-నీడా" చిత్రం వెండి తెర నవల ప్యాకెట్ సైజ్ నవలాకారంలో, అనేక చిత్రాలతోముద్రింపబడింది. సంకలన కర్త గౌతమ్, క్లుప్తమైన వ్యాఖ్యతో శ్రీ గౌతమ్ ఈ నవలలో మాటలను పొదిగించారు. 130 పుటలు గల ఈ పుస్తకం వెల రూపాయి. ప్రతులకు: బాలాజీ పబ్లికేషన్సు మద్రాసు-33

మే 10 న వీనస్ స్టూడియోలో శ్రీ దేవి ప్రొడక్షన్సు 'పరమానందయ్య శిష్యులు' చిత్ర ప్రారంభోత్సవం జరిగిన దృశ్యం. ముఖ్య నటుడు రామారావు. పూర్ణాపిక్చర్సు అధిపతి శ్రీ కె. కామరాజుగార్లు చిత్రంలో కూర్చొనివున్నారు.

సినిమా

మే నెలాఖరుకు 'వీరాభిమన్యు' షూటింగ్ సమాప్తి

విజయ-వాహిని స్టూడియోస్‌లో రాజలక్ష్మీ వారిభారీపౌరాణికం 'వీరాభిమన్యు' రెండు సెట్లపై ఏకకాలంలో షూట్ చేయబడుతూంది. ఒక దానిలో సంగ్రామ దృశ్యాలు, మరొక దానిలో ఇతర ముఖ్యమైన భాగాలు దృశ్యీకరింప బడుతున్నాయి మొత్తంషూటింగ్ పని అంతా మే నెలాఖరుకు ముగుస్తుందట. మరొక మూడు వారాలు రీరికార్డింగ్ కొరకు పడుతుంది. సంగీత దర్శకుడు కె వి. మహదేవన్ రీరికార్డింగ్‌కు సన్నద్ధమవుతున్నారు.

(యు పి ఎస్. వార్తాసంస్థ క్రింది సమాచారాన్ని అందజేస్తున్నది. సం॥)

తాము నిర్మిస్తున్న భారీ పౌరాణిక చిత్రం 'వీరాభిమన్యు' కు రాజలక్ష్మీ ప్రొడక్షన్సువారు ఇరవైవేల రూపాయల ఖర్చుతో ఏనుగు నొకదానిని బీహారునుండి ప్రత్యేకంగా తెప్పించారు ఒకేఒక సినిమా కోసం ప్రత్యేకంగా ఏనుగును తెప్పించటం దక్షిణాది భారత చిత్రరంగంలో ఇదే ప్రథమం కావచ్చు.

16 సంవత్సరాల వయస్సు కలిగిన దీనిపేరు 'బిజిలీ ప్రసాద్'"బీహార్‌లోనిసోనేపూర్‌లోదీనిని 20వేలరూపాయలకుకొన్నారు

వీరాభిమన్యు యుద్ధ దృశ్యాలకు యీ ఏనుగతోబాటు, ఇతర ఏనుగులు మరో ఇరవైని వందలాది గుర్రాలను వినియోగిస్తున్నారు ఇంత భారీఎత్తున యుద్ధ దృశ్యాలను తీయటం యిలాంటి వ్యయప్రయాసల కూర్చటం తెలుగులో ఇదేతొలిసారి: కురుక్షేత్ర సంగ్రామాన్ని హృద్యంగమంగా చిత్రీకరించేందుకేఈ సన్నాహాలు 60 ఎకరాల మీద జరిగిన సంగ్రామాన్ని విజయ వాహినిస్టూడియోలలో చిత్రీకరించారు

పద్మవ్యూహం, గరుడవ్యూహం మొదలైన సన్నివేశాలను కూడా దాదాపు వేలాది సైనికులతో భారీఎత్తున చిత్రీకరించటం పూర్తయింది. వేలకొలది కత్తులు, బల్లెములు, డాలులను యీ సన్నివేశాలకోసం తయారు చేయటం జరిగింది మరికొన్ని పట్టాలను 'ఔట్ డోర్'లో చిత్రీకరిస్తారు.

ఇంతవరకు 15 వేల అడుగులకు పైగా చిత్రనిర్మాణం పూర్తయింది. మిగతా దృశ్యాల చిత్రీకరణ కూడా శరవేగంతోకొనసాగుతోంది శ్రీకృష్ణుని పాత్రను శ్రీ యన్. టి. రామారావు పోషిస్తున్నారు. ఇంకా, అభిమన్యుడుగా శోభన్‌బాబు, అర్జునుడుగా కాంతారావు ఉత్తర కుమారుడుగా పద్మనాభం, దుర్యోధనుడుగా రాజనాల, ఇతర పాత్రలలో ధూళిపాళ, దండమూడి రాజగోపాలరావు, కె వి. ఎస్. శర్మ కాంచన, ఎస్. వరలక్ష్మి, టి. వరలక్ష్మి, గీతాంజలి ప్రభృతులు నటిస్తున్నారు.

శ్రీకృష్ణుని విశ్వరూప సందర్శనం దృశ్యాలు ఈస్ట్‌మన్ రంగుల్లో చూడవచ్చును.

"భీమ ప్రతిజ్ఞ"లో ద్రౌపదిగా సుమిత్ర

రు. 40 లక్షల ఖర్చుతో నిర్మించిన థియేటర్

సర్రెగిల్‌ఫర్‌లో పౌ 3,00 000 (రు. 40 లక్షల) ఖర్చుతో నిర్మించిన క్రొత్త థియేటర్ ప్రారంభోత్సవం జూన్ 2 న జరుగుతుంది. సర్‌మైకేల్. రెడ్‌గ్రేవ్. ఇన్‌గ్రిడ్. బెర్గ్‌మెన్ నటించిన "ఎ మన్త్ ఇన్ ది సిటీ" ఫిలిమ్ ప్రదర్శిస్తారు మొదటి రోజున.

ఈ థియేటర్ పేరు యాని అర్నాడ్ థియేటర్, అదేపేరుగలప్రఖ్యాతనటి పియానోగాయ్క పేరిట ఒక చిన్న ద్వీపంలో నిర్మించినారు. ఇంగ్లండులోని రాష్ట్రాలలో ఈ థియేటర్ నిర్మాణం యుద్ధం తరువాత బ్రిటన్‌లో నిర్మించిన థియేటర్లలో కొన్ని కవెంట్రీలు బెల్‌గ్రేడ్ థియేటర్, చిచెస్టర్ ఫెస్టివల్ థియేటర్, నాటింగ్‌హామ్ ప్లేహౌస్.

వచ్చే అయిదు సంవత్సరాలలో ఎడింబరో బర్మింగ్‌హాములలో కూడా క్రొత్త థియేటర్ల నిర్మాణం జరుగుతుంది లండన్ గ్రీన్‌విచ్‌లో పాటకచేరి మందిరం బాలెట్ రాంబర్ట్ రాయల్ షేక్స్‌పియర్ కంపెనీలకు క్రొత్త థియేటర్లను నిర్మించే పథకా లున్నాయి.

"ముగ్గురమ్మాయిలు - మూడు హత్యలు"లో నంబియార్, రాజసులోచన

పరమానందయ్యశిష్యులు

శ్రీదేవి ప్రొడక్షన్సు వారు మే నెల 10 వ తేదీన ప్రారంభించినషూటింగ్‌లో మొదటి సెట్ వర్కు పూర్తయింది. కైలాసంలో శివుడుగా శోభన్‌బాబు, పార్వతిగా లక్ష్మీదేవి, యక్షకన్య చిత్రలేఖగా కె ఆర్ విజయ పాల్గొన్నారు. శివుని సమక్షంలో యక్షకన్యల నృత్యం నయనానందకరంగాచిత్రీకరింపబడింది. రెండవ సెట్ పరమానందయ్య కుటీరం జూన్ నెల ఒకటవ తేదీ నుండి ప్రారంభింపబడుతుంది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు. ముక్కామల, నాగయ్య, సత్యనారాయణ. యల్. విజయలక్ష్మి ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీవేమూరు రామయ్యకు 'నటశేఖర' బిరుదం

ఈనెల 21 వ తేదీన తెనాలి తాలూకా వేమూరు గ్రామంలో జరిగిన సభలో కీర్తిశేషులైన వేమూరి గగ్గయ్యగారి కుమారుడు రామయ్యకు 'నటశేఖర' బిరుదు యివ్వబడింది అదే సందర్భంలో ధర్మాదాయ మంత్రి శ్రీ అల్లపాటి వెంకటరామయ్యగారిని శ్రీ శరణు రామస్వామి చౌదరి ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన శ్రీ లక్ష్మి గణపతి నాట్యమండలివారు సన్మానించారు.

ఈ సందర్భంలో శ్రీ వేమూరి రామయ్య యముడుగా, శ్రీ గుంటుపల్లి వెంకటరత్నం సత్యవంతుడుగా, శ్రీమతి పిసపాటి సత్యావతి సావిత్రిగా 'సతీ సావిత్రి' నాటకంలోని చివరి రెండు రంగాలను ప్రదర్శించారు. ప్రదర్శనా సమయంలో శ్రీ వేమూరి రామయ్యగారికి, వందిత శ్రీ రావెళ్ల రామయ్య గారి ప్రోత్సాహంతో మంత్రిచే 'నటశేఖర' బిరుదప్రదానం జరిగింది. శ్రీ రావెళ్ల రామయ్య గారు శ్రీ వేమూరి రామయ్యకు నూతన వస్త్రాలను బహూకరించారు. శ్రీ ఉప్పాల రత్తయ్య సన్మాన పత్రం సమర్పించారు.

నాట్యమండలి తరఫున శ్రీ వేమూరు రామయ్య, గుంటుపల్లి వెంకటరత్నం గార్లకు కప్పులను బహూకరించారు.



మే 17 వ తేదీన హైదరాబాద్ మూవీస్ ఉత్తమ సాంఘిక చిత్రం "కీలుబొమ్మలు" ఢిల్లీ రాష్ట్రపతిభవనంలోరాష్ట్రపతిశ్రీరాధాకృష్ణన్‌కూ, కేంద్ర మంత్రులకూ ప్రదర్శించబడిన వారి ప్రశంసల నందుకున్నది ఆ సందర్భంలో హైదరాబాద్ మూవీస్ అధినేత శ్రీ గంగాధరరావు సోదరుడూ "కీలుబొమ్మలు" సహాయ దర్శకుడూ అయిన శ్రీ సాంబశివరావు రాష్ట్రపతికి స్వాగతం చెబుతున్న దృశ్యం.

పద్మశ్రీవారి "ప్రేమించిచూడు"లో జగ్గయ్య, కాంచన, నాగేశ్వరరావు, రాజశ్రీ

"ప్రమీలార్జునీయము"లో ప్రమీలగా సరోజాదేవి

'శ్రీ కృష్ణ పాండవీయం'

శ్రీ కృష్ణుడుగా ఎన్. టి. రామారావు రుక్మిణిగా కె ఆర్. విజయ నటిస్తున్న 'శ్రీకృష్ణ పాండవీయం' ఇప్పటికి పదిరీళ్ళకు పైన ముగిసింది. ఇందులో ఎన్. టి. రామారావు శ్రీ కృష్ణుడుగానేగాక దుర్యోధనుడుగా కూడా నటిస్తున్నారు, రుక్మిణి అంతరంగిక సఖిగా గీతాంజలినటిస్తూంది.

ప్రతినెలా 1-10 తారీఖుల మధ్యషూటింగ్ జరిగే ఈ చిత్రంలో ఇటీవల భీమ హిడింబల కళ్యాణాన్ని చిత్రీకరించారు. తెలుగు, తమిళం కూడా తయారయే ఈ చిత్రంలో దక్కన పాత్రలలో భీముడుగాఉదయకుమార్, హిడింబిగా రత్న, ధర్మరాజుగా బాలయ్య అర్జునుడుగా శోభన్‌బాబు నటిస్తున్నారు.

రచన సముద్రాల: సంగీత టి వి రాజు నృత్యం. వెంపటి: కళ. టి. వి. ఎస్ శర్మ ఛాయ: రవికాంత్. దర్శకత్వం: ఎన్. టి. రామారావు: నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.

'దైవశాసనం'

ఉషా పిలింస్ సమర్పించు "దైవశాసనం" చిత్రం అతిత్వరలో ఆంధ్రదేశమంతటా విడుదలయ్యేందుకు సన్నద్ధమవుతోంది. శివాజీగణేశన్, బి. సరోజాదేవి, దేవిక, కన్నాంబ, సంధ్య, నాగేశన్ మున్నగువారు నటించారు, మాటలు పాటలు: శ్రీశ్రీ. సంగీతం: సామర్తి. దర్శకుడు: ఎ. పి. నాగరాజన్.

ఉషా పిలింస్‌వారి "దైవశాసనం"లో దేవిక

ఢిల్లీలో తెలుగు చిత్రం 'కీలు బొమ్మలు' ప్రదర్శన

ఆంధ్ర అసోసియేషన్ (రిజిష్టర్డు) ఢిల్లీ వారి సహాయార్థం, హైదరాబాదు మూవీస్‌వారు ఇటీవల నిర్మించిన తమ 'కీలుబొమ్మలు' చిత్రాన్ని మేనెల 23వ తేదీన స్థానిక 'గోల్చా' థియేటరులో ప్రదర్శించారు. ప్రదర్శనకు కేంద్ర మంత్రులు సర్వశ్రీ సంజీవయ్య. డి ఎస్. రాజు, వి.ఎస్.మూర్తితదితర ఆంధ్ర ప్రముఖులు పలువురు హాజరయ్యారు.

ఈ చిత్రము అంతకుముందు రాష్ట్రపతి భవనంలో ప్రత్యేకముగ ప్రదర్శింపబడి వారి ప్రశంసల నందుకొన్నది.

ఈ చిత్ర ప్రదర్శన సందర్భంలో ఢిల్లీకి విచ్చేసిన చిత్ర సహాయ దర్శకుడు శ్రీ వి. సాంబశివరావుగారి గౌరవార్థం ఆంధ్ర అసోసియేషన్ తేనీటి విందు ఏర్పాటు చేసింది. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. రాజుగారు ఈ సందర్భములో ముచ్చటిస్తూ హైదరాబాదు మూవీస్‌వారు చూపిన ఔదార్యాన్ని ప్రశంసించారు. శ్రీ సాంబశివరావు ఉచిత రీతిని జవాబిచ్చారు.

ఆకాశవాణి సంగీతం పోటీలు

యువ కళాకారులకు ప్రోత్సాహం కల్పించే నిమిత్తం ఆకాశవాణి, అఖిలభారత సంగీతపు పోటీలు నిర్వహించు తున్నది ప్రాథమిక పోటీలు ఆకాశవాణి వివిధ కేంద్రాలలో జరుగుతాయి. కర్ణాటక సంగీతానికి మద్రాసు కేంద్రం లోనూ, హిందుస్థానీ సంగీతానికి ఢిల్లీ కేంద్రం లోనూ అఖిలభారత పోటీలు నిర్వహిస్తారు 1965 జులై 10 తేదీనాటికి 16 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు గల కళాకారులు యీ పోటీలో పాల్గొన వచ్చును అయితే వారు ఇంతకు ముందు పిల్లల కార్యక్రమాలలో తప్ప మిగతా ఆకాశవాణి సంగీత కార్యక్రమాలు పేటిలోనూ, పాల్గొని యుండరాదు. గాత్ర సంగీతంలోనూ, వాద్య సంగీతంలోనూ, బృంద గానంలోనూ ఈ పోటీలు జరుగుతాయి. ప్రాథమిక పోటీలు ఆకాశవాణి వివిధ కేంద్రాలలో 1965 జులై 19 వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు ఏర్పాటవుతాయి.

ఈ పోటీలలో పాల్గొనగోరే కళాకారులు తమకు సమీపంలోగల ఆకాశవాణి కేంద్రం డైరెక్టరుకు వ్రాసి దరఖాస్తు ఫారాలు తెప్పించుకొన వచ్చును. అభ్యర్థులు తమ దరఖాస్తులను 1965 జూన్ 19 వ తేదీలోగా ఆయా కేంద్రాలకు పంపుకోవాలి

'జ్వాలాద్వీపరహస్యం'

మధు పిక్చర్స్‌వారి 'జ్వాలాద్వీపరహస్యం' చివరిదశలో వుంది. త్వరలో విడుదల కావచ్చు ఇందులో కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల సూర్యకళ, బాలకృష్ణ, సత్యనారాయణ,విజయ, పహిల్వాన్ కాంతారావు, కుమారి సరస్వతి మొదలగువారు నటీనటులు. "లే, లే, లేత వయసు" "చక్కలిన్ని చూస్తున్నాయి" "ఎన్నడు చూడని అందాలు" "దాలు చెలి దాలురే" "రావోయి, రావోయి" "నమో నాగదేవ" రికార్డులు జూన్ మొదటివారానికల్లా విడుదల కావచ్చునట. ఈ పాటలన్నీ శృంగార ప్రధానాలట, ఇందులో భయంకర దృశ్యాలు, కత్తి యుద్ధాలు విశేషమట్టున్నాయి.

మాటలు: జి. కె. మూర్తి, పాటలు: దాశరథి, నారాయణరెడ్డి, జి. కె మూర్తి, ఛాయ: వెంకటరత్నం, దర్శకత్వం: విఠలాచార్య, విడుదల: నవయుగ

నలందా ప్రొడక్షన్స్ "టీన్ డెవిల్స్"లో కల్పన, నిమి

తుంగభద్ర ఆనకట్టపై డాక్యుమెంటరీ

"సమృద్ధిని సాధించే నదులు" అన్న శీర్షికతో ఫిల్మ్ విభాగంవారుతుంగభద్ర ఆనకట్టను గురించి తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రాన్ని మే 21 న విడుదల చేశారు.

తుంగ, భద్ర అన్న రెండునదులకలిసితుంగభద్ర నది అవటానికి ముందు, ఈ నదుల జలాలను మానవుడు వివిధంగా వినియోగించిందీ, ఈ చిత్రంలో వివరించారు. భద్రనది పైన ఆనకట్ట నిర్మించటానికి ముందు యీ ప్రాంతంలో ప్రజల స్థితిగతులు, యిక్కడ పండే పంటలు మొదలైనవిగూడా ఈచిత్రంలో వివరంగా చూపించారు. అంతేగాక ఆనకట్ట నిర్మించిన తర్వాత ఈ ప్రాంతంలో కాందిశీకులకు పునరావాసంకల్పించడం ఈచిత్రంలో చూడవలసిన ప్రధానాంశం.

శ్రీనివాసమూవీస్‌వారి "సింగపూర్ సిఐడి"లో సరోజాదేవి, శివాజీగణేశన్

క్రొత్తవారికి అవకాశం

చిత్రకళాంజలి అనే నూతన సంస్థ హైదరాబాద్‌లో స్థాపించబడినది. ఈ సంస్థ తెలుగు, హిందీ భాషలకి ఒకేసారి ప్రముఖ తారాగణంతోపాటు నూతన నటీనటులను వెండి తెరకు పరిచయం చేయాలని కూడా నిర్ణయించుకున్నది.

చదువు సంస్కారంతోపాటు. నాటకానుభవం, కళాభిరుచిగల నూతన యువతియువకులు మూడు కార్డు సైజు ఫోటోలను, 1. ప్రొఫైల్ 2 ముఖము మాత్రంకోజ్ 3 ఫుల్ ఫోటోలను పంపవలయును, ఇంటర్వ్యూకు వచ్చినప్పుడు ఖర్చులువారు స్వంతంగా భరించవలెను. ఆగష్టు 15 నుండి షూటింగ్ ప్రారంభించ బడును ఈ దిగువ చిరునామాకు దరఖాస్తులు ఫోటోలు 20-6 65 లోపల పంపవలయును చిత్రకళాంజలి 19-2-906/స్కార్వాన్ హైదరాబాద్-6

ఐదునిముషాలు

(6 వ పేజీ తరువాయి)

దేనికో తృప్తి పడుతుంది...

"నాన్నను చూడటానికి వెళుతున్నాం, కన్నా ..నాన్న...నాన్న, నిన్ను చూడాలన్నారట."

గోపాల్‌కు ఏకవచనంలో: వాళ్ళ 'నాన్న' మాట వింటే: ఆనందంతో నన్ను గట్టిగా కౌగిలించుకొని, అమ్మా ..నాన్న...నాన్న [illegible]. నాన్న యింటికి వచ్చి ఈ సారి లడ్లు, పిప్పరమెంట్లు, బిళ్ళలు, ఓహో 'ఇన్ని' తెస్తారు, కదమ్మా .మరి నేను చెల్లికిఒక్కటి కూడ యివ్వను. నేను 'నాన్నకొడుకు'ని గదూ, చెల్లి, 'అమ్మకూతురు' నాగడ్డం పట్టుకొని, నా ముఖాన్ని వాడివైపు త్రిప్పుకొని అన్నాడు.

పిచ్చితండ్రీ ..నాన్నకొడుకువా? నాకొడుకువు కాదూ? ..గుండె బద్దలయి పోతోంది. వీడినాన్న...ఒంటరిగా కూర్చొని మృత్యువు ఆసన్నమవుతున్న సమయంకోసం క్షణాలను, వేళ్ళమీద లెక్కపెడుతున్నారు. ఇంకెక్కడి నాన్న... కంఠంనుండి మాటలు పెగుల్చుకుని చెప్పాను.

"బాబూ భగవంతుడ్ని తలుచుకో... దణ్ణం పెట్టు .."

కప్పుకొన్న పమిట చెరగు వాడు ముఖంనుండి లాగి, బాబు అన్నాడు. "అమ్మా నాన్నను మనతో ఇంటికి తీసుకెళ్దామే .. నాన్న నాకు మోహన్ లాంటి 'సైకిల్' తెస్తానన్నాడే ... అమ్మా వాడు నన్ను ఆ సైకిలు అసలు ముట్టుకోనివ్వడు నేను దాన్ని అంటుకుంటే అది విరిగిపోతుందట... నిజమేనా అమ్మా? సైకిలు అంటుకుంటే విరిగిపోతుందా?... మరి మరి చెల్లిని కూడా ముట్టుకోనివ్వడే ..అమ్మా... చెల్లి నిన్న వాడి పలక పగలగొట్టేసింది. పలక లాక్కుంటే చూడు ... ఎలా కొరికిందో ... నేను నాన్నతో చెప్తానుండు"

* * *

"శిక్షకెళ్ళు" జైలర్ ఆజ్ఞ ఇచ్చారు, ఒక పోలీసు మమ్మల్ని వెంటబెట్టుకుని లోనికి తీసికెళ్ళాడు. చీకటి గదులు... అబ్బ ః... ఆ చువ్వల వెనుక గడ్డాలు పెంచుకొని తపోనిష్ఠలో మునిగిపోయారు ద్రవాళ సంతాపలు...ఒకటి .. రెండు .. మూడు ..... వందలు ... వేలు .. వీళ్ళ భార్యలందరూ నాలాటి అభాగినులే.

ఒక చీకటి కొట్టుము సమీపించగానే 'ఆగ' మని సంజ్ఞ చేశాడు పోలీసు. బాబు భయపడి నా కాళ్ళకు చుట్టవేసికొని, గట్టిగా నా చీర పట్టుకున్నాడు పోలీసు పిలిచారు.

"ప్రకాష్"

నేను బ్రుక్కిపడ్డాను, నిండు ప్రాణాలను, ఉరితాటిలో గింగిలా తన్నుకొని ప్రాణాలు విడిచే మనుషులను యిక్కడ పొదుచుకాదు. జీవితపు అంతిమ ఘడియలు సమీపించిన ఖయిదీలు ఉంటారిక్కడ ఇక్కడ ప్రాణాలు ఆహుతి చేసుకొన్న మానవుల వేడి నిట్టూర్పులతో, ఉచ్ఛ్వాస, నిశ్వాసాలతో ఈ యిటికలన్నీ ఎట్లా కాలిపోయ్యాయి ఈ చీకటిగదిలో నిండిన కన్నీటిప్రవాహంలో సత్యసంధులందరూ మునిగిపోతారు. మనసు అను అనటానికైతే మృత్యువు ఈ గదిలో చిర నివాసం ఏర్పరచుకొంది.

ఆ చీకటిలోనుండి 'గంగల' మంటూ శృంఖలాలు కదిలిన సవ్వడి. చీకటిలోనుండి ఆకారం ముందుకొచ్చింది ,.. మట్టి కొట్టుకు పోయినతల, కసుబాసు లు, చిరుగడ్డం .. కృశించిన దేహంతో చువ్వలవెనుక నిలబడ్డాడు... అంధకార కూపంలో నివసించే 'ప్రకాష్' వీరే ..

అంధకార బంధురమైన నా జీవితపు అంతిమజ్యోతి... ప్రకాష్. మా సంసారపు జీవనజ్యోతి .. నా బాబుకు ప్రియమైన ప్రకాష్, రేపిపాటికి, బాబుకు ప్రకాష్‌లేడు... రేపటినుండి 'తండ్రిలేని పిల్లవాడు'బాబు —

"ఐదు నిముషాలకన్నా ఎక్కువ మాట్లాడకూడదు... త్వరగా" పోలీసు అన్నాడు...

"ఆగు ..దూరంగా నిలబడు...ఖైదీని ముట్టుకోకు...అనటానికి ఏమీయివ్వకూడదు."

అమ్మో ః... ఎంతవికారంగా తయారు చేశారు వారిని ..మెత్తని, ఉంగరాల జుట్టును నున్నగా గొరిగించారు... ఆ గళ్ళగళ్ళ బనియను, లాగు వారి బట్టలేమయ్యాయి?... కళ్ళలో నీరు యింకిపోయి, నిర్జీవంగావున్నాయి చూస్తూ, చూస్తూ, భూమిపై సాగిలపడి, మోకరిల్లాను. "బాబూ ..నాన్నకునమస్కారం పెట్టు" నేను అంటూండగనే వాడితల ఆ చువ్వలపైకి వంగింది .. చిన్న చేతులు రెండూ జతచేర్చి, "నాన్నా ... నమస్తే ..." అన్నాడు.

"సుఖంగా ఉండండి .. ఇదే, నా చివరి దీవెనలు. ఇకనే చెప్పేదేముంది రేపు ఉదయాన్నే వచ్చి, నా శవాన్ని తీసుకెళ్ళు ... నేను ఈ విషయం జైలర్‌తో, చెప్పాను" వారి కంఠం రుద్ధమైపోయింది.

'నాన్నా...వెళ్దాం పద..." బాబును దగ్గరగా లాక్కున్నాను. చువ్వలవద్దనుండి "నేను నీతో రాకూడదు కన్నా ..నేను మరో ప్రపంచంలోకి వెళ్ళిపోతున్నాను ..అమ్మను విసిగించకుండా బాగా చదువుకో..."

నేను తలపైకెత్తి చూశాను. వారి కనుకొలకులనుండి 'టప్ - టప్' మని రాలి పడుతున్నాయి అశ్రువులు. రెండువారికడతేలాయి. కిటికీ చువ్వలు రెండుచేతులతో గట్టిగా పట్టుకొన్నారు.

"నాన్నా: చెల్లి లేచి ఏడుస్తూంటుంది. వెళ్దాంపద ..నాన్నా: చెల్లి నా పలక పగల గొట్టింది, క్రొత్తది కొనుక్కురా..."

"విన్నావా ... 'బాబు' పలక పగిలి పోయిందంది, కొత్తపలక తెచ్చివ్వు" వారన్నారు బొంగురు గొంతుతో.

కళ్ళు బైర్లు కమ్ముకొని పోయి, అంతా నల్లగా కన్పించింది. వారు మాట్లాడుతున్న మాటలు, అంతా అయోమయంగా విన్పిస్తాయి. పిచ్చిదానిలా వారివేపే చూస్తూ, సమాధానం చెప్పకుండా నిలబడి పోయాను. మళ్ళీవారే అన్నారు - "సుఖంగా బ్రతకండి...పిల్లలను ప్రేమతో చూడు...బాబును నీ [illegible] పదిలించు...సీదీ: బాబునిలా యివ్వు..." చువ్వల మధ్యగా చేతులు చాచారు

"నా కోసం దిగులు పడకు...ఎలా జరిగేది అలా జరుగుతుంది..." బాబుని దగ్గరకు తీసికొన్నాను.

"ఇంకా ... ఇంకా ..." నా గొంతులో మాటలు గొంతులోనే ఉండిపోయ్యాయి, గుండె వెక్కిళ్ళు కన్నీరుగా మారి, మా బాబు కళ్ళనుండి జారి ఒలికిపోయ్యాయి.

పోలీసు అరిచాడు- 'ఇక పదండి... ఐదు నిముషాలు పూర్తయ్యాయి. ఊ ..పదండి..."

నా తలపై చేయివేసి వారు చెప్పారు. — 'దేవుడు నిన్ను కాపాడుతాడు. మళ్ళీ జన్మలో తిరిగి ..." — నా కాలు పట్టుకొని. చువ్వల నుండి నన్ను లాగి పారేశాడు పోలీసు

"త్వరగా బయటికి నడువు... ఊఁ ... నడూ: టైమై పోయింది ...పో..." పోలీసు లాఠీతో పొడిచాడు.

పుస్తక స

మన

శ్రీ వావిలాల గో

వెల: రు.
అమరావతి ప్రెస్, ఆ
ప్రైవేటు లిమిటెడ్. వి
దాద్-1.

మూడవ పంచవ
మరొక సంవత్సరంలో ముగియను
ప్రణాళిక ప్రారంభం కానున్నది.
శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు
కాల్ని వ్రాయడం సముచితంగానే

అయితే ప్రణాళికలు కొనసాగ ప్రజలకు - అత్యధికులైన సామాన్య లకు. అట్టడుగునవున్న పీడితులకు, లకు.వాటి ప్రయోజనం అందటంలేదు. ధరలు మాత్రం అపరిమితంగా పెరిగి ప్రాణాలను పీల్చివేస్తున్నాయి. ముఖ్య ఇటీవలి కాలంలో ఇది మరీ హెచ్చు 1961 సెప్టెంబరు — 1964 సెప్టెంబరు మధ్య ధరలు 44.4 శాతం పెరిగాయి. 196 జనవరి నుండి 1965 జనవరి లోపల ఏ కోనే 31 శాతం ధరలు పెరిగాయి, దీ బట్టి నిర్ణీతాదాయాలు గల మధ్య తరగతి తరగతులు [illegible] సంగతి వేరే చెప్పాలా?

ప్రణాళికల మూలంగా జరిగిన అభివృద్ధి ఫలితం ఇనప్పెట్టెల లోనికి వెళ్లుతున్నదిగాని, బాటాకు బట్టల్లోకి రావడంలేదు. పైగా బాటాకు బట్టలు అధిక ధరల శాపిడికి ఆ కంలో కొట్టుకు పోతున్నవి.

1961-52 లో రు. 100 కోట్లున్న కేంద్ర ప్రభుత్వ పన్నులు 1965 - 66 నాటికి రు. 1827 కోట్లయ్యాయి. మరొకవక్క ద్రవ్యోల్బణం ముట్టుముట్టింది. ప్రభుత్వ యంత్రాంగం అసమర్థత, అవినీతివల్ల దొంగ వ్యాపారులు పెచ్చరిల్లారు. అన్నికలిసి ప్రజలకు 'అధికధరలు'గా మహమ్మారి రూపంలో అగుపడుతూంది.

అయితే లక్ష్మీపుత్రులు కొందరు ఎప్పుడు లేని విధంగా ఎగవేస్తున్నారు, అలాంటిది ఏటా రు 500 కోట్లుంటాయని ఒక బ్రిటిష్ నిపుణుని అంచనా

ఈ ప్రణాళికలోకూడా కొన్ని రాష్ట్రాలు అన్నిట్లోను పెద్ద భాగస్తులే. ఉదాహరణకు ఇప్పటికే మహారాష్ట్రలో సగటు తలసరి ఆదాయం రు. 468, భారతదేశ తలసరి ఆదాయం రు. 385 నాల్గవ ప్రణాళికలో రు1500 కోట్లు వ్యయం చేసినా నాల్గవ ప్రణాళికాంతానికి ఆంధ్ర రు 448 లకు మాత్రమే అందుకోగలదట.

ఇక మద్రాసు రాష్ట్రంవారి 'మిన్న విస్తరి' సంగతి వేరే చెప్పనక్కరలేదు.

మన ఆంధ్రకు సంబంధించినంత వరకు వక్కింగు గ్రూపువారు 825 కోట్ల రూపాయలు వ్యయమయ్యే ప్రణాళికను సిద్ధపరచగా అది 700 కోట్లకు కుదింపబడింది.

కాని బాగావెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్‌లో నాల్గవ ప్రణాళికా వ్యయం 1500 కోట్లు అయి వుండాలని మన ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు. అయితే ఏమవుతుందో

ప్రణాళిక అంటే ఏమేమపని చేయాలి? వాటి కెంతెంత వ్యయం కావాలో అదేదేనా ఇంకేమున్నాలేదా? ప్రణాళిక మూలంగా అభివృద్ధి అయిన జాతీయ సంపద అందరు ప్రజలకూ సక్రమంగా లభించనియ్యకుండటం ప్రణాళికేతరమా? దీన్ని ప్రభుత్వాధి నేతలు సూత్రప్రాయంగా అంగీకరించి ఆశ్చర్యం నటింత సమేగాని క్రియలో చేసింది ఏముంది

మరిప్రజ ఏమిచేయాలి: ప్రణాళికలను బాగా అధ్యయనం చేయాలి. వీటిని ఉపయోగించుకోవాలి. ప్రజలు ఈ ప్రణాళికలను తమ ప్రణాళికలుగా చేసుకోవాలి. అప్పుడే అవి ప్రజాస్వామికమైన నిజమైన ప్రణాళికలు అవుతాయి.

ఈ విషయాలన్నీ గ్రహించటానికి ఈ పుస్తకం బాగా ఉపకరిస్తుంది. అనేకపట్టికలతో రచయిత విషయాన్ని సవివరంగా చర్చిస్తూ చేశారు. ధైర్యంగా పరిశీలించారు.

— బంకా చిన్నరామప్ప

స్వీకారం

శ్రీ శ్రీనివాసశతకం

రచన: ప్రచురణ: శ్రీ సోమయాజుల
శ్రీరామదత్తాత్రేయశర్మ
అండవల్లి, [illegible]

* * *

ఆత్మార్పణ (నాటకం)

వల్లమూడి సీతారామారావు.
వెల: రెండు రూపాయలు.
శాంతి సాహితి - బాపట్ల.

* * *

మానవ జీవితము గాంధీ మహాత్ముడు

విద్వాన్ రావెళ్ళ రామయ్య
వెల: 15 రూపాయలు
అన్నపూర్ణా పబ్లిషర్సు,
ఏలూరురోడ్డు, విజయవాడ.

సరిహద్దుల్లో పాక్ సైనిక సంచలనం

యుద్ధవిరమణ శ్రేణి పొడవునా అనేక రంగాలలో కాల్పులు

న్యూఢిల్లీ, మే 28

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణివద్దగల కర్గిల్ రంగంలో ఒక వారం విరామానంతరం తిరిగి పాక్ సైనిక సంచలనం ప్రారంభమైనట్లు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి. యుద్ధవిరమణ శ్రేణి పొడుగునా పెక్కు రంగాలలో కాల్పులు జరిగాయి. వివిధ రంగాలలో దాదాపు 10 మంది పాక్ సైనికులు వధించబడ్డారు.

[illegible]నాడు రెండు పాక్ సైనిక పటాలాలు [illegible]విరమణ శ్రేణికి అడ్డంగా మన గస్తీ [illegible]ం వైపు పురోగమించటాన్ని మన [illegible] గమనించారు. ఇవి మన [illegible] పెద్దగా వున్న కేంద్రాలలో [illegible].

[illegible] గస్తీ జవానులు పాక్ సైనికులపై [illegible] దెబ్బతీసి వారిని తరిమివేశారు. పాక్ [illegible] యుద్ధ విరమణ ఉల్లంఘనల గురించి [illegible]. పరిశీలకులకు ఫిర్యాదు చేయబడింది.

చాంబారంగంలో కాల్పులు

యుద్ధవిరమణ శ్రేణిపై వున్న చాంబా రంగంలో పాకిస్తాన్ సైనికదళం దాడిచేసింది. భారత గస్తీదళం ఈదాడిని త్రిప్పి కొట్టింది. కాల్పుల అనంతరం చనిపోయిన ఒక పాక్ సైనికుని శవాన్ని వదలివేసి పాక్ సైనికులు యుద్ధవిరమణ శ్రేణికి అడ్డంగా పారిపోయారు. వీరు బయటపడి పారిపోయేందుకు మార్గం చేయడానికై యుద్ధవిరమణ శ్రేణిపై పాక్ గస్తీ స్థావరాలు కాల్పులు సాగించాయి. తిత్వాల్, ఉరీ మెంధార్ నౌషెరా రంగాలలో గత రెండు రోజులలో పాక్ సైనికులు యుద్ధ విరమణ శ్రేణిపై కాల్పులు సాగించారు.

లాఠితిల్లా దుమబారి రంగంలో కాల్పులు

షిల్లాంగ్, మే 28

అస్సాం తూర్పు పాకిస్తాన్‌లోని లాఠితిల్లా దుమబారి రంగంలో పాక్ సైనికులు నిన్న నిర్విరామంగా కాల్పులు సాగించారని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు. ఈ సరిహద్దు ప్రాంతమంతటా పాక్ సైనిక బలగాలు గణనీయమైన సంఖ్యలో కేంద్రీకరించబడి వున్నాయి.

వీరు సిల్హెట్‌లోని రమానీర్ ప్రాంతంలో కందకాల త్రవ్వకం బంకర్ల నిర్మాణం భారీ యెత్తున కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణి ఉల్లంఘనలు

శ్రీనగర్, మే 28

ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్న పాక్ సైనిక దళాలు నిన్న 20 సార్లు కాశ్మీర్ లోయలో యుద్ధవిరమణ శ్రేణిని ఉల్లంఘించి, భారత గస్తీ దళంపై కాల్పులు సాగించారు. భారతగస్తీదళం సాగించిన ఎదురు కాల్పుల్లో 5 గురు పాక్ సైనికులు మరణించారు. ఇంకా అనేక మంది గాయపడ్డారు.

తిత్వాల్, కెరాన్ రంగాలలో కూడా పాక్ సైనికులు బంకర్లను నిర్మిస్తూ అదనపు బలగాలను కేంద్రీకరిస్తున్నారు. తమ రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేసుకుంటున్నారు.

పాక్ గస్తీదళంలోని 12 మంది సైనికులు ఈనెల 28 వ తేదీ సాయంత్రం కెరాన్‌కు దక్షిణంగా యుద్ధవిరమణ రేఖను దాటి భారత [illegible] అగ్రశ్రేణి గస్తీ స్థావరం వైపుగా చొచ్చుకువచ్చారు. అక్రమ ప్రవేశదార్లను భారత గస్తీదళం వెంటనే కనిపెట్టి ఎదురు కాల్పులు సాగించింది. ఈ సందర్భంగా ముగ్గురు పాక్ సైనికులు వధించబడ్డారు. మిగిలినవారు రక్షణ తీసుకున్నారు.

వీరిని పట్టుకొనడానికి భారత గస్తీ దళం ముందుకు వెళ్ళేలోగానే చనిపోయిన శవాలను అక్కడే వదలివేసి మిగిలిన పాక్ సైనికులు పలాయనం చిత్తగించారు.

నెల 25 వ తేదీన జరిగిన ఉల్లంఘనలో పాక్ సైనికులు తిత్వాల్‌కు ఉత్తరంగా యుద్ధవిరమణశ్రేణిని దాటివచ్చి బంకర్లు నిర్మాణం ప్రారంభించారు. వీరిని కనిపెట్టి భారత గస్తీదళం కాల్పులు సాగించి ఇద్దరు శత్రు సైనికులను వధించింది మిగిలినవారు తమ వారి భూభాగంలోకి పారిపోయారు.

పాక్ పత్రికల యుద్ధోన్మాదం

కరాచీ, మే 28

"భారత - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధమే వస్తే అదేమీ ఆషామాషీ వ్యవహారంగా వుండదు. అది అత్యంత భయానకంగా ఉంటుంది. భారత నాయకులు ఈ విషయాన్ని గుర్తించడం లేదు" అంటూ పాకిస్తాన్ ప్రముఖ ఆంగ్ల దిన పత్రిక డాన్ ఈ రోజు ఒక సంపాదకీయం రాసింది.

"యుద్ధం చేయడం తప్ప విధి లేకపోతే పాకిస్తాన్ ఆత్మరక్షణకు మాత్రమే పరిమితం కాబోదు" అంటూ ఆపత్రిక హెచ్చరించింది.

మార్నింగ్ న్యూస్ అనే మరో పత్రిక కూడా అదే ధోరణిలో సంపాదకీయం రాసింది.

"మాపై యుద్ధం ప్రకటిస్తే అమీ తుమీ తేల్చివేస్తాం" అంటూ అయూబ్‌ఖాన్ యీ వారం చేసిన ప్రకటనలను యీ పత్రిక ప్రస్తావించింది.

కచ్ రాన్ తగాదాను మిగతా భారత - పాక్ సరిహద్దు వివాదాలనుండి వేరు చేయడానికి వీల్లేదు. సరిహద్దుల్లో ఎక్కడ తగాదా జరిగినా దాని ప్రభావం మొత్తం సరిహద్దుపై పడుతుంది.

"భారత పాకిస్తాన్‌లమధ్య యుద్ధం. యీ ఉపఖండం మొత్తాన్ని అనేక వందల సంవత్సరాల వెనుకకు లాక్కొని వెడుతుంది.

"సిపాలోనూ బియార్‌బెట్‌లోనూ వారు మా దెబ్బ చాలా కొద్దిగా చవిచూశారు పలాయనం చిత్తగించారే తప్ప నిలిచి పోరాడితే యుద్ధం అంటే యేమో తెలిసేది" అంటూ డాన్ రాసింది.

బ్రిటిష్ ప్రధాని లేఖపై ఉన్నతస్థాయిలో పరిశీలన

న్యూఢిల్లీ, మే 28

ఈ తాజా బ్రిటిష్ ప్రతిపాదన ఫలితంగా కచ్ రాన్ వివాదం విషయంలో యేర్పడిన ప్రతిష్టంభనలో యింతవరకు ఎలాంటి మార్పు లేదు.

బ్రిటిష్ ప్రధాని ప్రతిపాదనలను ఈరోజు మధ్యాహ్నం మంత్రివర్గ అత్యవసర కమిటీలో చర్చించారు.

ఒకటి రెండు రోజుల్లో బ్రిటన్‌కు సమాధానం పంపించటం జరుగుతుంది

కచ్ రాన్ వివాదప్రాంతంలో యథాపూర్వస్థితి సంతృప్తికరమైన పద్ధతిలో యేర్పడితే తప్ప యీ సంప్రతింపులు ముందుకు సాగడం వుండదని భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు పత్రికల వారికి చెప్పారు.

మంత్రివర్గ కమిటీ చర్చ అంతా కచ్ రాన్ ప్రాంత వివాదానికే పరిమితమైంది. ఈ వివాదాన్ని మిగతా సరిహద్దు తగాదాలతో ముడి పెట్టరాదనే భారత ప్రభుత్వ వైఖరి పునరుద్ఘాటించబడినట్లు తెలుస్తున్నది.

బోర్గిబా సూచనకు అరబ్ శిఖరాగ్రసభ తిరస్కరణ

అరబ్ లీగ్‌నుండి ట్యునీషియాను బహిష్కరించాలని పాలస్తీనా విముక్తి ఉద్యమ నాయకుని కోరిక

కైరో, మే 27

పాలస్తీనా విముక్తి విషయంలో ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబా చేసిన ప్రతిపాదనలను అరబ్‌రాజ్యాల శిఖరాగ్రసభ నేడు పూర్తిగా తిరస్కరించింది.

సామ్రాజ్యవాదం నుండి అరబ్ ప్రపంచాన్ని విముక్తి చేయవలసిన ఆవశ్యకతను ట్యునీషియా అధ్యక్షుడు విస్మరించి ఈ ప్రతిపాదన చేశారని శిఖరాగ్రసభ తీర్మానించింది.

ఈ రోజు రాత్రంతా ట్యునీషియా వైఖరిపైనే చర్చలు జరిగాయి. అన్ని దేశాల ప్రతినిధులు మాట్లాడారు.

ట్యునీషియాపట్ల ఈజిప్టు ప్రతినిధి చాలా హుందాయైన వైఖరి అవలంబించారు.

అరబ్‌లీగ్ నుంచి ట్యునీషియాను బహిష్కరించాలని పాలస్తీనా విముక్తి ఉద్యమ సంఘటన అధ్యక్షుడు చేసిన సూచనను శిఖరాగ్ర సభ తిరస్కరించింది.

ట్యునీషియాపట్ల మెతకతనంగా వ్యవహరించినందుకు నిరసనగా పాలస్తీనా విముక్తి ఉద్యమ నాయకత్వ పదవికి అహ్మద్ షుకైరీ రాజీనామా చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

తన సూచనను శిఖరాగ్ర సభ అంగీకరించక పోయే సరికి షుకైరీకి కళ్ళనీళ్ళ పర్యంతం అయినదనీ, ఈజిప్టు, మొరాకోలు పదే పదే విజ్ఞప్తి చేసినా ఆయన రాజీనామా ఇచ్చారని తెలుస్తోంది.

తన రాజీనామా వార్త యదార్థమేనని షుకైరీ రాయిటర్ విలేకరికి తెల్పారు.

షుకైరీ రాజీనామాను ఆమోదించరాదని అరబ్ లీగ్ కౌన్సిల్ ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ట్యునీషియాకు కువాయత్ సహాయం రద్దు

కైరో, మే 28

పాలస్తీనా సమస్యపై ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గిబా వైఖరికి నిరసనగా తాను ఇస్తానన్న ఋణం రద్దు చేయడానికి కువాయత్ ప్రభుత్వం నిశ్చయించిందని కువాయత్ ఉపప్రధాని షేక్ సబ్బాష్ పత్రికా గోష్ఠిలో తెలియ చేసిన విషయం పత్రికలు ప్రచురించాయి. అరబ్ రాజ్యాల అధినేతల సమావేశానికి తమ ప్రభుత్వ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న షేక్ సబ్బాష్ యీ విషయాన్ని ఈజిప్టు దిన పత్రిక 'అల్ అహ్రాం' విలేకరికి తెలియచేస్తూ సబ్బాహ్ యీ మొత్తం అప్పు కోటి పౌండ్లు అని అందులో 40 లక్షలు ట్యునీషియాకు ఇదివరకే యివ్వడం జరిగిందని అన్నారు.

చట్టబద్ధమైన బియ్యం రేషనింగ్‌కు ఆందోళన

కేరళ కమ్యూనిస్టు సమితి తీర్మానం

తిరువనంతపురం, మే 28

రాష్ట్ర ప్రభుత్వం ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని చేయాలని, ప్రస్తుత బియ్యం రేషన్‌ను 6 ఔన్సులనుండి 12 ఔన్సులవరకు పెంచాలని, ప్రస్తుత సాధారణ రేషన్ స్థానే చట్టబద్ధమైన రేషన్ యేర్పాటు చెయ్యాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 5వ తారీఖునుండి ఒక వారంరోజులపాటు రాష్ట్రవ్యాపితంగా ఆందోళనా కార్యక్రమాన్ని జరుపవలసిందిగా కేరళ కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. తిరువనంతపురంలో యీ నెల 25 న కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం జరిగింది. ప్రస్తుతం యిస్తున్న బియ్యం రేషన్ ప్రజలకు చాలదనీ వచ్చే వర్షాకాల నెలల్లో యిదే బియ్యం రేషన్ కొనసాగితే ప్రజలకు పూహించరానటువంటి కష్టాలు కలుగుతాయనీ, కర్రపెండలం లాంటి ఆహారపదార్థాలు యీ సమస్యను పూడ్చలేవని యీ సమితి సమావేశంలో తీర్మానం చేయబడింది.

దక్షిణ మండలంలో అనుమతించబడ్డ బియ్యం రవాణా పద్ధతివల్ల బియ్యం ధరలను అదుపులో పెట్టడం కేరళలో సాధ్యం కాదని, ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ ద్వారానే యీ ఆహారధాన్యాల పరిస్థితిని పరిష్కరించడానికి వీలవుతుందని ఇంకొక తీర్మానంచేయబడింది. సాధ్యమైనంత త్వరలో కేరళలో రాష్ట్రపతి పరిపాలనను అంతంచెయ్యాలని, మంత్రివర్గ యేర్పాటుకై వెంటనే సాధారణ ఎన్నికలు జరిపించాలని యీ సమితి తీర్మానించింది. ప్రస్తుత పరిపాలన ప్రజల అవసరాలను తీర్చలేక వైఫల్యం చెందిందని కూడా తీర్మానించబడింది.

భారత దేశానికి ఫ్రాన్సు కొత్తరాయబారి

పారిస్, మే 28

భారత దేశంలో ఫ్రాన్సు కొత్త రాయబారిగా దారిడాన్‌ను నియమించినట్లు యీరోజు ఫ్రాన్సు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

జోర్డాన్ సాయుధ దళాలకు ఆదేశం

ఇజ్రాయేల్ దురాక్రమణ చర్యల్ని త్రిప్పికొట్టవలసిందని

న్యూయార్క్, మే 28

ఇజ్రాయేల్ దురాక్రమణ చర్యలను త్రిప్పి కొట్టడానికి తమ సాయుధ దళాలకు ఉన్నత స్థాయిలో తగు ఆదేశాలు యిచ్చినట్లు జోర్డాన్ ప్రభుత్వం నేడు భద్రతా సంఘానికి తెలిపింది.

జోర్డాన్ తిరిగి హింసాచర్యలకు, విద్రోహ చర్యలకు పాల్పడుతున్నదని ఇజ్రాయేల్ ఆరోపించింది.

తమ ప్రజలమీద జోర్డాన్ జరిపిన దాడికి ప్రతీకారంగా ఇజ్రాయేల్ సైనికులు జోర్డాన్ భూభాగంలోకి చొరబడి దాడి దెబ్బతీశారని ఇజ్రాయెల్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నేడు వాషింగ్టన్‌లోని ఇజ్రాయేల్ రాయబారిని పిలిపించి, జోర్డాన్‌పై ఇజ్రాయేల్ తీసుకుంటున్న ప్రతీకార చర్యలనుగురించి చర్చలు జరిపారు

ఈ చర్చల సారాంశాన్ని తెలపడానికి అమెరికా విదేశాంగ అధికారులు తిరస్కరించారు.

గతరాత్రి ఇజ్రాయేల్ సైనికులు జరిపిన దాడిలో ఇద్దరు జోర్డాన్ దేశీయులు చనిపోయారని, పలువురు గాయపడ్డారని జోర్డాన్ సైనికాధికారులు తెలిపారు.

ఇజ్రాయేల్ సైనికులకు, జోర్డాన్ గస్తీ సైనికులకు మధ్య రాత్రి 1.30 గంటలకు కాల్పులు జరిగాయని, సరిహద్దు ప్రాంతంలోని భవనాలను డైనమైట్లతో ఇజ్రాయేల్ సైనికులు కాల్చివేశారని వారన్నారు.

ఇజ్రాయేల్ జరిపిన దాడివలన ఏర్పడిన పరిస్థితిని గురించి జోర్డాన్ సైనికాధికారుల ఉన్నత స్థాయీ సమావేశం చర్చించింది.

ఇజ్రాయేల్ జరిపినదాడినిగురించి కైరోలో జరుగుతున్న అరబ్ రాజ్యాధినేతల సమావేశానికి తెలిపారు.

ఇజ్రాయేల్ విదేశాంగమంత్రి బెదరింపు

ఇజ్రాయేల్‌కు ద్రోహంతలపెడితే అందుకు తగు ఫలితం అనుభవించక తప్పదంటూ ఇజ్రాయేల్ విదేశాంగ మంత్రి నేడు అరబ్ రాజ్యాలను బెదిరించారు.

జోర్డాన్ నదీజలాల మళ్ళింపు విషయమై అరబ్‌రాజ్యాలు రూపొందించుకున్న పథకాలను గురించి ఆవిడ ప్రస్తావించి, "అరబ్‌లు జోర్డాన్ నీళ్ళు తీసుకునే వరకు మనం ఊరుకోం. సరిహద్దులను ఎలా రక్షించుకుంటున్నామో అలాగే మన నీటివనరుల్ని రక్షించుకుంటాం" అన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి జూన్ నెలలో సోవియట్ యూనియన్ వెళ్తారు.

"అమెరికా జాతిని యుద్ధాగ్నిజ్వాలల్లోకి దించబోతున్నారా?"

వియత్నామ్ సమస్యపై వాషింగ్టన్ పాలకులకు 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక సూటి ప్రశ్న

న్యూయార్క్, మే 28

వియత్నాం రంగం విషయంలో అమెరికా ప్రజల కనుగప్పి సైనిక వ్యూహం పరంగా అనేక చర్యలు తీసుకోబడుతున్నవి. ఈ చర్యలు అమెరికానూ, ఆసియా దేశాలనూ ఒక పెద్ద యుద్ధంలోకి దించేవిగా పరిణమించాయి అంటూ న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు రాసింది

'అసలు అక్కడ యేమి జరుగుతున్నది, ఎందుకని అలా జరుగుతున్నది ప్రభుత్వం దేశ ప్రజలకు సంజాయిషీ యివ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

వియత్నాం సమస్యకు సైనిక పరిష్కారమంటూ యేదీ లేదని జాన్సన్ యిదివరలో చెప్పివున్నారు. కమ్యూనిస్టులు లొంగివచ్చే వరకూ ఆ రంగంలో ప్రతిష్టంభన కొనసాగించడమే తన లక్ష్యం అన్నట్లు ఆయన పరోక్షంగా ధ్వనించారు.

"జాన్సన్ ప్రకటించిన యీ విధానాన్ని వదులుకోవడం జరుగుతూ వున్నట్లయితే, ఆసియాఖండంలో పెద్దయుద్ధం తలపెట్టినట్లే అర్థం చేసుకోవలసి వుంటుంది. వాస్తవ పరిస్థితిని ప్రభుత్వం దేశప్రజలకు తెలియచెప్పాలి' అని ఆ పత్రిక జాన్సన్ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

వియత్నామ్ సంక్షోభం

(1 వ పేజీ తరువాయి.)

[illegible] వార్తా సంస్థ హానోయ్ విలేకరి తెలుపుతున్నారు

దక్షిణ వియత్నామ్‌లో కోటి జనాభా గల్గిన ప్రాంతం ఇప్పుడు వియత్‌కాంగ్ బలాల అధీనంలో వున్నదని ఆ విలేకరి తెలుపుతున్నారు.

హోచిమిన్ అభినందనలు

ఉత్తర వియత్నామ్ భూభాగంలో 1964 ఆగస్టు 15 తేదీనుండి నేటివరకు మొత్తం 800 అమెరికన్ విమానాలను నేలకూల్చిన ఉత్తర వియత్నామ్ సేనలను, ప్రజలను అభినందిస్తూ అధ్యక్షుడు హోచిమిన్ సందేశం పంపారు.

తొలి వార్తలు

దావంగ్, మే 28

దక్షిణ వియత్నాంలోని అమెరికన్ స్థావరాలలో ఒకటైన దానంగ్‌కు దక్షిణంగా వున్న ఉత్తర దక్షిణ ప్రాంతాలను కలిపే ఒక పెద్ద జాతీయ రహదారిపై వియత్కాంగ్ గెరిల్లాలు వరుసగా దాడులు జరపనారంభించారు

చూలాయ్ - అనే చోట గెరిల్లాలు దాడి చేసి ఒక అమెరికా నౌకా సైనికుణ్ణి చంపి వేశారు. మరో పదిమందిని తీవ్రంగా గాయపరిచారు.

ఈ దాడిలో అయిదుగురు గెరిల్లాలు చనిపోయినట్లు అమెరికన్ సైనికవర్గాల కథనం.

చూలాయ్ పరిసరాల్లో 4000 అమెరికన్ నౌకా సైన్యం వుంది.

అదే ప్రాంతంలోని క్వాంగ్‌టెన్ రాష్ట్రంలోకూడా గెరిల్లాలు ఒకే రోజున 5 సార్లు పెద్ద దాడులు చేశారు. ఈ దాడులు ప్రధానంగా వంతెనలపై కేంద్రీకరించబడ్డాయి.

ఈ రోజు గెరిల్లాలు టామ్‌కే ప్రాంతంలో [illegible] ఆటోమేటిక్ ఆయుధాలతోనూ టి.ఎన్.టి. బాంబులతోనూ ప్రభుత్వ సైన్యం అగ్రశ్రేణిపై దెబ్బతీశారు.

దక్షిణ వియత్నాం సైనికులు గెరిలా ప్రాంతాలలోనికి 15 మైళ్ళు దూరంగా చొరబడివెళ్ళి 69 మంది శత్రువులను చంపారనీ, మరో 72 మందిని బందీలుగా పట్టుకున్నారనీ అమెరికన్ సైనికాధికార కార్యాలయం ప్రకటించింది

సైన్యాధికారుల అరెస్టులు

సైగన్, మే 28

దక్షిణ వియత్నాం పోలీసులూ, సైనిక భద్రతాశాఖ అధికారులూ కలిసి, నిన్న సైగన్‌లో మరో 10 మంది సైనికాధికారులను అరెస్టు చేశారు. ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి గతవారం జరిగిన విఫలయత్నం సందర్భంగానే యీ అరెస్టులు జరిగినట్లు చెబుతున్నారు.

ఇంతవరకు సైనికాధికారులను గాని, పౌరులనుగాని మొత్తం 38 మంది సైగన్ ప్రభుత్వం అరెస్టు చేయించింది. ప్రభుత్వాన్ని కూలద్రోసేటందుకు జరిగిన ఈ కుట్ర కమ్యూనిస్టులు జరిపించేదని నిర్ధారణ అయిందంటూ ప్రకటించింది.

గత ఫిబ్రవరిలో జరిగిన తిరుగుబాటుకూ, గత వారంలో జరిగిన విఫల యత్నానికిగూడా సూత్రధారి అని చెప్పబడుతున్న కల్నల్ ఫామ్‌గాక్‌థావ్ ఇప్పటికీ ప్రభుత్వానికి చిక్కనే లేదు.

శ్రీ దినేష్ సింగ్ ఆగ్నేయాసియా పర్యటన

ముందుగా జపాన్ యాత్ర

హాంగ్‌కాంగ్, మే 28

జపాన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, లావోస్, కాంబోడియాదేశాలలో అధికారరీత్యా పర్యటించేటందుకు బయలుదేరిన భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఈరోజు యిక్కడకు వచ్చారు.

ఆయన రేపు టోక్యో వెళ్తారు.

ఆఫ్రో ఆసియా ప్రాంత వ్యవహారాలలో భారత జపాన్ దేశాలమధ్య వీలైనంత ఎక్కువగా యేకీభావం సాధించేటందుకు ఆయన కృషిచేయ తలపెట్టారు.

సోమవారంనాడు ఆయన జపాన్ విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్తారు. జపాన్ ప్రధాని ఇసాకు సాటోతో సంభాషణలు జరుపుతారు.

డా॥ సుబాంద్రియో చైనా పర్యటన

పెకింగ్, మే 27

చైనాలో రెండవసారి పర్యటించడానికి రేపు ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో యిక్కడకు రానున్నారు. శనివారం నాడు చైనా ప్రధానిని కలుసుకొనవచ్చునని తెలుస్తున్నది.

అల్జీర్సులో జరుగనున్న ఆఫ్రో - ఆసియా దేశాల మహాసభను గురించి సంభాషణలు జరుపవచ్చునని తెలుస్తున్నది.

బందరు రేవు అభివృద్ధికి రష్యన్ డ్రెడ్జర్

హైదరాబాద్ మే 28

మచిలీపట్నం రేవు అభివృద్ధి పనులకోసం రష్యానుండి కొన్న ఒక డ్రెడ్జరు యీ నెల చివరిలో రాష్ట్రఆరోగ్య మంత్రి, నెల్లూరు జిల్లాలోని కిష్టాపట్నం రేవు అభివృద్ధికోసం కొన్న మరో డ్రెడ్జరు జూన్ 15 న ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావుగారు నేడిక్కడ ప్రకటించారు.

నెహ్రూ స్మారకనిధి ఆర్.టి.సి. పనివారిచే రు. 80 వేల విరాళం

హైదరాబాద్, మే 28

నెహ్రూ స్మారకనిధికి ఆర్ టి సి ఉద్యోగులు, పనివారు తమ ఒకరోజు వేతనాన్ని (మొత్తం 80 వేల రూపాయలు) విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారు.

ఈ నిధి సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తొలి రోజుకే అంటే నేడు రు 500 ల మొత్తాన్ని నిధికి జమకట్టారు.

కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. వి. రాజు యీనాడు ఆర్. టి. సి. కేంద్ర కార్యాలయంలో నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

కౌలాలంపూర్‌నుండి వెలువడే ఒక ఆంగ్ల దిన పత్రికను మలేషియా ప్రభుత్వం నిషేధించింది.

టేక్‌చంద్ కమిటీ నివేదిక

రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం పరిశీలన

హైదరాబాద్, మే 28

మద్యనిషేధం సమస్య గురించి యేర్పాటైన టేక్‌చంద్ కమిటీ నివేదికపై కేంద్ర ప్రభుత్వం యింకా ఒక నిర్ణయానికి రానేలేదని రాష్ట్ర మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ యం. ఆర్. అప్పారావు నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్నిరాష్ట్రాలనుండి అభిప్రాయ సేకరణ జరుపుతున్నది రాష్ట్రస్థాయిలో తామూ సహకార, న్యాయశాఖల మంత్రులూ కలసి ఒక ఉపసంఘంగా యేర్పడి ఆ నివేదికను పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ధోరీ బొగ్గుగని ప్రమాదం వివరాలు

(1 వ పేజీ తరువాయి)

కారులు చెప్తున్నారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహే రేపు ఉదయం ప్రమాద ప్రదేశానికి వెళ్ళనున్నారు.

ఈ ప్రేలుడుకు కారణమేమిటో ఇంత వరకూ తెలియలేదు.

ఈ దుస్సంఘటనపట్ల సంతాపం ప్రకటిస్తూ ప్రధాని శాస్త్రి నేడొక సందేశం పంపారు.

రు. 40,000 విరాళం

ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాల సహాయార్థం ప్రధాని శాస్త్రి ప్రధాని నిధి నుండి 40 వేల రూపాయలు మంజూరు చేయటానికి నిర్ణయించుకున్నారు.

అఖిల భారత గని కార్మికుల మజ్దూర్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ దేవేన్ సేన్ పత్రికలవారితో మాట్లాడుతూ తనకు అందిన సమాచారం ప్రకారం 375 మంది కార్మికులు ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలుస్తున్నదని అన్నారు. ఈగని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తగు ఆర్థిక సహాయం చేయాలని ఆయన డిమాండు చేశారు.

తొలి వార్తలు

ఈ ప్రమాదం నిన్న రాత్రి ఒంటిగంట ప్రాంతంలో కార్మికులు షిఫ్టుమారే సమయంలో జరిగిందని గనుల చీఫ్ ఇన్‌స్పెక్టరు శ్రీ. యస్ జర్రి నేటి ఉదయం గనుల ప్రాంతాన్ని సర్వే చేసిన పి. టి. ఐ. విలేకరికి చెప్పారు

ఈ ప్రమాదం సంభవించే సమయానికి గనులలోకి వెళుతున్నవారు, షిఫ్టుమారివస్తున్నవారు పెద్ద సంఖ్యలో కార్మికులు భూగర్భంలో వున్నారని ఆయన చెప్పారు.

ఈ ప్రేలుడు ఫలితంగా రెండున్నర చదరపు మైళ్ళ ప్రదేశం దెబ్బతిన్నది. ఇంజను గని [illegible] గదికూడా ధ్వంస మయ్యాయి ఈ ప్రదేశ మంతటా నల్లటి బొగ్గుధూళి దట్టంగా ఆవరించింది.

ఈ ప్రాంతానికి సమీపాన వున్న శాసన సభ్యుడు శ్రీ బిందేశ్వరీదూబే ఒకపత్రికా విలేకరితో మాట్లాడుతూ, భూమిమీద ఉన్న వారితో సహా గని ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ మరణించారని తెలిపారు.

రక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. నేటి ఉదయం 9 గంటలకు శవాలను బయటికి తీశారు.

ఈ ప్రమాదంలో మరణించిన వారి బంధువులు, భార్యా బిడ్డలు, అసంఖ్యాకంగా ఈ బీభత్స దృశ్యాన్ని చూసి గుండె లవిసేలా రోదిస్తున్నారు.

ఈ బొగ్గు గనిలో మాసానికి 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది

హజారీబాగ్ సమాచారం

ఈ ప్రేలుడు ప్రమాదం సంభవించిన సందర్భంలో 25 మంది కార్మికులు గనిలోపల వున్నట్లు హజారీబాగ్‌నుండి అందిన సమాచారం తెలుపుతున్నది.

పైనుండి చూస్తే గనిలో దాదాపు 60 శవాలు కనిపిస్తున్నాయి. కార్బన్ మోనాక్సైడ్ వాయువు ఏర్పడటం మూలంగా రక్షణ కార్యక్రమానికి అంతరాయం కలిగింది.

గనుల పై భాగంలో వున్న 16 మంది గాయపడినట్లు వీరిని సమీపంలో ఉన్న ఆస్పత్రికి తరలించినట్లు హజారీబాగ్ సూపరింటెండెంటు పి.టి.ఐ విలేకరికి తెల్పారు.

వైద్య సహాయం చేయడానికి శవ పరీక్షలు చేయడానికి డాక్టర్లు వైద్య సిబ్బందితో ఈ ప్రాంతానికి హుటాహుటిని వచ్చారు.

ఈ ప్రాంతంలోకి ఇతర ప్రజానీకాన్ని ఎవ్వరినీ రానీయకుండా పోలీసులు కావలా కాస్తున్నారు.

దర్యాప్తుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 28

ధోరీ బొగ్గుగనిలో ప్రేలుడు సంభవించడానికిగల కారణాలపై తక్షణమే దర్యాప్తు జరపడానికి ఒక ఉపసంఘాన్ని నియమించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయమై నేడిక్కడ అధికార ప్రకటన జరిగింది. "ఈ ప్రేలుడు ఫలితంగా రెండు వందలమందికిపైగా మరణించినట్లు భావిస్తున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు

కార్మికశాఖామంత్రి శ్రీ సంజీవయ్య ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాళవీయ ప్రత్యేకంగా సందేశాలను పంపుతూ ఈ ఘోర ప్రమాదం పట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

క్షతగాత్రులను తొలగించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఈ ప్రమాదం ఫలితంగా నష్టపోయిన కుటుంబాల సహాయానికి సకల చర్యలూ తీసుకోబడతాయని వీరు పేర్కొన్నారు.

రాష్ట్రపతి సంతాపం

ధోరీ గనులలో ప్రేలుడు సంభవించి వందలాది మంది కార్మికులు మరణించడం పట్ల రాష్ట్రపతి తన తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ సందేశం పంపారు.

రెండు హెలికాప్టర్లు ఢీకొని 9 మంది అమెరికన్ల మృతి

బిన్‌హోవా స్థావరంలో

సైగాన్, మే 28

దక్షిణ వియత్నాంలోని బిన్‌హోవా విమానాశ్రయం పైగా ఎగురుతున్న రెండు హెలికాప్టర్లు ఒక దానితో మరి ఒకటి ఢీకొని నేడు గాలిలోనే కూలి పోయాయి.

9 మంది అమెరికన్ సైనికాధికారులు చనిపోయారు.

విజయవాడలో లింగమూర్తి అనువ్రతి ఉద్యోగుల కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగం 40 వర్ధంతిని శ్రీ గోవరాజు వెంకటనందంగారి అధ్యక్షతను జరిపారు. సమావేశంలో డాక్టరు బి. వి. యల్. యన్. రాజాగారు ఉపన్యసించారు.

ప్రధాని రష్యా పర్యటన నిష్ఫలమట!

రాజ్యసభ స్వతంత్రపార్టీ నాయకుని వ్యాఖ్య

న్యూఢిల్లీ మే 28

భారతప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి సోవియట్ యాత్ర పూర్తిగా విఫలమైందని ఆ పర్యటనవల్ల మన దేశానికి కలిగిన ప్రయోజనం పూర్తిగా శూన్యం సోవియట్‌వారే అందువల్ల ప్రయోజనం పొందారు. అని రాజ్యసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయాభాయ్ పటేల్ నేడు యిక్కడ చెప్పారు.

మనకు అత్యవసరమైన యే ఒక్కదానినీ రష్యన్లు మనకు యివ్వలేదు మనకు వి[illegible]మైన మిత్రులెవరైనా సరే వారు కచ్ రాన్ ప్రాంతంలోనూ, ఆ తరువాత కాశ్మీర్‌లోనూ పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను ఖండించుతారని ఆశించడం సహజం. సోవియట్‌వారు అదేమీ చేయలేదు భారత చైనా తగాదాలో వారు మనపట్ల కనీసంగా నైతిక సమర్థనైనా ప్రకటించలేదు. అని ఆయన అన్నారు.

మన ప్రధాని చైనా జరిపిన అణ్వస్త్ర పరీక్షను ఖండించడానికి వారిని ఒప్పించలేక పోయారు.

పైగా శ్రీ శాస్త్రియే వారి వలలో పడ్డారు. ప్రపంచమంతటా శాంతి, స్వాతంత్ర్యాల రక్షణకు కంకణం కట్టుకున్న అమెరికాను వియత్నాం పై బాంబులు వేస్తున్నందుకు ఆయన విమర్శించారు. మనపై జరిగిన చైనాదాడి నుంచైనా మనం సరైన గుణపాఠం తీసుకోలేక పోవడం దురదృష్టకరం అని ఆయన అన్నారు.

గుజరాత్‌లో రు 2 కోట్ల గుప్తధనం స్వచ్ఛందంగా వెల్లడి

అహ్మదాబాద్, మే 28

గుజరాత్ రాష్ట్రంలో ఇంతవరకూ రెండు కోట్ల రూపాయల దొంగ డబ్బును బహిర్గతం చేసి మామూలు చెలామణీలోకి తెచ్చుకున్నారు.

ఈ మొత్తాన్ని వ్యాపారులు స్వచ్ఛందంగా బయటపెట్టారు. అని గుజరాత్ ఇన్‌కంటాక్స్ ఆఫీసరు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ఇంతవరకూ వ్యాపారులు స్వచ్ఛందంగా వెల్లడించిన మొత్తంకంటే ఇది రెట్టింపుపైగా వుంది. స్వచ్ఛందంగా వెల్లడించిన దొంగ డబ్బులో నూటికి నలభై వంతులు వ్యాపారులకు వదలి మిగతా 60 వంతులు ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటుందన్న విషయం పాఠకులకు విదితమే.

ఈ విధంగా స్వచ్ఛందంగా తమ గుప్తధనాన్ని బయటపెట్టిన వ్యాపారులకు వారి గుప్తధనం వ్యాపారంలో వినియోగించుకొని, అధిక ఆదాయం సంపాదించే స్తోమతను పెంచుతుందనికూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థిక అసమానతలు ఉన్నంతకాలం స్వేచ్ఛ అనేది ఉండదు

నెహ్రూ అభిప్రాయాన్ని వివరిస్తూ కృష్ణమీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 28

సమాజంలో సాంఘిక, ఆర్థిక అసమానతలు ఉన్నంత కాలం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు అర్థము వుండదని నెహ్రూ విశ్వసించారని నేడిక్కడ ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ మాజీ రక్షణ శాఖామాత్యులు శ్రీ వి. కె. కృష్ణ మీనన్ అన్నారు.

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా పౌర జాతీయ దినోత్సవాల కమిటీ ఆధ్వర్యాన జరిపిన బహిరంగ సభలో శ్రీ వి. కె. కృష్ణమీనన్, రక్షణశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్, ఢిల్లీపాలక ప్రజాసంబంధాల కమిటీ అధ్యక్షుడు శ్రీ గోపీనాథ్ అమాన్ ప్రసంగించారు.

శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ నెహ్రూను గురించి ఉపన్యాసాలు చేయడం, గ్రంథాలు వ్రాయడం మాత్రమే మన బాధ్యతకాదని, నెహ్రూ అసంపూర్తిగా విడిచి వెళ్ళిన కార్యక్రమాలను పూర్తిచేయాలని అన్నారు.

చావన్ ప్రసంగం

రక్షణశాఖామంత్రి శ్రీ వై. బి. చావన్ ప్రసంగిస్తూ, భారత జాతీయ విముక్తి పోరాటంలోనూ, దేశీయ, విదేశీయ విధానాలను రూపొందించడంలో నెహ్రూ నిర్వహించిన పాత్రను వివరించారు.

భారతదేశం సుస్థిరశాంతి నెలకొల్పేందుకు కృషిచేయాలని నెహ్రూ భావించారని ఆయన అన్నారు. అలీన విధానమంటే అంతర్జాతీయ సమస్యలలో తన విధానాన్ని వదలిపెట్టడం లేకుండా, ఎవరికీ లొంగకుండా వుండటమేనని శ్రీ చావన్ అన్నారు.

దేశ సమైక్యతా సాధనకు, సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించటానికి నెహ్రూ అధికతర ప్రాముఖ్యత ఇచ్చారని ఆయన అన్నారు.

పాకిస్తాన్, చైనాల వల్ల ఏర్పడిన ప్రమాద పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రతి భారతీయుడు సంసిద్ధమై ఉన్నాడని శ్రీ చావన్ అన్నారు. ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవాలనే భావన, జాతీయ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలనే పట్టుదల ప్రతి భారతీయుని లోనూ సువ్యక్తమౌతున్నదని శ్రీ చావన్ అన్నారు.

కార్మిక వివాదాలలో మధ్యవర్తి తీర్పుకు యజమానుల విముఖత

కేంద్ర కార్మిక ఉపమంత్రి విమర్శ

న్యూఢిల్లీ మే 28

పారిశ్రామిక వివాదాలలో మధ్యవర్తి పరిష్కార పద్ధతి పెద్దగా ప్రయోజనాన్ని సాధించలేదు. ఆ పద్ధతికి యజమానుల విముఖతే యిందుకు ప్రధాన కారణం. అని కేంద్ర కార్మికశాఖఉపమంత్రి శ్రీ ఆర్.కె. మాలవీయ నేడిక్కడ చెప్పారు.

"స్వచ్ఛందంగా మధ్యవర్తి తీర్పు కార్మికులకే ప్రయోజనకర మనే అభిప్రాయం యజమానుల్లో ప్రబలంగా వుంది. ఇది పూర్తిగా నిరాధారం. మధ్యవర్తి తీర్పరి ఉభయపక్షాలు చెప్పేది విని, న్యాయాన్యాయాలు నిర్ణయిస్తారు. మధ్యవర్తి తీర్పుకు అంగీకరించినంత మాత్రాన తమవాదం యేదో బలహీనపడి పోయినట్లు యజమానులు భావించడం తగదు" అని ఆయన అన్నారు.

బ్రిటిష్ పౌండ్ విలువ తగ్గుదల

లండన్, మే 28

విదేశీ మారక ద్రవ్యం మార్కెట్‌లో యీ రోజు వుదయం బ్రిటిష్ పౌండ్ విలువ నిన్న రాత్రి కంటే మరికొంత తగ్గిపోయింది.

దాని విలువను కాపాడేటందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వెంటనే రంగంలోకి దిగింది.

క్షీణిస్తున్న నరికలా పరిస్థితి

కాఠ్మండూ మే 27

తూర్పు హిమాలయ ప్రాంతంలో వున్న లోట్సే-షార్ శిఖరా రోహణం జరుపుతున్న జపాన్ పర్వతా రోహకబృందం సభ్యుడు నరికలా పరిస్థితి క్షీణిస్తున్నదని స్థానిక ఇంగ్లీషు దిన పత్రిక వ్రాసింది. ఈయన పర్వతా రోహణలో గాయపడ్డారు.

కన్నంలో దొరికిన దొంగ

లంచం పట్టుండగా యస్. ఐ. పట్టివేత

విజయవాడ, మే 28

లంచం పుచ్చుకుంటూ వుండగా స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును నిన్న సాయంత్రం అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు. రావిమెట్ల గ్రామ కాపురస్థుడు శ్రీ వెంకట కృష్ణంరాజు వద్ద ఆయన కొంత మొత్తం పుచ్చుకున్నారు.

నిందితునికి ఆ తరువాత బెయిల్ ఇచ్చారు

కావలికి ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ రాక

ఈ నెల 30 వ తేదీన

హైదరాబాద్, మే 27

ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఈ నెల 30 వ తేదీన మధ్యాహ్నం గం. 12 లకు కావలికి వస్తున్నారు. ఆయన కావలి ట్రావెలర్స్ బంగళాలో బసచేస్తారు.

అన్ని తరహాల ఫ్యాక్టరీలలోను పనిచేసే కార్మికులు, వారి ప్రతినిధులు ఆయనను ట్రావెలర్సు బంగళాలో కలుసుకుని వారికిగల ఇబ్బందులను నివేదించవచ్చు.

సభలు సమావేశాలు

ఆల్ ఇండియా టెలిగ్రాఫ్ యింజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ లైన్‌స్టాఫ్, క్లాస్ 4 విజయవాడ బ్రాంచి రెండవ వార్షికోత్సవం యీ నెల 30 వ తేదీన విజయవాడ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆవరణలో జరుగుతుంది.



బ్యూటీ. రేట్
ఫౌంటెన్ పెన్ను

తయారు చేయువారు:
ప్రసాద్ పెన్ వర్క్సు,
తెనాలి - (ఆం. ప్ర.)

తక్కువ
లేక లోతైన బావులకు
వివిధ రకముల
కిర్లోస్కర్ చేతి పంపులు

కిర్లోస్కర్

లోతు
చేతిపంపులు



కావేరి పంపు

గృహ వాడుకకు, చిన్న కోళ్ల పెంపకం, తోటలు, మొదలైన వాటికి కిర్లోస్కర్ చేతి పంపులను స్థాపించండి. మీ పెరటిలోగల తక్కువలోతు లేక లోతైన బావికి జమున, సబర్మతి, కావేరి, గంగ, పిట్చర్ మీకిష్టమైన ఏ చేతి పంపునైనా ఎన్నుకోండి. పూర్తివివరముల కోసం మీ సమీప వ్యాపారిని అడుగుకోండి లేదా మాకు వ్రాయండి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి.
కిర్లోస్కర్‌వాడి (సాంగ్లి)

బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
838/2&3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
(ఆం. ప్ర.)

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మే 29

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 28-5-65న అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

		75 కి	100 కి
నంబర్లు:	విజయవాడ రూ.	33 75	45 00
„	కాకినాడ	33 75	45 00
„	చిత్తూరు	33 75	45 00
అక్కుళ్లు:	విజయవాడ	28 25	39 00
„	తాడేపల్లిగూడెం	28 25	39 00
„	కాకినాడ	29 25	39 00
„	ఆముదాలవలస	29 25	39 00
సన్నకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	30 75	41 00
సన్నాలు:	ఆముదాలవలస	30 75	41 00
మొలకొలుకులు:	నెల్లూరు	34 50	48 00

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రూ. 74 08
„	కాకినాడ	74 08
అక్కుళ్లు:	విజయవాడ	63 00
„	తాడేపల్లిగూడెం	63 00
„	కాకినాడ	63 00
„	ఆముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు:		
„	తాడేపల్లిగూడెం:	67 78
నంబర్లు:	చిత్తూరు	74 08
సన్నాలు:	ఆముదాలవలస	67 78
మొలకొలుకులు:	నెల్లూరు	74 08

వేరుశనగ

కాయలు	విజయవాడ	82 60
„	నంద్యాల	88 10
„	ఆదోని	92 50
„	విజయనగరం	84 44
పప్పు	విజయవాడ	117 50
„	నంద్యాల	120 73
„	ఆదోని	115 00
„	విజయనగరం	129 38
నూనె	విజయవాడ	235 00
„	నంద్యాల	228 50
„	ఆదోని	226 00
„	విజయనగరం	246 67

అపరాలు

కందులు:	విజయవాడ	రూ. 67 00
„	గుంటూరు	73 00
„	ఆముదాలవలస	—
మినుములు:	విజయవాడ	57 00
	గుంటూరు	62 00
	ఆముదాలవలస	59 14
పెసలు:	విజయవాడ	80 00
„	గుంటూరు	89 00
„	ఆముదాలవలస	77 42

శనగలు:	విజయవాడ	105 00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	—
నంద్యాల	పచ్చవి	59 00

బెల్లం

అనకాపల్లి	మొదటిరకం	63 10
„	మూడవరకం	41 10
చిత్తూరు	మొదటిరకం	48 67
„	మూడవరకం	37 33

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్‌రకం	రూ. 607 00
„	దేశవాళీ	572 70
„	బద్దలు	562 47
„	ముక్కలు	404 60

మిర్చి

2 ఒకటవ రకం గుంటూరు	185 00
2 రెండు 2వ రకం „	175 00
2 ఆఖర్ల రకం	—

నెయ్యి

	వల్నాడు	దేశవాళీ
గుంటూరులో	700 00	710 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ:	—	815 00
రాజమండ్రి	280 00	320 00
పాలకొల్లు	200 00	285 00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	రూ. 117 00
„	కాన్పూరు	125 50
„	దుంపలు	87 00
కడపలో	కొమ్ములు	84 00
„	దుంపలు	75 00

జనపనార

విజయనగరం	మొదటిరకం	109 85
	రెండవరకం	107 17
	మూడవరకం	104 49
ఆముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	102 68
	మూడవరకం	100 00

చల్లపల్లి పంచదార మిల్లు అక్రమంగా మూసివేత

10 వేల టన్నుల చెరకు మిగిలిపోయే ప్రమాదం

చల్లపల్లి, మే 29: చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ యజమానులు యింతకు ముందు ఆమోదించిన ఒప్పందానికి విరుద్ధంగా, పదివేల టన్నుల చెరకు ఇం-కా ఆడవలసి వున్నప్పటికీ పంచదార ఫ్యాక్టరీని హఠాత్తుగా మూసివేయడం అక్రమమని అంటూ చల్లపల్లి షుగర్స్ ఏరియా చెరకు ఉత్పత్తిదారుల సంఘం తరఫున శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

చల్లపల్లి షుగర్సు లిమిటెడ్ ఫ్యాక్టరీవారు ఇంకా ఆడవలసిన బాండెడ్ కేన్ (తాము అంగీకరించిన ఎగ్రిమెంట్ల దాఖలా దిగుబడివున్న చెరకు) లెక్కల దాఖలా ఇం-కా సుమారు 10,000 టన్నులు వుండగానే ఫ్యాక్టరీని నేటి ఉదయం 6 గంటలకు కట్టివేస్తామని, నోటీసు కట్టారు. ఫ్యాక్టరీ ఆడటానికి కావలసిన నీరు పుష్కలంగా సప్లయి అవుతూనే వున్నా, పంచదార దిగుబడి తక్కువ వస్తున్నదనే కారణంతో తాము అంగీకరించిన ఎగ్రిమెంట్ల దాఖలా చెరకు ఇంకా దిగబడివున్నప్పటికీ ఏకపక్షంగా ఫ్యాక్టరీని కట్టివేయటం అక్రమం. మొదట్లో ఎగ్రిమెంట్లు లేనివారినీ, కొత్త (గోయరు) చెరకు తమ పార్టీ వారిని ఆడి ఇప్పుడు సీజన్ చివరలో రిజిస్టర్డ్ (గోయర్సు)వీ బాండెడ్ చెరకు ఆడకపోవటం చట్టవిరుద్ధం, అక్రమం. దీనివల్ల రైతాంగం వేలాది రూపాయలు నష్టపోవలసి వస్తుంది. లోగడ డిప్యూటీ కమిషనర్, హైదరాబాద్ నుంచి వచ్చి విచారించినప్పుడు ఎగ్రిమెంటు వున్న మేరకు అంతా చెరకు వరకు ఆడుతామని మాట ఇచ్చి, ఇప్పుడు ఫ్యాక్టరీని మూసివేయటం లోగడ తాము అంగీకరించిన పెద్ద మనిషి తరహా ఒప్పందానికి విరుద్ధం. ఈ చెరకును బెల్లంగా మార్చడానికి కూడా శ్రమపడ్లు లేక పోవడం వల్లనూ, వర్షాలు ప్రారంభం కాబోతున్నందువలననూ ఫ్యాక్టరీ వారి చర్య చెరకు రైతులను చాలా ఆందోళన పరుస్తున్నది.

అందువల్ల లోగడ తాము మాట ఇచ్చిన ప్రకారం బాండెడ్ కేన్ అంతా అయ్యేవరకు ఫ్యాక్టరీని ఆడించాలని కోరుచున్నాను.

ఎగ్రిమెంట్లు దాఖలా దిగుబడి వున్న రైతులు తమ కోటా ఎంత దిగబడినదీ సర్వే నంబర్లతోసహా తక్షణమే కేన్ కమిషనర్, హైదరాబాద్ వారికిన్నీ, షుగరు కేన్ ఇన్‌స్పెక్టర్ ఉయ్యూరువారికిన్నీ అర్జీలు పెట్టి తమ తాలూకు భూములలో వున్న చెరకుపైరును అధికారులు వచ్చి తనిఖీ చేసే వరకు నిలవవుంచవలసినదిగా కోరుచున్నాము. ఒకసారి ఫ్యాక్టరీ మేనేజిమెంటు రైతులతో ఎగ్రిమెంటు వ్రాయించుకున్న తర్వాత మొత్తం చెరకును తీసుకోవాలి. అలాగాక, ఫాక్టరీ ఎగ్రిమెంటు దాఖలా చెరకును తీసుకోవటంలో విఫలమైతే, రైతుకు ఎంత చెరకు దిగుబడితే, అంతనూ అందరూ చెల్లించాలి.

కోటా దాఖలా చెరకు దిగబడిపోయిన వారు తమ అర్జీల నకళ్లు మాకుకూడా పంపవలసినదిగా కోరుచున్నాను."

సవరణ

ఈ నెల 28 వ తేదీ "విశాలాంధ్ర" లో "తెలంగాణా విద్యార్థులకు తిరిగి పరీక్షలు" అనే శీర్షిక క్రింద హయ్యర్ సెకండరీ బహుళార్థ సాధక పాఠశాల విద్యార్థులకు ఫిజికల్ సైన్సు సెకండ్ పేపరు కెమిస్ట్రీ థియరీలో 1965 జూన్ 28 వ తేదీన తిరిగి పరీక్షలు జరుగుతాయనడానికి మారు జూన్ 25వ తేదీన జరుగుతాయని పొరపాటు దొర్లింది. దీనిని పాఠకులు గమనించ గోరుతున్నాము, పొరపాటుకు చింతిస్తున్నాము.

—సంపాదకుడు

BO
397,
విజయవాడ
లో S. S. L. C.
H. S. C.
పాఠ్య
లో జగాను,
అమ్మ



అమర్ కోశ్
కావాలంటున్నాడు
ఆ వస్తాదు

ఆ నాటి కార్యక్రమం పూర్తి అయింది. ఆతడు ఇంచుమించుగా తన లక్ష్యాన్ని సాధించినట్లే. కాని అది పూర్తి చెయ్యడం ఎంతో శ్రమ సాధ్యమైనది. అతడు కోల్పోయిన శక్తిని భర్తీచేయుడానికి అమర్ కోశ్ అవసరం.

అమర్ కోశ్ కల్తీలేని గ్లూకోస్ పొడి. అది మీ పని పాటలకు కావలసివున్న వస్తువనంతా ఇస్తుంది.

అమర్‌కోశ్
కల్తీలేని గ్లూకోస్ పొడి

ఆరోగ్యం గలవారికి, జబ్బుచేసి కోలుకొంటున్నవారికి, ఆ బాల గోపాలానికి అమృతంలా పని చేస్తుంది. చక్కెరకు బదులు అమర్ కోశ్ సేవించి ఆ భేదాన్ని తెల్సుకోండి: అది ఎంతో చౌక కూడాను.

తయారు చేయువారు:
అమర్‌చంద్ శోభచంద్,
95, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు-3.





త్వరలో

జగన్నాటకరంగమున జరుగు స్త్రీపురుషసంగ్రామము
చివరికి - సృష్టికర్త చిద్విలాసమే అనిపించు
వీరశృంగార హాస్యరసభరితమైన
అద్భుత, అపురూప, అనుపమాన చిత్రం

యస్. ఆర్.
మూవీస్ వారి
ప్రమీలార్జునీయము

దర్శకుడు
యం. మల్లిఖార్జునరావు

రచన · పింగళినాగేంద్రరావు · సంగీతం · పెండ్యాల · ఛాయ · రవికాంత్, రహిమాన్
కళ · గోఖలే · నృత్యం · పసుమర్తి, హీరాలాల్

నిర్మాతలు
ఆదిబాబు · నాగమణి

వాహిని విడుదల

నైజాం: ఉషా ఫిలిమ్స్, సికింద్రాబాద్; మైసూరు: శ్రీ శారదా మూవీస్, బెంగుళూరు; నార్త్, ఒరిస్సా: సరస్వతి పిక్చర్స్, బరంపురం.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ [illegible] స్వతంత్ర అష్ట ప్రింటర్స్ విజయవాడ-4 [illegible]